ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

అమరావతి విజయవాడ

★★★★★ ఆదివారం 7 జనవరి 2018 20





● నేడు ఆంధ్రజ్యోతి, ఏబీఎన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

రారండోయ్... ముగ్గులు వేద్దాం..

● వేదిక : విజయవాడ ఎస్ఆర్ఆర్ కాలేజీ

14

● అమరావతి మారథాన్ నేడు



6

మారథాన్ ఎక్స్‌పోలో పాల్గొన్న విద్యార్థులు

జయహో బందరు

ఉర్రూతలూగించిన యువకెరటాల ప్రదర్శనలు

యువ కెరటాలలో బందరు విద్యార్థులు దుమ్ము దులిపారు. బందరు హిందూ కళాశాలలో శనివారం ప్రారంభమైన 'యువకెరటాలు - 2018'లో ప్రదర్శించిన జానపద నృత్యాలు, సంప్రదాయ కూచిపూడి నాట్య ప్రదర్శనలు వైవిధ్యంగా సాగాయి. బాల కళాకారులు స్టెప్పులతో అదరగొట్టారు. వరుసగా నాలుగో సంవత్సరం కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

15



సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థిని జానపద నృత్యం

జీవితాలు బుగ్గి

- పేలిపోయిన బాయిలర్
- ఆరుగురికి తీవ్రగాయాలు
- ఘటనపై జేసీతో విచారణ
- మృతుల కుటుంబాలకు రూ.25లక్షలు ఇవ్వాలని డిమాండ్



పేలిన బాయిలర్ మూత



ప్రమాదం జరిగిన ప్రదేశం

లోహశుద్ధి కర్మాగారంలో అగ్నిప్రమాదం

సాయంత్రం అయిదున్నర గంటలు కావస్తోంది. విధులు ముగించుకుని కొందరు ఇళ్లకు వెళ్తున్నారు. కొందరు విధుల్లోకి వస్తున్నారు. ఏమైందో తెలియదు. ఒక్కసారిగా పరిశ్రమలోని బాయిలర్ పేలిపోయింది. ఇద్దరి జీవితాలు బుగ్గయిపోయాయి. మరో ఆరుగురు ఆస్పత్రిలో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు.

- వివరాలు 3లో...

కొండ దింపేశారు..

● దుర్గగుడి ఈవో సూర్యకుమారి బదిలీ

● ఇన్‌చార్జిగా దేవాదాయ శాఖ కమిషనర్ అనురాధ



దుర్గామల్లేశ్వర దేవస్థానం ఈవోగా ఎ.సూర్యకుమారి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అన్నీ వివాదాలే. ఏకపక్ష నిర్ణయాలతో పరిపాలనతో పాటు పూజా కార్యక్రమాలలో కూడా ఆమె జోక్యం చేసుకోవడంతో పలు విమర్శలు తలెత్తాయి. ఆ వివాదాలతోనే గతంలో ఏ అధికారి ఎదుర్కోని ఆరోపణలను ఎదుర్కొని డిసెంబర్ 26వ తేదీ జరిగిన తాంత్రిక పూజల ఘటనతో ప్రభుత్వం ఆమెపై వేటు వేసింది.

- వివరాలు 3లో...

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ చాటిన అన్విత



విజయవాడ స్పోర్ట్స్, జనవరి 6: డిసెంబరు 25 నుంచి 30వ తేది వరకు బెంగాల్ రాష్ట్రం లోని దుట్టపురియాలో నిర్వహించిన 39వ రాష్ట్రస్థాయి సీనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు నుంచి ప్రాతినిధ్యం వహించిన పాయకాపురం విద్యార్థిని టి.సాయి అన్విత అద్భుత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి ఆంధ్ర సాఫ్ట్‌బాల్ జట్టు తృతీయ స్థానం సాధించడానికి జట్టులో కీలకపాత్ర పోషించింది. జట్టు విజయానికి కారణమైన అన్వితను సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరి కె.శ్రీనివాసరావు ఆర్గనైజింగ్ సెక్రటరి జి.సాంబశివరావు, సెయింట్ జోసఫ్ పిఈటి రాయన సురేష్‌లు అభినందించారు.

జూడో పోటీలకు కృష్ణా వర్సిటీ జట్టు



కృష్ణావర్సిటీ ఇంటర్‌కాలెజి గేట్ ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టరు నారాయణరావుతో ఎంపికయిన క్రీడాకారులు

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 6): సత్తిస్‌ఘడ్‌లోని పంజాబ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ నెల 9 నుంచి 11వ తేదీ వరకు జరగనున్న ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీల జూడో చాంపియన్ 2017-2018 పోటీలలో పాల్గొనేందుకు కృష్ణా యూనివర్సిటి జూడో పురుషుల జట్టు వివరాలను కృష్ణా వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు సెక్రటరి ఎన్.శ్రీనివాసరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. జట్టుకు కోచ్, మేనేజర్‌గా ఎస్ రవీంద్ర వ్యవహరించనున్నట్టు పేర్కొన్నారు. ఎంపికైన క్రీడాకారులకు కృష్ణా యూనివర్సిటి ఇంటర్ కాలేజీల ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టరు నారాయణరావు, కేబీఎన్ కళాశాల ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ ఎం.సాంబశివరావు తదితరులు అభినందనలు తెలిపారు.

జట్టు వివరాలు: సిహెచ్.జగదీష్ దేవకుమార్, ఓ.వంశీసాగర్ (కృష్ణా డిగ్రీ కళాశాల అడవినెక్కల) టి.మధుసూదన రావు (ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ డిగ్రీ కళాశాల, విజయవాడ)లు.

రెండూ.. రెండే



- తర్వాతే క్రికెట్.. ▸▸ గల్లీ నుంచి ఢిల్లీకి ఎగబాకిన కబడ్డీ
- యువతలో క్రేజ్ తీసుకొస్తున్న బ్యాడ్మింటన్
- ప్రో కబడ్డీతో యువతలో ఆసక్తి
- గతం కంటే మెరుగుపడ్డ ఉద్యోగావకాశాలు
- సింధు, శ్రీకాంత్ విజయాలతో పెరిగిన ఆసక్తి
- అకాడమీ ప్రారంభంతో పెరిగిన పేద, మధ్య తరగతి క్రీడాకారులు



'అమ్మో ఇప్పుడా.. ఎంత అర్జెంట్ అయినా సరే.. నేను రాను. ఇవాళ ఇండియా- పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ ఉంది" ఇదీ క్రికెట్‌పై ఓ క్రీడాభిమాని ఆసక్తి. అది నేడు క్రమక్రమంగా కబడ్డీ, బ్యాడ్మింటన్ ఆక్రమిస్తున్నాయి. ఇందుకు సత్తా చాటుతున్న బ్యాడ్మింటన్ రాష్ట్ర క్రీడాకారులు ఒక కారణమైతే, ప్రో కబడ్డీ మరో కారణంగా చెప్పుకోవాలి. ప్రో కబడ్డీ ఆగమనంతో గల్లీకి పరిమితమైన కబడ్డీ ఢిల్లీలోనూ జెండా పాతింది. గ్రామీణ చెడుగుడు నేడు జాతీయ స్థాయిలో సత్తా చాటుతోంది. ఖరీదైన ఆటగా పేరుగాంచిన బ్యాడ్మింటన్‌కు కూడా ఎనిమిదేళ్ల వయసు నుంచే చిన్నారులు క్యూలు కడుతున్నారు. జిల్లాలో అమితమైన క్రేజ్ పెరుగుతున్న కబడ్డీ, బ్యాడ్మింటన్ వైపు విద్యార్థులు, చిన్నారులు అధికంగా దృష్టి సారిస్తున్నారు.

గతంతో పోలిస్తే కబడ్డీకి ఉద్యోగావకాశాలు కూడా మెరుగవుతున్నాయి. ప్రో కబడ్డీ రాకతో ఒక్కసారిగా రూపురేఖలు మారిన కబడ్డీ వైపు కింది స్థాయి పిల్లలే కాక, గ్రూప్-2, ఐఏఎస్ స్థాయి ఉద్యోగుల పిల్లలు కూడా స్టేడియంకు చేరుకుంటున్నారు. మట్టి కోర్టు నుంచి మ్యాట్ కోర్టుకు మారిన కబడ్డీ రోజు రోజుకు కొత్త అందాలను సొంతం చేసుకుంటోంది. బ్యాడ్మింటన్‌లో ఒక టోర్నీలో సత్తా చాటిన క్రీడాకారులు తరువాతి పోటీల్లో వెనుకంజ వేసిన పరిస్థితి. నేడు టోర్నమెంట్లలో వరుస విజయాలను క్రీడాకారులు నమోదుచేస్తున్నారు. పి.వి.సింధు, శ్రీకాంత్‌ల ప్రభావం కూడా ప్రస్తుత క్రీడాకారులపై ఉందనడానికి ఇదే ప్రత్యక్ష నిదర్శనం.

● ఏడాది క్రితం 30, ఇప్పుడు 50పైనే

బ్యాడ్మింటన్‌కు ఆరంభం నుంచి మంచి క్రేజే ఉంది. సంవత్సరం క్రితం వరకు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో 30మంది క్రీడాకారులు మాత్రమే కనిపించేవారు. వారు కూడా ఎప్పుడొస్తారో తెలీని పరిస్థితి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. 50 మంది క్రీడాకారులతో కొనసాగుతున్న బ్యాడ్మింటన్ కోచింగ్ రోజురోరుకూ పెరుగుతోంది. ప్రస్తుత అంతర్జాతీయ మ్యాచ్‌లలో పోటీపడుతున్న క్రీడాకారులం దరూ రూ.10 వేలకు పైగా ఖరీదైన రాకెట్లను ఉపయోగిస్తున్నవారే.

● అకాడమీతో పెరిగిన ఆదరణ

నిన్నటి వరకు సంపన్న కుటుంబాలకు మాత్రమే పరిమితమైన బ్యాడ్మింటన్ శాప్ ఆధ్వర్యంలో నెల్లూరులో ఏర్పాటుచేసిన అకాడమీతో పేద, మధ్య తరగతి క్రీడాకారులకు కూడా చేరువయిందనే చెప్పాలి. క్రీడా ప్రతిభే కొలమానంగా బ్యాడ్మింటన్ అకాడమీ నిర్వాహకులు పలువురు పేద, మధ్య తరగతి క్రీడాకారుల్ని అకాడమీకి ఇటీవలే ఎంపిక చేసినట్లు నగరంలో కోచ్‌గా వ్యవహరిస్తున్న భాస్కర్ వివరిస్తున్నారు.

● రూ.కోటి ప్రైజ్ మనీతో కబడ్డీ

వేలు.. లక్షలు కాదు, ఏకంగా రూ.కోటి ప్రైజ్ మనీతో హర్యానాలో ఇటీవలే కబడ్డీ టోర్నమెంట్లు నిర్వహించారు. ఆసక్తితో పాల్గొన్న ఎంతోమంది కబడ్డీ క్రీడాకారులకు ప్రస్తుత పరిణామం కలిసొచ్చేదేనని చెప్పాలి. ఆడ, మగ తేడా లేకుండా ఉద్యోగావకాశాలు కూడా పుష్కలంగా ఉన్న కబడ్డీ ప్రో కబడ్డీతో వేగం పుంజుకుందని చెప్పొచ్చు. బాలికలు కూడా అధిక సంఖ్యలో కబడ్డీపై మక్కువ చూపుతున్న నేపథ్యంలో ఒక్క విజయవాడలోనే 14 మందికి పైగా బాలికలు కబడ్డీలో కొనసాగుతున్నారు. ఇటీవల కబడ్డీ సీనియర్ నేషనల్స్ ఆడిన క్రీడాకారుల్లో ఉద్యోగాలు పొంది స్థిరపడిన వాళ్లు అధికం.

● క్రికెట్ రేటింగ్‌ను దాటిన కబడ్డీ

ఇటీవల ప్రో కబడ్డీ పోటీలు ప్రారంభమైన సమయంలోనే ఇండియా-శ్రీలంక టీ20 మ్యాచ్ కూడా మొదలైంది. స్టార్ స్పోర్ట్స్ నిర్వహించిన ప్రో కబడ్డీకి క్రికెట్ మ్యాచ్ కంటే టీవీ రేటింగ్స్ కూడా అధికంగా వచ్చాయి. అంతర్జాతీయ ఖ్యాతి ఉన్న క్రికెట్‌ను తోసిపుచ్చి తొలిసారి రేటింగ్స్ పెంచుకున్న సందర్భంగా స్టార్ స్పోర్ట్స్ నిర్వాహకులు పుణెలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కబడ్డీకి పెరుగుతున్న ఆదరణకు ఈ రేటింగ్సే ప్రత్యక్ష నిదర్శనంగా నిలుస్తున్నాయి. నగరంలో క్రీడాకారుల సౌకర్యార్థం మల్లీ జిమ్, ఉచిత ఫిజియోథెరపీని అందించారు.

- విజయవాడ, జనవరి6, (ఆంధ్రజ్యోతి)

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కల్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : జనవరి 9 నుంచి ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. జనవరి 24వ తేదీ దర్శనం టికెట్ల జారీ చేయరు.


కాటేజీలు : ఫిబ్రవరి 15, 27, 28 తేదీల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి.

ఆర్జితం: మార్చి 8వ తేదీకి ఆదివారం జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రభాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలార్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయినీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శిస్తున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ఉసురు తీసిన బాయిలర్

- ఇద్దరి జీవితాలు బుగ్గి, ఆరుగురికి తీవ్ర గాయాలు
- సూరంపల్లి లోహశుద్ధి కర్మాగారంలో ప్రమాదం
- ఘటనపై జాయింట్ కలెక్టర్ విచారణ
- క్షతగాత్రులకు కలెక్టర్, మంత్రి పరామర్శ

విజయవాడ క్రైం/ గన్నవరం/ ప్రభుత్వాసుపత్రి/ గొల్లపూడి, జనవరి 6: జీవనోపాధి కోసం వచ్చిన ఆ కార్మికులను బాయిలర్ పొట్టన పెట్టుకుంది. సూరంపల్లిలోని జీఎస్ఎల్‌వో కుశలవ కంపెనీలో శనివారం సాయంత్రం జరిగిన ప్రమాదంతో పారిశ్రామికవాడ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ కంపెనీలో ఇనుము లోహాన్ని మరిగించి, దానితో విడి భాగాలు తయారు చేస్తుంటారు. ఇక్కడ అత్యధికంగా 1400 డిగ్రీల ఉష్ణోగ్రతల వద్ద ఇనుము కరిగిస్తారు. ఇందులో మూడు విడతలుగా కార్మికులు పనిచేస్తారు. ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి సాయంత్రం అయిదున్నర గంటల వరకు జనరల్ షిఫ్ట్ ఉంది. తర్వాత ఆరు గంటల నుంచి అర్ధరాత్రి రెండు గంటల వరకు రెండో షిఫ్ట్, అర్ధరాత్రి రెండు గంటల నుంచి ఉదయం పది గంటల వరకు మూడో షిఫ్ట్ ఉంటుంది. ఒక్కో షిఫ్ట్‌లో 150 నుంచి 200 మంది కార్మికులు పనిచేస్తుంటారు.


ప్రమాదం జరిగిన సూరంపల్లిలోని జీఎస్ఎల్‌వో కుశలవ కంపెనీ

శనివారం జనరల్ షిఫ్ట్‌కు వచ్చిన కార్మికులు సాయంత్రం విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లిపోయారు. రెండో షిఫ్ట్ కార్మికులు కొందరు అప్పటికే వచ్చి విధుల్లో చేరారు. మరికొందరు అప్పుడప్పుడే వస్తున్నారు. సరిగ్గా సాయంత్రం ఆరు గంటల సమయంలో ఇనుమును బాగా కరిగిస్తున్నారు. అక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఒడిశాకు చెందిన శివశంకర్ కుమార్ బాయిలర్‌ను పరిశీలించడానికి పైకి వెళ్లాడు. ఆ సమయంలోనే బాయిలర్ పేలిపోయింది. బాయిలర్ పేలడంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించాయి. దీంతో అతడు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మరో కార్మికుడు ముజాహిద్దీన్ శరీరం పూర్తిగా కాలిపోయింది. అతడ్ని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మంటలు మిగిలిన భాగాలకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అదుపు చేశారు. ప్రభుత్వాసుపత్రిలో మృతదేహాలకు ఆదివారం పోస్టుమార్టం నిర్వహించనున్నారు. క్షతగాత్రులు పి.రమేష్ నాయక్ (ఒడిశా), ఎం.డి.జబ్బార్, ఉమా శంకర్ భరతి (బిహార్), వి.బాబా ప్రసాద్ (తూర్పుగోదావరి జిల్లా అమలాపురం), సత్యనారాయణ, అహ్మద్‌కు గొల్లపూడిలోని ఆంధ్రా ఆస్పత్రిలో వైద్యం చేస్తున్నారు. ఘటనకు గల కారణాలను నిగ్గు తేల్చడానికి జాయింట్ కలెక్టర్‌ను విచారణాధికారిగా నియమించారు. క్షతగాత్రులను జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం పరామర్శించారు. క్షతగాత్రుల్లో సత్యనారాయణ, అహ్మద్‌ల ఆరో గ్య పరిస్థితి ఆందోళనక రంగా ఉంది. మిగిలిన వారిని ఐసీయూలో చేర్చి చికిత్స అందజేస్తున్నారు. ప్రమాద స్థలాన్ని సీఐటీయూ నేతలు పరిశీలించారు.



మృతి చెందిన శివశంకర్ కుమార్, మృతదేహాలను మార్చురీకి తరలిస్తున్న ఆసుపత్రి సిబ్బంది

రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలి
వై.నరసింహారావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి

ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ.25 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం చేయించాలి. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండే పరిశ్రమల్లో ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా కార్మికులతో పని చేయిస్తున్నారు. యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి.

భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య

పాయకాపురం, జనవరి 6: భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన వాంబే కాలనీలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం స్థానిక జీఎఫ్-1 బ్లాకులో నివసిస్తున్న వేముల ప్రసాద్ (28) తాపీ పని చేస్తుంటాడు. కృష్ణలంకకు చెందిన తులసీతో ఆరేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. ప్రసాద్ మద్యం తాగడంతో పలుమార్లు భార్యాభర్తల మధ్య గొడవలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో 15 రోజుల క్రితం భర్తపై అలిగిన తులసీ ఇద్దరు పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి భార్య కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురైన ప్రసాద్ శనివారం ఇంట్లో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బంధువుల సమాచారం మేరకు పాయకాపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి


మృతి చెందిన వడ్లమూడి సునీల్ కుమార్

పెద అవుటపల్లి (ఉంగుటూరు) జనవరి 6: చెన్నై - కోల్‌కతా జాతీయ రహదారిపై పెద్ద అవుటపల్లి వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం గన్నవరం మండలం చిక్కవరం గ్రామ శివారు చింతకుంటకు చెందిన వడ్లమూడి సునీల్ కుమార్ (25) తెంపల్లి రోడ్డులోని ఆంధ్రా ప్యాకేజెస్ కంపెనీలో పని చేస్తున్నాడు. పని ముగించుకొని ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్లేందుకు జాతీ య రహదారి దాటుతుండగా ఏలూరు వైపు నుంచి విజయవాడ వెళుతున్న ట్రావెల్స్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. తలకు హెల్మెట్ ధరించి ఉంటే స్వల్ప గాయాలతో బతికేవాడని ఆ ప్రాంత ప్రజలు చెబుతున్నారు. ఎస్సై సుబ్రహ్మణ్యం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పాయకాపురం, జనవరి 6: గుళికల మందు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం గుడిశా డానియేలు (38) నున్నలో నివసిస్తున్నాడు. ఇతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రెండు నెలల క్రితం దంపతుల మధ్య మనస్పర్ధలు రావడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. నున్నలో ఈనెల 4న జరిగిన ఓ శుభకార్యానికి భార్య వచ్చిన విషయం తెలుసుకున్న డానియేలు ఆమెను ఇంటికి రావాల్సిందిగా కోరాడు. ఆమె నిరాకరించడంతో మనస్తాపానికి గురై అదేరోజు గుళికల మందు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ఎ.కొండూరు, జనవరి 6: మండల కేంద్రమైన ఎ.కొండూరు గ్రామంలో మహిళ అనుమానాస్పద స్థితిలో మృతిచెందినట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు. మైలవరం మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన బొద్దు పద్మకు ఎ.కొండూరు గ్రామానికి చెందిన కిషోర్‌కు 13 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు సంతానం. పద్మ శుక్రవారం ఉదయం సొంత పొలంలో పత్తి తీసేందుకు వెళ్లింది. సాయంత్రం సమయంలో సమీపంలోని మామిడి చెట్టుకు ఆమె ఉరివేసుకున్నట్లు కొందరు గుర్తించి బంధువులకు సమాచారం అందించారు. మృతురాలి తల్లి సుంకర వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటరమణ తెలిపారు.

కొండ దింపేశారు



వన్‌టౌన్, జనవరి 6: దుర్గగుడి ఈవోగా సూర్యకుమారి 2016 జూలై 6న బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఏకపక్ష నిర్ణయాలతో అటు అర్చకులను, ఇటు సిబ్బందిని హడలెత్తించారు. కోర్టు ఆదేశాలు బేఖాతరు చేయటం, అభివృద్ధి పనుల పేరుతో కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టటం, కొండపై ఉన్న అన్నదాన విభాగం భవనం, లడ్డూ ప్రసాదం భవనాలను తొలగించి కొండ దిగువకు మార్చటం ఆలయ ఉద్యోగులతోపాటు భక్తులలో కూడా విమర్శలకు తావిచ్చింది. కొండపై గ్రీనరీ పేరుతో ఘాట్ రోడ్డులో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి గ్రీనరీని ఏర్పాటు చేయటం, మళ్లీ తొలగించటం, వాటర్ ఫౌంటెన్ పేరుతో సదరు కాంట్రాక్టర్‌కు సుమారు రూ.20 లక్షలు అడ్వాన్సుగా చెల్లించటం, ఆ పనులు మళ్లీ నిలిపివేయటం, కొండ దిగువన పెర్గోలా నిర్మాణం పేరుతో సుమారు పది లక్షలు ఖర్చుపెట్టడం, గుంటూరు జిల్లా తాడేపల్లిలో మూడు ఎకరాల దేవస్థానం స్థలంలో రూ.30 లక్షలు ఖర్చుపెట్టి నక్షత్ర వనం ఏర్పాటు చేయటం, అక్కడ 15 మందికి ఉద్యోగాలు ఇవ్వటం, మహా మండపం ఎదురుగా వాటర్ శుద్ధి చేయటానికి రూ.20 లక్షలు ఖర్చుపెట్టటం, ఘాట్ రోడ్డులో మొక్కల కొనుగోలుకు రూ.1.40 కోట్లు వెచ్చించటం వంటి పలు అభివృద్ధి పనుల పేరుతో దేవస్థానం ఆదాయాన్ని ఇష్టానుసారంగా ఖర్చుపెట్టడాన్ని ఉద్యోగులు, భక్తులు వ్యతిరేకించారు. అంతే కాకుండా ఉన్నతాధికారుల అనుమతి లేకుండా సుమారు వంద మందిని ఆయా విభాగాల్లో నియమించటం, వారిలో పలువురికి నెలకు రూ.30 వేలు నుంచి రూ.1.40 లక్షల వరకు జీతాలు చెల్లించటాన్ని దేవస్థానం ఉద్యోగులు బహిరంగంగానే ఈవో తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకించారు. ఇక పూజల వ్యవహారంలో కూడా వైదిక కమిటీ సూచనలు తీసుకోకుండా పలు పూజలు నిర్వహించటం విమర్శలకు దారి తీశాయి.

మైలవరం నియోజకవర్గం

మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం,విజయవాడ రూరల్

మాతృత్వ వందన యోజనలో రూ.6 వేలు

మైలవరం, జనవరి 6: ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన(పీఎంఎంవీవై) పథకంలో గత ఏడాది జనవరి 1 నుంచి మొదటి కాన్పు గర్భిణీగా నమోదు చేయించుకుని, బిడ్డకు టీకా వేయించే వరకు అర్హులైన వారికి రూ.6 వేలు మంజూరు కానున్నట్లు చంద్రాల పీహెచ్‌సీ వైద్యులు జి.ప్రతాప్ తెలిపారు. గర్భిణీగా నమోదు చేయించుకుంటే రూ.1000, ప్రభుత్వాసుపత్రిలో పరీక్షలు చేయించుకుంటే రూ.2000, ప్రభుత్వాసుపత్రిలో కాన్పు చేయించుకుంటే రూ.1000, బిడ్డకు టీకా వేయించినందుకు రూ.2000 ఇచ్చేందుకు త్వరలో వెబ్‌సైట్ లాంచ్ చేయనున్నట్లు తెలిపారు. పల్స్‌పోలియో ఈ నెల 28, మార్చి 11వ తేదీన నిర్వహించనున్నామన్నారు.

సంక్షిప్తం

చంద్రన్న కానుకల పంపిణీ



సంక్రాంతి కానుక అందజేస్తున్న సర్పంచ్

రెడ్డిగూడెం, జనవరి 6: నిరుపేదలు సైతం పండుగలను ఆనందంగా జరుపుకోవడానికి ప్రభుత్వం చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తోందని సర్పంచ్ ఉయ్యూరు అంజిరెడ్డి పేర్కొన్నారు. రాఘవాపురం, రెడ్డిగూడెం గ్రామాల్లోని రేషన్‌షాపుల్లో శనివారం లబ్దిదారులకు సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, పి.కిరణ్‌కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ

మైలవరం, జనవరి 6: పట్టణంలో యువతీ, యువకులకు, గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు కంప్యూటర్ శిక్షణా తరగతులు త్వరలో ప్రారంభించనున్నట్లు సర్వీస్ సంస్థ డైరెక్టర్ వి.రమేష్‌బాబు పేర్కొన్నారు. సర్వీస్ సంస్థ, ఎంస్‌ఆఫీస్ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధి కల్పనకు మూడు నెలల శిక్షణా కార్యక్రమాన్ని చేపట్టి ఉపాధి కల్పిస్తామన్నారు. పదో తరగతి మార్కుల లిస్టు, ఆధార్‌కార్డు, రెండు పాస్‌పోర్టు సైజు ఫోటోలు తీసుకుని మైలవరం విఘ్నేశ్వరాలయం పక్కన ఉన్న ఆఫీసుకి ఇంటర్వ్యూకి 12వ తేదీలోగా హాజరుకావాలన్నారు. వివరాలకు 9885146848, 9010275878లలో సంప్రదించాల్సిందిగా సూచించారు.

ఏఐటీయూసీ కార్యాలయ ప్రారంభం నేడు

గొల్లపూడి, జనవరి 6: స్థానిక హైస్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు చలసాని వెంకటరామారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు వన్ సెంటర్ నుంచి కార్యాలయం వరకు పాదయాత్రగా వచ్చి అనంతరం కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

జి.కొండూరు, జనవరి 6: మండలంలోని కుంటముక్కలలో హెల్త్ సబ్ సెంటర్ వద్ద నుంచి బావి వరకు రూ.3 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు పనులను సర్పంచ్ యర్రగుంట భారతి శనివారం పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు పూర్తయితే గ్రామంలో 90 శాతం పూర్తయినట్లేనన్నారు. కార్యదర్శి బసవలింగేశ్వరరావు పాల్గొన్నారు.

జన్మభూమి వేదికగా సమస్యల పరిష్కారం

మైలవరం, జనవరి 6: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి వేదిక అని తహసీల్దార్ కెవి శివయ్య పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని పొందుగలలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో సుమారు 1500 మందికి నివేశన స్థలాల పట్టాలు ఈ నెల 11న పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పొందుగల అంగన్‌వాడీ బాల బాలికలకు గ్రామస్థుడు ఉప్పు గోపాల్ 100 గ్లాసులు, 50 ప్లేట్లు పంపిణీ చేశారు. పొందుగల, అనంతవరం గ్రామాలకు చెందిన గర్భిణులకు నీటి సంఘం అధ్యక్షుడు బొందలపాటి సుధాకర్ దంపతులు సారె సమర్పించారు. సారెలో చీర, పసుపు, కుంకుమ, పళ్లెం, పండ్లు, పూలు మొత్తం వెయ్యి రూపాయల సామగ్రి, పిల్లలకు ఆట వస్తువులు, పలకలు అందజేశారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ ప్రభాకర్, ఎంపీపీ బాణోతు లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు రాము, పోతురాజు, సర్పంచ్ రాజా, ఎంపీటీసీ గోపి, ఏవో రంగారావు, రామారావు, ప్రతాప్ పాల్గొన్నారు.

గ్రామాలన్నీ ప్రగతిపథంలో..

జూపూడి(ఇబ్రహీంపట్నం): ప్రతి గ్రామాన్ని ప్రగతి పథంలోకి నడిపించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని జడ్పీటీసీ సభ్యురాలు చెన్నుబోయిన రాధ పేర్కొన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమం శనివారం జూపూడి, కొటికలపూడి గ్రామాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో 40 సంఘాలకు రూ.1.28 కోట్లు బ్యాంక్ లింకేజీ రుణాలు, వడ్డీ లేని రుణాలు 81 సంఘాలకు రూ.1.62 లక్షలు, స్త్రీని నిధి 26 సభ్యులకు రూ.7.45 లక్షలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో టీడీపీ నేతలు జంపాల సీతారామయ్య, దొప్పలపూడి నాగలక్ష్మి, సర్పంచ్ నల్లమోతు దుర్గారావు, చెరుకూరి వెంకటకృష్ణ, రామినేని రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



పొందుగలలో గర్భిణులకు చీరలు అందజేస్తున్న అధికారులు, నాయకులు

ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం

జి.కొండూరు: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం జన్మభూమి-మా ఊరు గ్రామ సభల్ని నిర్వహిస్తుందని ప్రత్యేకాధికారి శివకుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆత్కూరు, హెచ్.ముత్యాలంపాడు గ్రామాల్లో శనివారం నిర్వహించిన సభల్లో రేషన్ కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకల్ని అందించారు.



జూపూడి జన్మభూమిలో..



కూనపరాజుపర్వలో చెక్కు అందుకుంటున్న డ్వాక్రా మహిళలు

22 గ్రూపులకు బ్యాంకు లింకేజీ రుణాలు

రెడ్డిగూడెం: మండలంలోని కూనపరాజుపర్వలో 22 గ్రూపులకు రూ.1,25,50,000 బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కును గ్రూపుసభ్యులకు అందజేశారు. 308 మందికి రూ.4.18 లక్షల స్కాలర్‌షిప్పులను అందజేశారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రామారావు, ఎంపీపీ నారాయణరావు, జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ఆంజనేయరెడ్డి, ఎంపీడీవో రామకృష్ణనాయక్, తహసీల్దార్ శివకుమార్, ఎంఈవో రఘురామ్, ఇవోపీఆర్డీ బాల వెంకటేశ్వరరావు, ఆర్ఐ కరీముల్లా, టీడీపీ నాయకులు విజయబాబు, నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, రాయుడు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కంపెనీ సెక్రెటరీ కోర్సులతో ఉజ్వల భవిష్యత్తు



అవగాహన కల్పిస్తున్న మణికిరణ్

ఇబ్రహీంపట్నం, జనవరి 6: కంపెనీ సెక్రెటరీ కోర్సులతో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని ఈసీఎస్‌ఐఆర్ సభ్యుడు మణికిరణ్ తెలిపారు. డాక్టర్ జాకీర్ హుస్సేన్ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో శనివారం కంపెనీ సెక్రెటరీ కోర్సులపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. దేశంలో కంపెనీ సెక్రెటరీల కొరత తీవ్రంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా మూడు లక్షల మంది సెక్రెటరీల అవసరం ఉందన్నారు. ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు కంపెనీ సెక్రెటరీ కోర్సులు చదవటానికి అర్హులన్నారు. కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా దూరవిద్య ద్వారా కూడా చదవచ్చని తెలిపారు. ఈ కోర్సు ఉత్తీర్ణులైన వారికి క్యాంపస్ సెలక్షన్స్ కూడా ఉంటాయన్నారు. ఎంపికైన వారికి ప్రారంభ వార్షిక వేతనం రూ.25 లక్షలు ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.మహాబాష, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎస్.డి.మస్తాన్‌వలీ, నాగుల్ మీరా పాల్గొన్నారు.

30 స్టాపర్స్ వితరణ

ఇబ్రహీంపట్నం, జనవరి 6: జాతీయ రహదారులు 65, 221లపై ట్రాఫిక్ నియంత్రణ కోసం ఎన్టీటీపీఎస్, అప్మెల్ పరిశ్రమల యాజమాన్యాలు స్థానిక పోలీస్‌స్టేషన్‌కు 30 ఇనుప స్టాపర్స్‌ను శనివారం అందజేశారు. జాతీయ రహదారులపై డివైడర్లు, ప్రధాన కూడళ్ల వద్ద భారీ వాహనాలు అతి వేగంగా వెళ్లటం కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పరిశ్రమల యాజమాన్యాలు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్టాపర్స్‌ను అందజేశాయి. కొన్ని చోట్ల స్టాపర్స్‌ను ఉన్నప్పటికీ వాహనదారులు వాటిని పక్కకు జరిపి వెళుతున్నారని, పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో సీఐ డి.చవాన్ తదితరులు పాల్గొన్నారు.



సీఐ చవాన్‌కు స్టాపర్స్‌ను అందిస్తున్న అప్మెల్ అధికారులు

నూతన పెన్షన్ విధానం ఉద్యోగులకు ఉరి



సీపీఎస్ ధర్నా కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎస్టీయూ నాయకులు

రెడ్డిగూడెం, జనవరి 6: నూతన పెన్షన్ విధానం ఉద్యోగస్థులకు ఉరిగా, కొందరు పెట్టుబడిదారులకు సిరిగా మారిందని ఎస్టీయు మండల శాఖ నాయకులు పేర్కొన్నారు. ఈ నెల 9వ తేదీన తాలూకా కేంద్రాల్లో సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను శనివారం ఎస్టీయూ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. సీపీఎస్ రద్దయ్యే వరకు ఉద్యోగ, ఉపాధ్యాయులంతా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అనుగ్రహప్రసాద్, శ్రీనివాసరావు, హబీబుల్లా, అనిల్‌కుమార్, ఏడుకొండలు, ఝాన్సీ, శిరిష తదితరులు పాల్గొన్నారు.

బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

రెడ్డిగూడెం, జనవరి 6: గ్రామాల్లో నాటు సారా, బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని విస్సన్నపేట ఎక్సైజ్, ప్రొహిబిషన్ సీఐ విటివివి.సత్యనారాయణ హెచ్చరించారు. మండలంలోని మద్దులపర్వలో నాటుసారా వల్ల కలిగే అనార్థాలను వివరిస్తూ ఎక్సైజ్ సిబ్బంది ర్యాలీ నిర్వహించి, అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా నల్లబెల్లం, ముడి సరుకులు విక్రయించినా, నాటుసారా తయారు చేసినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.



సారా నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

మైలవరం

నియోజకవర్గం

మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం, విజయవాడ రూరల్

సీసీ రోడ్ల నాణ్యత పరిశీలన



గొల్లపూడి, జనవరి 6: స్థానిక మైలురాయి సెంటర్ దగ్గర జైన్ కాలనీ వద్ద నిర్మించిన సీసీ రోడ్డును శనివారం క్వాలిటీ కంట్రోల్ ఏఈ శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో భారీగా సీసీ రోడ్లు నిర్మించారన్నారు. ఈ మేరకు క్వాలిటీ మిషన్‌తో రోడ్డును పూర్తి స్థాయిలో పరిశీలించామని తెలిపారు. గ్రామంలో నిర్మించిన రోడ్లన్ని బాగానే ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిగురుపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది

- గ్రామాల్లో చెంబులకు శవయాత్ర
- భూమిలో పాతిపెట్టిన అధికారులు, ప్రజాప్రతినిధులు



జూపూడి ర్యాలీలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు


గొల్లపూడిలో చెంబు ఊరేగింపు

జూపూడి(ఇబ్రహీంపట్నం), జనవరి 6: బహిరంగ మల విసర్జన వద్దని, చెంబు చచ్చిపోవాలంటూ నినాదాలు చేస్తూ జూపూడిలో శనివారం ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. మూలపాడులో కార్యదర్శి కొత్తా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చెంబుకు పాడి కట్టి శవయాత్ర నిర్వహించారు. కార్యదర్శి శ్రీనివాసరావు లుంగీ ధరించి చెంబును భుజంపై పెట్టుకుని వినూత్న ప్రదర్శన చేశారు. గ్రామాల్లో సంపూర్ణ బహిరంగ మల విసర్జన నిషేధానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి పది ప్రణాళికలు

మైలవరం: గ్రామీణాభివృద్ధికి పది ప్రణాళికలు ప్రభుత్వం రూపొందించిందని కార్యదర్శి ఎండీ రఫీ పేర్కొన్నారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా జరిగిన సదస్సులో రఫీ మాట్లాడుతూ స్వచ్ఛమైన నీరు అందించేందుకు ఇంటింటికీ తాగునీటి కుళాయిలు అమర్చనున్నట్లు తెలిపారు. గ్రామీణ రహదారులు అత్యంత సుందరంగా రూపుదిద్దుకోవాలన్నారు. సార్వత్రిక విద్యలో భాగంగా ప్రతి పిల్లవాడు పాఠశాలకు విధిగా వెళ్లేలా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు.


వెల్లటూరు చెరువు గట్టుపై చెంబును పూడ్చుతున్న విద్యార్థులు

తప్పకుండా మరుగుదొడ్డి వినియోగించాలి

గొల్లపూడి: ప్రజలందరూ తప్పకుండా వ్యక్తిగత మరుగుదొడ్లనే వినియోగించాలని సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ పేర్కొన్నారు. గ్రామంలో శనివారం చెంబు చచ్చింది-ఆత్మగౌరవం బతికింది నినాదంతో ర్యాలి నిర్వహించి ఊరి బయట చెంబును పాతిపెట్టారు. ఆమె మట్లాడుతూ 19 రోజులుగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మరుగుదొడ్డి నిర్మాణానికి ప్రభుత్వం రూ.15 వేలు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సభ్యులు తిరపతిరావు, కోగంటి సూరిబాబు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఆత్మగౌరవ దీక్షలు

జి.కొండూరు: మండలంలోని కవులూరు, జి.కొండూరు, వెల్లటూరు, కుంటముక్కల, వెలగలేరు చెంబు చచ్చింది-ఆత్మగౌరవం బతికింది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు, జడ్పీటీసీ సభ్యుడు కాజ బ్రహ్మయ్య, తహసీల్దార్ కె.సుధారాణి, ఎంపీడీవో బిఎం.లక్ష్మీకుమారి, ఏఈ కె.శ్రీనివాస్, ఏవో రాంకుమార్, సర్పంచ్‌లు బద్దిర వెంకటేశ్వరరావు, సరిపల్లి చిన్నమ్మాయి, హెచ్ఎం ఎం.స్వరూపరాణి, ఉపాధ్యాయులు బి.విష్ణువర్ధనరావు, సర్పంచ్ పజ్జూరు అంజన, మెండ్యాల భూపతమ్మ, ఎంపీటీసీ పోలుదాసు వెంకటలక్ష్మి, కార్యదర్శులు కుసుమ, మహాలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో కొండపల్లి విద్యార్థుల ప్రతిభ


జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

కొండపల్లి(ఇబ్రహీంపట్నం), జనవరి 6: జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో స్థానిక జడ్పీ బాలురు పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ నెల 3వ తేదీన విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 81వ గ్రిగ్ మెమోరియల్ హ్యాండ్ బాల్ పోటీల్లో కొండపల్లి విద్యార్థులు అండర్-14 విభాగంలో రెండో స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు జిబికె.సుధారాణి అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.రాజశేఖర్, శ్రీనివాసశాస్త్రి, నరసింహరావు పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు


జూపూడిలో ఖాళీస్థలాలను తనిఖీ చేస్తున్న కమిటీ సభ్యులు

జూపూడి(ఇబ్రహీంపట్నం), జనవరి 6: కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కొండపల్లి సెక్టార్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. కోడి పందేల నివారణ కమిటీ సభ్యులు శనివారం జూపూడిలోని పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోడి పుంజులకు కత్తులు కట్టి పందేలు నిర్వహిస్తే జీవ హింస చట్టం కింద కేసులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. కోర్టు ఉత్తర్వులు, పోలీస్ హెచ్చరికలను లెక్కచేయకుండా పందేలు నిర్వహిస్తే రౌడీషీట్లు కూడా తెరుస్తామన్నారు. గ్రామాల్లో కోడి పందేలు, జూదం ఆడే వివరాలు పోలీస్ కంట్రోల్ రూం 100కి ఫోన్ చేసి ప్రజలు చెప్పవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ నల్లమోతు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

- ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం



గొల్లపూడిలో ర్యాలీ నిర్వహిస్తున్న విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు

గొల్లపూడి, జనవరి 6: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరి ఆరోగ్యాలు బాగుంటాయని సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, ఉప సర్పంచ్ చిగురుపాటి నాగరాజులు పేర్కొన్నారు. విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో శనివారం పచ్చద నం-పరిశుభ్రతపై గ్రామంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి, ప్రజలలో మార్పుకు స్వచ్ఛందంగా విద్యార్థులు చేస్తున్న కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. వారం రోజుల పాటు నిర్వహించే క్యాంప్‌లో అనేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కన్వీనర్ వి.ఫణికుమార్, వార్డుసభ్యుడు కోగంటి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు గొల్లపూడిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

గొల్లపూడి, జనవరి 6: స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం దగ్గరలోని కొన్ని ప్రాంతాల్లో ఆదునుకీకరణ పనుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకటస్వామి శనివారం తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వస్త్రలత కాలనీ, త్రిబులెక్స్ కాలనీ, గొల్లపూడి మెయిన్ విలేజ్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

బీసీలకు కల్యాణ మండపాలు ఏర్పాటు చేయాలి


సమావేశంలో పాల్గొన్న బీసీ నేతలు

జి.కొండూరు, జనవరి 6: నియోజవర్గంలోని నాలుగు మండల కేంద్రాల్లో బీసీలకు ఒక ఎకరం స్థలం కేటాయించి, కల్యాణ మండపాలు నిర్మించాలంటూ బీసీ సంఘం నేతలు ప్రభుత్వాన్ని కోరారు. జి.కొండూరులో శనివారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం, మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల్లో బీసీలకు కల్యాణ మండపాలు నిర్మించాలన్నారు. ఈవిషయంపై త్వరలో మైలవరం బీసీ సంఘం నాయకులు సమావేశం నిర్వహించి మంత్రి ఉమా, బీసీ సంక్షేమశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు వినతిపత్రం అందిస్తామన్నారు. తమ కోర్కెను సాధించుకునేందుకు రిలే నిరాహార దీక్షలు సైతం చేస్తామన్నారు. సమావేశంలో బీసీ నేతలు డాక్టర్ ఎన్.మారేష్, కాగితాల అజయ్‌కుమార్, కుక్కల శ్రీనివాసరావు, వి.గోపాలరావు, జె.చంద్రబాబు, మరీదు నరసింహారావు పాల్గొన్నారు.

జి.కొండూరులో వంటల పోటీలు

- 11న వివిధ కేటగిరీల్లో

జి.కొండూరు, జనవరి 6: మండల కేంద్రమైన జి.కొండూరులో ఈ నెల 11న జన్మభూమి మా ఊరు గ్రామసభ నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బిఎం.లక్ష్మీకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా 11వ తేదీన స్థానిక జడ్పీ పాఠశాలలో మా పంటలు-మా వంటలు అనే అంశంపై పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేటగిరి-1లో సంప్రదాయ పిండి వంటలు, కేటగిరి -2లో అల్పాహారం, కేటగిరి-3లో శాకాహార కూరలు తయారు చేయడంపై పోటీలు ఉంటాయన్నారు. ఆసక్తి గలిగిన మహిళలు తమ పేర్లను ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా నమోదు చేయించుకోవాలని ఎంపీడీవో సూచించారు.


శిక్షణా తరగతుల్లో ప్రసంగిస్తున్న పాలేకర్

ప్రకృతి సేద్యంతో నీరు ఆదా

- వ్యవసాయంలో వృథా అవుతున్న 90 శాతం విద్యుత్, నీరు
- యాజమాన్య పద్ధతులతో మేలు
- ప్రకృతి సేద్యం సృష్టికర్త సుభాష్ పాలేకర్

గుంటూరు (ఆంధ్రజ్యోతి), జనవరి 6 : ప్రస్తుతం దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో నీరు, విద్యుత్ 90 శాతం వృథా అవుతున్నట్లు ప్రకృతి సేద్యం, పెట్టుబడి లేని సాగు సృష్టికర్త సుభాష్ పాలేకర్ అన్నారు. వృథా అవుతున్న 90 శాతాన్ని ఆదా చేసి దానిని ఇతర రంగాలకు ఉపయోగించు కుంటే దేశం అన్ని విభాగాల్లో ముందంజలో ఉంటుందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా ఉన్న బైబిల్ మిషన్ గ్రౌండ్‌లో ఏడో రోజు శనివారం ప్రకృతి సేద్యం శిక్షణా తరగతులను ఆయన ప్రారంభించారు. పాలేకర్ మాట్లాడుతూ పొలాలకు నీళ్లు పెట్టే సమయంలో సాలును వదిలి మరో సాలుకు నీరు అందే విధంగా చూడాలన్నారు. ఈ విధంగా మార్చి మార్చి నీరు పెడుతుంటే భూమి అంతా తడుస్తుందన్నారు. నీరు పెట్టని సాలులో పంటల ఆకులతో భూమిని కప్పాలన్నారు. ఈ ఆకుల ద్వారా భూమిలో ఉండే వేళ్లు ఆహారాన్ని తీసుకుంటాయన్నారు. విద్యుత్ వాడకంలో కూడా సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే 90శాతం ఆదా చేయవచ్చన్నారు. భూమిలో సేంద్రియ కర్బనం 2.5 శాతం ఉండాలన్నారు. మన భూముల్లో 0.2శాతం కర్బనం ఉందన్నారు. కర్బనం 2.5 శాతం ఉంటే వరి ఎకరానికి 120 క్వింటాళ్లు పండుతుందన్నారు. కృష్ణా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కడియాల రాఘవరావు మాట్లాడుతూ ఎక్కువ మోతాదులో రసాయనిక ఎరువులు, పురుగు మందులను ఉపయోగిస్తున్నారని, దీని వల్ల ఖర్చులు పెరుగుతున్నాయన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల్లో విషతుల్యాలు చేరి అంతర్జాతీయ మార్కెట్‌లో మన ఉత్పత్తులను ఇతర దేశాలు దిగుమతి చేసుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మూడు, నాలుగేళ్లలో పూర్తిస్థాయిలో ప్రకృతి సేద్యం అమలు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు వ్యవసాయ ప్రభుత్వ సలహాదారుడు పెండేకంటి విజయ్‌కుమార్ అన్నారు. ఏప్రిల్ - సెప్టెంబరులో విశాఖ, అనంతపురం జిల్లాల్లో ప్రకృతి సేద్యంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించబోతున్నట్లు చెప్పారు. జేసీ 2 ముంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి ప్రకృతి సేద్యంపై రైతుల దృష్టిని పెంచామన్నారు. సదస్సులో వ్యవసాయశాఖ జేడీ విజయభారతి, డీడీలు తిరుపయ్య, రామలింగయ్య, ప్రకృతి సేద్యం డీడీ సుబ్బారావు, జిల్లా అధికారి రామ్మోహన్, ఏవో రవి తదితరులు ప్రసంగించారు.

ప్రకృతి సేద్యంపై రైతుల్లో చర్చలు

పాలేకర్ ప్రసంగం పూర్తయిన తరువాత శిక్షణకు హాజరైన వారు బృంద చర్చల్లో పాల్గొంటున్నారు. ఇతర దేశాలు, నగరాల నుంచి ఐటీ రంగంలో ఉన్న సమారు 500 మంది, జీరో బడ్జెట్ సేద్యం విభాగంలో పనిచేస్తున్న సుమారు 5వేల మంది అధికారులు, ఉద్యోగులు, సుమారు రెండు వేల మంది రైతులు ఆయా చర్చల్లో భాగస్వాములు అవుతున్నారు. ఆవుతో 30 ఎకరాలు ఎలా పండుతుందంటూ రైతులు అంతర్గతంగా చర్చించుకుంటున్నారు. ఈ దశలో పాలేకర్ రెండు రోజుల క్రితం వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, కళాశాలను మూసి వేయాలని లేదా సిలబస్ మార్చాలని చేసిన ప్రకటనపై అధికారులు, ఉద్యోగులు పెదవి విరుస్తున్నారు.

హాజరైన రైతులు



ప్రకృతి సేద్యమే దిక్కు..



సీమ నుంచి కరువును తరిమేయాలంటే ప్రకృతి సేద్యమే దిక్కు. 30 ఏళ్ల నుంచి వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్నా. ఏటేటా నష్టాలే.. 2007 నుంచి ప్రకృతి సేద్యానికి మారా. ఈ సేద్యంలో నీటి వినియోగం చాలా తక్కువ. దీంతో సాగు హాయిగా సాగుతోంది. వ్యవసాయంతో పాటు పాడిని వృద్ధి చేశా. 30 ఆవులు ఉన్నాయి. లీటర్ ఆవుపాలు రూ.72కు అమ్ముతున్నా. బియ్యం కేజీ రూ.75 విక్రయిస్తున్నాను.

- నరసింహారెడ్డి, చిత్తూరు

పదేళ్ల కిందట పాలేకర్‌తో సభ ఏర్పాటు చేశా..



పాలేకర్‌తో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదటి సారిగా 2008లో 700మందితో కృష్ణా జిల్లాలో సభ నిర్వహించా. అప్పటి నుంచి ప్రకృతి సేద్యంలో మూడు ఎకరాల్లో కూరగాయలు, 30 ఎకరాల్లో పామాయిల్ సేద్యం చేస్తున్నా. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో మనుషుల ఆరోగ్యానికి, భూ ఆరోగ్యానికి ఈ సేద్యం ఎంతో మేలు చేస్తుంది. ఈ సేద్యం అభివృద్ధికి అన్నపూర్ణ ట్రస్టు ఏర్పాటు చేసి రైతులను చైతన్యం చేస్తున్నాం.

- కడియాల రాఘవరావు, కృష్ణా జెడ్పీటీసీ మాజీ చైర్మన్

ఎగుమతులపై దృష్టి..

బీటెక్ అయిన తరువాత స్టార్టప్ కంపెనీ మొదలు పెట్టాలనుకుంటున్నా. ఏదైనా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి వ్యాపారం చేద్దాం అనుకున్నా. ప్రకృతి సేద్యంలో పండించిన పంటలకు డిమాండ్ ఎక్కువగా ఉందని తెలిసింది. అందుకే ఈ శిక్షణా తరగతులకు హాజరయ్యా. ఇక్కడ రైతులతో ఇంటరాక్ట్ అవుతున్నా. వారు పండించే పంటలకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తే రెట్టింపు ఆదాయం వస్తుంది.

- సత్య జాహ్నవి, గుంటూరు

ప్రకృతి సేద్యం ప్రయత్నిస్తా..



పంటలకు సంవత్సరానికో కొత్త తెగులు వస్తుంది. అది అంతుపట్టక వేల రూపాయల ఖరీదైన పురుగు మందులు పిచికారి చేస్తున్నాం. ఫలితం శూన్యం. ఖర్చులు పెరుగుతున్నాయి. దిగుబడులో మాత్రం మార్పు లేదు. ఎకరా మిరప తోటకు 15 నుంచి 20 బస్తాలు ఎరువులు చిమ్ముతున్నాం. ఈ పరిస్థితుల్లో ఈ పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయాన్ని ప్రయత్నిందాం అనుకుంటున్నాం.

- భవనం జయరామిరెడ్డి. తాళ్ళూరు

అమరావతి మారథాన్ నేడు


అమరావతి మారాథన్ ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న నగర కమిషనర్ జె.నివాస్

కార్పొరేషన్, జనవరి 6 : నగరంలో అమరావతి మారాథాన్ ఎక్స్‌పోను దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో శనివారం నగర కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా, నగరపాలక సంస్థ అమరావతి మారాథన్-2018లో భాగంగా నిర్వహించనున్న 21కె రన్ పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. రాష్ట్ర, జిల్లా స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్, విజయవాడ నగరపాలకసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి 21కె రన్ అమరావతి మారథన్-2018ని నిర్వహిస్తున్నామన్నారు. రన్ ముగిసిన తరువాత విజేతలకు నగదు బహుమతుల కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొంటారని చెప్పారు. మూడు కేటగిరిలలో మారాథన్ ఉంటుందన్నారు. మొదటి కేటగిరిలో 21.1 కి.మీ, రెండో కేటగిరిలో 1.0 కి.మీ, మూడో కేటగిరిలో 5 కి.మీ రన్ జరుగుతుందన్నారు. 20 లక్షల రూపాయల నగదు బహుమతులను అందించడం జరుగుతుందన్నారు. అమరావతి హాఫ్ మారథాన్ రన్ ఇందిరాగాంధీ స్టేడియం నుంచి ప్రారంభమై పోలీసు కంట్రోల్ రూమ్ మీదుగా ప్రకాశం బ్యారేజి, ముఖ్యమంత్రి నివాసం నుంచి యూ టర్న్ తీసుకొని, తిరిగి స్టేడియం వద్దకు చేరేలా నిర్ణయించడం జరిగిందన్నారు. రన్‌లో పాల్గొనేందుకు ఇప్పటి వరకు సుమారు 8000 మంది రిజిస్టర్ చేసుకున్నట్టు చెప్పారు. ప్రముఖులు, సినిమా యాక్టర్లు, కెన్యా, సౌత్ ఆఫ్రికా వంటి దేశాలకు చెందిన రన్నర్స్ పాల్గొంటారని చెప్పారు. ముగింపు కార్యక్రమాన్ని స్టేడియం ప్రాంగణంలో నిర్వహించనున్నట్టు తెలిపారు.




క్యాట్ షో అదిరింది

లబ్బీపేట, జనవరి 6 : పిల్లి ఎదురొస్తే మంచిది కాదు అంటారు. నగరంలో పిల్లులను ఎంతో ఇష్టంగా పెంచుకుంటారో శనివారం పీవీపీ మాల్‌లో జరిగిన క్యాట్ షో చూస్తే అర్ధమవుతోంది. పీవీపీ మాల్స్ అధినేతలు నిర్వహించిన ఈ క్యాట్ షో అదరహో అనిపించింది. వాటిని యజమానులు అందమైన జ్యూయలరీ, దుస్తులు, టై, సాక్స్‌లతో అలంకరించారు. ఆరు నెలల నుంచి ఆరు సంవత్సరాల వయస్సున్న వివిధ జాతుల పిల్లులు మల్టీకలర్స్‌లో కనిపించి అబ్బురపరిచాయి. మాల్ మేనేజర్ అజయ్‌బాబు మాట్లాడుతూ నగర ప్రజలకు ఏదో ఒక ఎంటర్‌టైన్‌మెంట్ ఉండేందుకు తొలిసారిగా ఈ షోను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలుగా మాజీ కార్పొరేటర్ రామయనపు నిర్మలా శ్రీనివాసు, కర్ణాటక తెలుగు మహిళా కార్యదర్శి ఎం.సింధు మాధురి, తాతినేని పద్మావతి, వై.పద్మావతి పాల్గొన్నారు.

ఇన్నర్ రింగురోడ్డు ఫేజ్3కి టెండర్ల ఆహ్వానం

- ఫిబ్రవరి 5 ఆఖరు తేది



గుంటూరు (కార్పొరేషన్), జనవరి 6 : గుంటూరు నగరంలోని మహాత్మాగాంధీ ఇన్నర్‌రింగురోడ్డు ఫేజ్3కి టెండర్లు ఆహ్వానించారు. రూ.33 కోట్లతో పనులు చేపట్టేందుకు సీఆర్డీయే టెండర్లను ఆహ్వానించింది. దీనిపై దృష్టి సారించిన అధికారులు ఫిబ్రవరి 5లోగా టెండర్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రతిపాదించారు. వచ్చే నెలాఖరులోగా ఫేజ్ 3 పనులు ప్రారంభం కానున్నాయి. ఆర్టీవో కార్యాలయం నుంచి పలకలూరు రోడ్డు వరకు ఫేజ్ 3 కింద అభివృద్ధి చేయనున్నారు.

ఇల్లే కదా స్వర్గసీమ

- అందుబాటులో విదేశీ, స్వదేశీ ఇంటీరియర్స్
- సందర్శకులకు ప్రత్యేక బహుమతులు
- నేటితో ముగియనున్న క్రెడాయ్ ప్రాపర్టీ షో

పెనమలూరు రూరల్ : ఇల్లే కదా స్వర్గసీమ అనేలా నిర్మించుకునేందుకు కావాల్సిన అత్యాధునిక ఉత్పత్తులను ఒకే చోటకు చేర్చిన క్రెడాయ్ ప్రాపర్టీ షో సందర్శకులను ఆకట్టుకుంటోంది. 'ఆంధ్రజ్యోతి', ఏబీఎన్ మీడియా పార్టనర్‌గా ఏ వన్ కన్వెక్షన్ హాలులో ప్రారంభమైన ఈ ప్రదర్శన ఆదివారంతో ముగియనుంది. క్రెడాయ్ రియల్ ఎస్టేట్ డెవలపర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటైంది. సొంతంటిని నిర్మించుకోవడం, మనకు నచ్చిన ధరలో నచ్చిన ప్రాంతంలో కొనుగోలు చేయడమే కాదు... ఆ ఇంటిని సుందరంగా తీర్చిదిద్దుకోవడానికి అవసరమైన ఇంటీరియర్స్, బాత్‌రూం, బెడ్ రూం, కిచెన్‌లలో వినియోగించే వస్తువుల అమరికకు ఈ క్రెడాయ్ పదర్శన ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. దేశంలో, రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన ఆయా సంస్థలు అత్యాధునిక విదేశీ, స్వదేశీ ఉత్పత్తులను ఒక చోటకు చేర్చి క్రెడాయ్ ప్రదర్శన ద్వారా ప్రజల ముందుకు తీసుకు వచ్చాయి. జర్మనీ, ఇటలీ లాంటి దేశాలలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి తయారు చేసిన హౌజ్ ఇంటీరియర్స్, మెటీరియల్స్‌తో పాటు స్వదేశంలోని ఆయా సంస్థలు తయారుచేసిన నాణ్యమైన ఆధునిక ఉత్పత్తులను ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు.

గోడలకు రంగులు

నివాసాల లోపల, బయట గోడలను మన అభిరుచులకు తగినట్లు రంగులతో సరికొత్త ఆకృతిలో తీర్చి దిద్దేందుకు ముంబైకి చెందిన డీబీఎస్ కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టింది. మెషిన్‌గన్‌ల ద్వారా ఈ పెయింటింగ్‌ను గోడలకు అప్లై చేస్తారు. స్క్వేర్ ఫీట్ చొప్పున, డిజైన్‌ను బట్టి పెయింటింగ్ ధర ఉంటుంది. డ్యూరా ఫైన్ 1 స్క్వేర్ ఫీట్ రూ 25 నుంచి 65, డ్యూరా స్టోన్ రూ 75 నుంచి 125, డ్యూరా బబుల్ స్ప్రే రూ, 125, డ్యూరా గ్రానైట్ 25 నుంచి 60 ఇలా పెయిం టింగ్ మోడ ల్స్‌ను బట్టి ధరలు న్నాయి.



స్నానాల గదిలో నాణ్యమైన పంపులు



ఏషియన్ పెయింట్స్ సంస్థ తయారు చేసిన బాత్ రూం, వాష్‌బేషిన్‌ల వద్ద వినియోగించే పంపుల ధర రూ. 600 నుంచి 18 వేల వరకు ఉన్నాయి. రూ.18 వేల ఖరీదైన గోల్డెన్ రష్ ట్యాప్ అత్యాధునిక పద్ధతిలో రూపొందించారు.



ఇళ్ల నిర్మాణ నమూనాలను పరిశీలిస్తున్న సందర్శకులు



కేఎంవీ సంస్థ రూపొందించే విల్లా నమూనా ఇదే

అద్భుతంగా మోడల్ విల్లా

గన్నవరం ఎయిర్‌పోర్టుకు తొమ్మిది కిలో మీటర్లు, బెంజ్‌సర్కిల్‌కు ఏడు కిలో మీటర్ల దూరంలో తాడిగడప వందడుగుల రోడ్డులో కేఎంవీ కొత్తగా అత్యాధునిక పద్ధతిలో మోడల్ విల్లాను రూపొందిస్తోంది. త్రిబులెక్స్ విల్లాగా నామకరణం చేశారు. గ్రౌండ్ ఫ్లోర్, డ్యూప్లెక్స్, త్రిబులెక్స్ ఇలా రెండు ఫ్లోర్ల మోడల్ విల్లాను నిర్మిస్తున్నారు. నిర్మాణంలో సింగపూర్‌కు చెందిన వోవ్ కంపెనీ టెక్నాలజీతో గదుల నిర్మాణం, విల్లా నలువైపులా ఖాళీ స్థలం, నివాసంలోని టీవీ, ఫ్రిజ్, ఏసీలను బయట నుంచి కంట్రోల్ చేసే విధంగా ఆటోమేషిన్ విధానాన్ని ఏర్పాటు చేశారు. 255 స్క్వేర్ ఫీట్ ఉన్న ఈ విల్లా వెల రూ 3 కోట్లు.

బహుమతుల ప్రదానం నేడు

క్రెడాయ్ అసోసియేషన్ వారు రెండు రోజులుగా వీక్షకులకు కూపన్లు అందిస్తున్నారు. ఆదివారంతో ప్రదర్శన ముగుస్తున్నందున ఈ కూపన్‌లను లక్కీడిప్ ద్వారా ఎంపిక చేసి ముగ్గురికి బహుమతులు అందజేయనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు రమణారావు తెలిపారు. ప్రథమ బహుమతి 43 ఇంచెల శ్యామ్‌సంగ్ హెచ్‌డీ ఎల్ఈడీ టీవీ, ద్వితీయ బహుమతి ఐఎఫ్‌డీ వాషింగ్ మెషిన్, తృతీయ బహుమతి 192 లీటర్ల సామర్థ్యం గల శ్యామ్‌సంగ్ ఫ్రిజ్ అందించనున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం

జగన్ యాత్రను జనం పట్టించుకోరు

- మంత్రి దేవినేని ఉమా

ముదినేపల్లి, జనవరి 6 : వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పాదయాత్రను జనం పట్టించుకోవడం లేదని జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు ఎద్దేవా చేశారు. ముదినేపల్లి మండలం సింగరాయపాలెంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనం గుర్తించని పాద యాత్ర వృథా అని జగన్ తెలుసుకోలేకపోతున్నారని విమర్శించారు. పాద యాత్ర కేవలం ముఖ్యమంత్రిని విమర్శించేందుకే పరిమితం అయ్యింది కాని ప్రజల సమస్యలు తెలుసుకునే విధంగా లేదన్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను మించి జగన్ చేస్తున్న ఆర్థిక సంబంధమైన హామీలు చూసి జనం నవ్వుకుంటున్నారని మంత్రి ఉమా వ్యాఖ్యానించారు.

పార్థీశ్వరాలయాన్ని పునరుద్ధరించాలి

- ఈమని శివనాగిరెడ్డి



పార్థీశ్వరాలయం శిథిలాల వద్ద ఈమని శివనాగిరెడ్డి, దుర్గగుడి ట్రస్ట్ బోర్డు సభ్యులు గూడపాటి పద్మశేఖర్, బీరక ప్రసాద్, దుర్గగుడి ఇఇ భాస్కర్

విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) చారిత్రక, పురాణ ప్రసిద్ధ పార్థీశ్వరాలయాన్ని పునరుద్ధరించి, మెట్ల మార్గం లేదా కాలినడక మార్గాలను ఏర్పాటు చేయాలని పురావస్తు పరిశోధకుడు, కల్చరల్ సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి సూచించారు. ఇటీవల జరిగిన దుర్గగుడి ట్రస్ట్ బోర్డు సమావేశంలో ఇంద్రకీలాద్రిపై దుర్గగుడికి అనుబంధంగా ఎగువన ఉన్న పార్థీశ్వరాలయాన్ని పునరుద్ధరించాలని తీర్మానం చేశారు. ప్రస్తుతం ఈ గుడి ఎలా ఉంది ? అక్కడ ఏమేమి ఉన్నాయన్న దానిపై పరిశీలనకు ట్రస్ట్ బోర్డు సభ్యులు గూడపాటి పద్మశేఖర్, బీరకప్రసాద్, ఆలయ ఇఇ భాస్కర్‌లు శనివారం కొండపైకి చేరుకున్నారు. అక్కడి పరిస్థితులు అధ్యయనం చేసిన తరువాత ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం ద్వారా ఇక్కడి చారిత్రక, పురాణ ప్రశస్తి ప్రజలకు మరింతగా తెలిసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులు ఈ ఆలయాన్ని చేసే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ఇక్కడ పదో శతాబ్దం నాటి శాసనాలున్నాయని తెలిపారు.

బీసీల సమగ్రాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

- సీఎంకు బీసీ సంఘం నివేదిక
- 50 శాతం రిజర్వేషన్ల కల్పనకు చొరవ చూపాలి

గవర్నర్‌పేట, జనవరి 6 : బీసీల సమగ్రాభివృద్ధికి రూ. 20 వేల కోట్లతో ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్ అభిప్రాయపడ్డారు. సూర్యారావుపేటలోని ఒక హోటల్‌లో శనివారం బీసీ సంఘం సమావేశం జరిగింది. బీసీల అభివృద్ధికి రాజకీయ పాలసీ ఆవశ్యకతను వివరిస్తూ 26 అంశాలతో రూపొందించిన నివేదికను సీఎంకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల అమలుకు కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా రాష్ట్రం చొరవ తీసుకోవాలని సూచించారు. విద్య ఉద్యోగాల్లో క్రీమిలేయర్ విధానాన్ని తొలగించి 52 శాతం రిజర్వేషన్ల అమలుకు చర్యలు చేపట్టాలని సూచించారు బీసీ కార్పొరేషన్‌కు ఏటా రూ. 10 వేల కోట్లు నిధులు కేటాయించడంతో పాటు కులవృత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. పూర్తి వసతులతో జిల్లాకు ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేయాలని, పోటీ పరీక్షలకు 10 బ్యాచ్‌లకు శిక్షణ ఇవ్వాలని నివేదికలో కోరారు. బాలికల గురుకులాలను ఏర్పాటు చేయడంతో పాటు పూర్తిస్థాయిలో బోధనా సిబ్బందిని నియమించి అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.



బీసీ సంఘ సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షుడు దేరంగుల ఉదయకిరణ్

జన్మభూమిలో జిల్లా ఫస్ట్

- అధికారులతో టెలీకాన్ఫరెన్స్‌లో కలెక్టర్ లక్ష్మీకాంతం

మచిలీపట్నం- రూరల్ , జనవరి 6 : జన్మభూమి నిర్వహణలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాకు మొదటి ర్యాంకు అభించిందని కలెక్టర్ బి. లక్ష్మీకాంతం వెల్లడించారు. మచిలీపట్నంలో శనివారం కలెక్టర్ బంగ్లా నుంచి జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. జన్మభూమిలో తొమ్మిది అంశాలలో నాలుగు ర్యాంకులు వచ్చినట్లు తెలిపారు. ఆరోగ్యం-ఆనందం, జన్మభూమి- మా ఊరు అంశాల్లో మొదటి స్థానం, విద్యా వికాసానికి రెండో స్థానం, సాధికార మిత్రకు ఏడో స్థానం లభించిందని , మొత్తంగా మొదటి ర్యాంకు వచ్చిందన్నారు. ఇందుకోసం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఇ, కృత్తివెన్ను గరిశిపూడి గ్రామప్రత్యేకాధికారులకు అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. రియల్ టైం గవర్నెన్స్ వెబ్‌సైట్‌లో కేవలం 16 వేలు మాత్రమే జన్మభూమి దరఖాస్తులు అప్‌లోడ్ చేయడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి టెలీకాన్ఫరెన్స్‌లో ఈ అంశం లేవనెత్తారని తెలిపారు. కార్పొరేషన్‌కు సంబంధించి ఏడు వేల అర్జీలు అప్‌లోడ్ కావల్సి వుందని వేగం పెంచాలన్నారు. అప్‌లోడ్‌కు మొబైల్ యాప్ బాగా వినియోగించాలని కలెక్టర్ సూచించారు. డీఆర్వో బి.ఆర్. అంబేద్కర్, ఆర్‌డీవో జె. ఉదయభాస్కర్, మునిసిపల్ కమి షనర్ జస్వంత్‌రావు, సీపీవో జగన్మోహనరావు, డీఐవో శర్మ పాల్గొన్నారు.



సుందరీకరణలో జాప్యం చేస్తే సహించం

గుణదల , జనవరి 7 : సుందరీకరణ పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదని అమరావతి అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ (ఏడీసీ సీఎండీ) డి.లక్ష్మీ పార్థసారథి అధికారులను హెచ్చరించారు. రమేష్ హాస్పటల్ జంక్షన్ నుంచి రామవరప్పాడు రింగ్ రోడ్డు వరకు 16వ నెంబరు జాతీయ రహదారికి ఇరువైపులా ఏడీసీ ఆధ్వర్యంలో జరుగుతున్న పచ్చదనం సుందరీకరణ పనులను శనివారం ఆమె పరిశీలించారు. ప్రముఖులు పర్యటించే రహదారిని ఆధునిక హంగులతో అభివృద్ధి చేయాలన్నారు. రహదారికి పశ్చిమ ముఖంగా ఏడీసీ అటవీ విభాగం అధికారులు అందమైన మొక్కలు, కాలి బాటల పక్కన గ్రీనరీ, పాదచారులు కూర్చోవడానికి వీలుగా ఏర్పాటు చేసిన సిమెంట్ బెంచీలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. రాత్రిళ్లు రహదారి శోభాయమానంగా దర్శనమిచ్చేందుకు ఆకర్షణీయమైన విద్యుత్ దీపాలను వేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల్లో జాప్యం జరిగితే సహించేది లేదన్నారు. ఏడీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.రత్నకుమార్, చీఫ్ ఇంజనీర్ టి. మోజెస్‌కుమార్, సీనియర్ ఇంజనీరు ఎం.సూర్యారావు, అటవీ విభాగం అధికారులు హుస్సేన్, ఎం.సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రీనరీ పనులను పరిశీలిస్తున్న ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీ పార్థసారథి

సంక్షిప్తం

అగ్నిప్రమాదంలో ఇద్దరి దుర్మరణం

● ఆరుగురికి గాయాలు

విజయవాడ, జనవరి 6 : కృష్ణాజిల్లా గన్నవరం మండలం సూరంపల్లి పారిశ్రామికవాడలోని లోహశుద్ధి కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇద్దరు దుర్మరణం చెందగా, మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. జీఏస్ అలే కంపెనీ ఇనుమును కరిగించి విడి భాగాలను తయారు చేస్తోంది. శనివారం సాయంత్రం ఇనుము కరిగిస్తుండగా ఉష్ణోగ్రత స్థాయిని మించిపోవడంతో బాయిలర్ ఒక్కసారిగా పేలిపోయింది. ఘటనలో ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివశంకర్ కుమార్(33) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. తీవ్రంగా గాయపడిన పటమటకు చెందిన ముబారక్ (30)ను ఆస్పత్రికి తరలిస్తుండగా మరణించాడు.

మిగిలిన కార్మికులు ఒడిసాకు చెందిన రమేష్ నాయక్, సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా అమలాపురానికి చెందిన వి.బాబా ప్రసాద్, ఎండీ జబ్బార్, మొజాహిద్దీన్, బిహార్‌కు చెందిన ఉమాశంకర భారతీ, అహ్మద్ తీవ్రంగా గాయపడ్డారు. గొల్లపూడి ఆంధ్రా ఆస్పత్రిలో చికిత్స అందజేస్తున్నారు. వారిలో అహ్మద్, సత్యనారాయణ పరిస్థితి విషమం గా ఉంది. బాధితులను కలెక్టర్ లక్ష్మీకాంతం పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

అనుమతి లేని నిర్మాణాల నిలిపివేత

అమరావతి(ఆంధ్రజ్యోతి), జనవరి 6: కృష్ణాజిల్లా పెనమలూరు మండలంలోని యనమలకుదురులో అనుమతి లేకుండా జరుగుతున్న 4 నిర్మాణాలను సీఆర్డీయే అధికారులు శనివారం అడ్డుకున్నారు. కొన్నిటి సెంట్రింగ్ తొలగించడంతోపాటు మరి కొన్నింట్లో బేస్‌మెంట్ స్థాయిలో ఉన్న నిర్మాణ పనులను నిలిపివేయించారు. వ్యవసాయ జోన్‌లో నిర్మాణాలు చేపట్టరాదని, కాదని జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు పొందిన అనంతరమే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ జి.ప్రసాదరావు, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు శ్రీలేఖ, కరుణ పాల్గొన్నారు.

నిర్మాణ అనుమతులపై అవగాహన

అమరావతి(ఆంధ్రజ్యోతి), జనవరి 6: రాజధానిలోని ఎల్పీఎస్ లేఅవుట్లలో నిర్మించే భవనాలకు 'బిమ్ బేస్డ్ బిల్డింగ్ అప్రూవల్ సిస్టం (బీబీఏఎస్)'లో అనుమతులను మంజూరు చేసే ప్రక్రియపై సీఆర్డీయే అధికారులు, ఇంజినీర్లు, లైసెన్స్‌డ్ సర్వేయర్లు, ఆర్కిటెక్ట్‌లకు సాఫ్ట్‌టెక్ ప్రతినిధులు అవగాహన కల్పించారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భవన ప్లాన్ల 3-డి మోడల్‌ను రివెట్ (ఆర్.ఐ.వి.ఇ.టి) సాఫ్ట్‌వేర్‌లో తయారు చేసిన ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాల్సి ఉంటుందంటూ, సదరు ప్రక్రియ గురించి సవివరంగా తెలియజేశారు. సదరు ప్లాన్లను డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగాధికారులు పరిశీలించి, అన్నీ సరిగ్గా ఉంటే అనుమతులు మంజూరు చేస్తారన్నారు.

ఈ కార్యక్రమంలో సీఆర్డీయే సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్లు చిట్టేల మధుసూదనరావు, టి.నరేంద్రనాథ్‌రెడ్డి, అసిస్టెంట్ ప్లానర్ ఆర్.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



● రూ.80 కోట్లతో కామన్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్న మనీష్ ఫ్లోర్ మిల్స్ ● ఫుడ్ పార్కులోకి వచ్చే పరిశ్రమలన్నింటికీ ఉపయోగం ● త్వరలో శంకుస్థాపన

మల్లవల్లికి ఫుడ్‌పార్క్.. మరో మణిహారం



విజయవాడ (ఆంధ్రజ్యోతి), జనవరి 6: మల్లవల్లి మెగా ఫుడ్‌పార్క్‌లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల అవసరాల కోసం కామన్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. రూ.80 కోట్ల వ్యయంతో ఇది ఏర్పాటుకానుంది. సీపీసీ ఏర్పాటుకు ఏపీఐఐసీ పిలిచిన టెండర్లలో పాలు పంచుకున్న మనీష్ ఫ్లోర్ మిల్స్ సంస్థ దీని నిర్మాణ, నిర్వహణ బాధ్యతలను దక్కించుకుంది. కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి హర్ శిమ్రత్‌కౌర్‌తో దీనికి శంకుస్థాపన చేయాలనుకున్నప్పటికీ ఆమె రాకపై స్పష్టత లేకపోవడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా శంకుస్థాపన కార్యక్రమం జరిపించాలని ఏపీఐఐసీ భావిస్తున్నట్టు సమాచారం. కామన్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) రాకతో మెగా ఫుడ్‌పార్కుకే కళ రాబోతోంది. మెగా ఫుడ్ పార్కులో కేంద్ర ప్రభుత్వ ఇండస్ట్రియల్ కారిడార్ పోర్షన్‌కు సంబంధించి ఇప్పటికే ఏపీఐఐసీ అధికారులు ఆన్‌లైన్‌లో ప్లాట్ల వివరాలు పెట్టారు. పలు సంస్థల నుంచి దరఖాస్తులు వచ్చాయి. ఆయా సంస్థలను పిలిచి ప్రతినిధి బృందాలతో చర్చలు జరపాల్సి ఉంది.

ఫుడ్ పార్క్‌కే తలమానికం..

సెంట్రల్ ప్రాసెసింగ్ సెంటర్ (సీపీసీ) అనేది మెగా ఫుడ్ పార్కుకే తలమానికం. మెగా ఫుడ్ పార్కులో వివిధ ఫుడ్ ప్రాసెసింగ్, ఆహార అనుబంధ పరిశ్రమలు వస్తాయి. ఈ పరిశ్రమలన్నింటికీ కామన్‌గా ఉండే అవసరాలు కొన్ని ఉంటాయి. వాటి కోసమని ఖరీదైన యంత్ర సామగ్రిని ఏర్పాటు చేయాల్సిన అవసరం లేదు. సీపీసీ సేవలను తీసుకుంటే సరిపోతుంది. దీనిలో జ్యూస్ ఎక్సకవేటర్లు ఉంటాయి. ఆహార ఉత్పత్తులను ప్యాకింగ్ చేసే యూనిట్, ఆహార ఉత్పత్తులను భద్రంగా ఉంచటానికి వేర్ హౌసింగ్, ఆహార ఉత్పత్తులను నిల్వ ఉంచటానికి కోల్డ్‌స్టోరేజ్, ఫ్యాక్టరీ షెడ్లు వంటివి ఉంటాయి. ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ ఇలాంటి వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలంటే కోట్లాది రూపాయల ఖర్చు అవుతుంది. అదేదో కామన్‌గా ఉపయోగించుకునే అవకాశం ఉంటే ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. మనీష్ ఫ్లోర్ మిల్స్ వారు దీనిని నిర్మించటంతో పాటు మూడు సంవత్సరాల పాటు దీని నిర్వహణ కూడా చేపడతారు. ఈ సంస్థద్వారా సేవలు పొందాలనుకునే యూనిట్ల నుంచి స్వల్పంగా యూజర్ చార్జీలను ఈ సంస్థ వసూలు చేస్తుంది.

వైభవోపేతం.. గాయత్రీ యజ్ఞం

● చినకాకానిలో అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం ప్రారంభం
● తరలివచ్చిన భక్తులు ● ఆశీర్వచనాలు అందుకున్న మంత్రి ప్రత్తిపాటి



మంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు తిలకం దిద్దుతున్న బ్రిజ్‌మోహన్‌గౌర్

మంగళగిరి రూరల్, జనవరి 6: మంగళగిరి మండలం చినకాకాని ఎన్ఆర్ఐ వైద్య కళాశాల ప్రాంగణంలో శనివారం అశ్వమేధ గాయత్రీ మహాయజ్ఞం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. యాగంలో ప్రధాన ఘట్టమైన దేవపూజ ఉదయం 7.30 గంటలకు ఆరంభమైంది. యజ్ఞశాలకు దేశ విదేశాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. మహిళా భక్తులు తీసుకొచ్చిన 11 వేల మంగళ కలశాలను యాగశాల ప్రాంగణంలోని 502 యజ్ఞ కుండాల చుట్టూ ప్రతిష్టించి ప్రత్యేకంగా కలశారాధన నిర్వహించారు. 1926 నుంచి తేజోమయంగా ప్రజ్వరిల్లుతున్న అఖండ జ్యోతి నుంచి ప్రత్యేక అగ్నిని యజ్ఞాచార్యులు తీసుకురాగా 502 యజ్ఞ కుండాలలో అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. యజ్ఞ ప్రధానాచార్యులు విశ్వగాయత్రీ పరివార్ ప్రధాన కార్యకర్తలు డాక్టర్ బ్రిజ్ మోహన్‌గౌర్, పండిట్ వీరేశ్వర్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా రుత్విక్కులందరు అన్ని యజ్ఞ కుండాల వద్ద అగ్ని ప్రతిష్ట నిర్వహించారు. ఒక్కో యజ్ఞ కుండలం వద్ద నాలుగు దంపతుల జంటల చొప్పున మొత్తం 502 కుండాల్లో ఒకసారి నాలుగున్నర వేలమంది కూర్చుని గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. సాయంత్రం పండిట్ వీరేశ్వర్ ఉపాధ్యాయుల ధార్మిక ప్రవచనం జరిగింది. గాయత్రీ యజ్ఞం విశిష్టత, నైతిక విలువలు, ఇతర ధార్మిక విషయాలపై వారు తమ ప్రవచనాలను అందించారు. భక్తి సంగీత విభావరి కొనసాగింది. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మహాయజ్ఞశాలకు విచ్చేసి యజ్ఞ ప్రధానాచార్యుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మంగళగిరి మునిసిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, ఆకుల ఉమామహేశ్వరరావు, మన్నెం రమేష్, గోవాడ రవి తదితరులు మంత్రి వెంట ఉన్నారు. మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి యజ్ఞశాలకు విచ్చేసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అఖిల విశ్వగాయత్రీ పరివార్ దక్షిణ ప్రాంత ప్రతినిధి అశ్వనీ సుబ్బారావు, మంగళగిరి గాయత్రీ ట్రస్ట్ అధ్యక్షులు భోజనపల్లి ప్రసాద్, సీతారామశర్మ (బహదూర్), పేర్ల వెంకటేశ్వరరావు తదితరులు హాజరయ్యారు.



ప్రత్యేక జ్యోతులను తీసుకు వస్తున్న విదేశీ భక్తులు



ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్సీ రామకృష్ణ, మన్నవ

టీడీపీ, బీజేపీ దొందూ దొందే..

● పోలవరం ప్రాజెక్టు త్వరితగతిన పూర్తి చేయాలి ● రఘువీరా డిమాండ్



మాట్లాడుతున్న పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి

గన్నవరం జనవరి 6 : పోలవరం నిర్మాణంలో టీడీపీ, బీజేపీలు పేరుగొప్ప కోసం కొట్టుకుంటున్నాయని ఏపీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరారెడ్డి ఆరోపించారు. ధవళేశ్వరం నుంచి పోలవరం వరకు పాదయాత్రకు వెళుతున్న ఆయనకు శనివారం గన్నవరంలో పార్టీ నేతలు స్వాగతం పలికారు. పట్టణంలోని తీన్‌మూర్తి చౌక్‌లో నెహ్రూ, ఇందిర, రాజీవ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రఘువీరా మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ప్రాజెక్టును వీళ్ళేదో ఉద్ధరించినట్టుగా చెప్పుకోవటం విడ్డూరంగా ఉందన్నారు. పోలవరాన్ని కేంద్ర నిధులతోనే పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7నుంచి 10వతేదీ వరకూ పాదయాత్ర చేపడుతున్నట్టు పేర్కొన్నారు. రూ.16వేలకోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్టును నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తే ఇప్పుడు దానిని రూ.58వేల కోట్లకు పెంచారన్నారు. పోలవరం నిర్మాణానికి కాంగ్రెస్ సహకరిస్తుందని తెలిపారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సుంకర పద్మ, అధ్యక్షుడు ధనేకుల మురళీమోహన్, పీసీసీ అధికార ప్రతినిధి వింత సంజీవరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కన్వీనర్, కొమ్మినేని మల్లిఖార్జునరావు, నర్రా సులోచన రాణి, ప్రదీప్, రవికుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కథానిక వైతాళికుడు డాక్టర్ వేదగిరి

● సాహితీవేత్త జి.నరసింహామూర్తి

గుంటూరు(సాంస్కృతికం), జనవరి 6 : తెలుగు సాహితీ రంగంలో కథానిక వైతాళికుడు డాక్టర్ వేదగిరి రాంబాబు అని ప్రముఖ సాహితీవేత్త జి.నరసింహామూర్తి అన్నారు. గుంటూరు వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అజోవిభో కందాళం ఫౌండేషన్, సంస్కృతి సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఫౌండేషన్ రజతోత్సవాల సందర్భంగా శనివారం కథా రచయిత వేదగిరి రాంబాబు సత్కార సభ జరిగింది. సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కేబీ లక్ష్మి అధ్యక్షత వహించారు. డాక్టర్ వేదగిరి రాంబాబు పక్షాన పురస్కారం అందుకున్న నరసింహామూర్తి మాట్లాడుతూ రాంబాబు అగ్రశ్రేణి పరిశోధనాత్మక కథా రచయిత అన్నారు. సభలో సాహితీవేత్తలు డాక్టర్ తాడికొండ కె.శివకుమార్ శర్మ, సింగమనేని నారాయణ, కలగా శ్రీరామ్, ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, డాక్టర్ కందాళం రామానుజాచారి, సంస్కృతి వ్యవస్థాపకులు సగ్రాజు బాలచందర్, అధ్యక్షులు పిన్నమనేని మృత్యుంజయ రావు పాల్గొని డాక్టర్ వేదగిరి రాంబాబు తరపున వి.నరసింహామూర్తిని విశిష్ట సాహితీ మూర్తి జీవితకాల సాధన పురస్కారంతో ఘనంగా సత్కరించారు. రంగస్థల నటుడు కాళహస్తీరరావును రంగస్థల సేవా మూర్తి జీవిత కాల సాధన పురస్కారంతో సత్కరించారు. ఉదయం జరిగిన డాక్టర్ వేదగిరి రాంబాబు సాహిత్య కృషి, సమాలోచన సదస్సులో పలువురు వక్తలు పాల్గొన్న ఆయన సాహితీ కృషిని కొనియాడారు. సమావేశానికి సాహితీవేత్త సుధామ అధ్యక్షత వహించారు. వక్తగా పాల్గొన్న తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ సామల రమేష్‌బాబు మాట్లాడుతూ వేదగిరి బాలల సాహిత్యం కోసం ఎంతో కృషి చేశారన్నారు. సాహితీవేత్త సింగమనేని నారాయణ మాట్లాడుతూ రాంబాబు కథా సాహిత్య సేవ అత్యంత ప్రశంసనీయమన్నారు. సాహితీవేత్తలు శివప్రసాద్, శారదా అశోకవర్థన్, కాటూరి రవీంద్ర త్రివిక్రమ్, ఎస్‌వీఎస్ లక్ష్మీనారాయణ, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడికొండ కె శివకుమార్ శర్మ రచించిన అదృశ్య హస్తపు అస్పృశ్య స్పర్శ నవల, స్వల్పజ్ఞులు కథల సంపుటిని, సాహితీవేత్త మధురాంతకం నరేంద్ర, ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని సంస్కృతి వ్యవస్థాపకులు సగ్రాజు బాలచందర్ పర్యవేక్షించారు.





పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మధురాంతకం నరేంద్ర, ఆచార్య అప్పాజోస్యుల తదితరులు, ధారాపాలెం మెజార్టీ నాటికలోని సన్నివేశం

సందేశాత్మకంగా నాటికలు

తొలుత అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి మధుపర్కాలు నాటికను ప్రదర్శించారు. రావూరి వెంకట సత్యనారాయణ మూల కథకు వల్లూరి శివప్రసాద్ నాటకీకరణ చేయగా గంగోత్రి సాయి దర్శకత్వం వహించారు. రెండో ప్రదర్శనగా రసధ్వని గ్రామీణ సాంస్కృతిక సేవా సమితి పొగిరి వారు ధారాపాలెం మెజార్టీ నాటికను ప్రదర్శించారు. డాక్టర్ చింతికింది శ్రీనివాసరావు మూలకథ, నాటకీకరణ చేయగా కేకేఎల్ స్వామి దర్శకత్వం వహించారు. మూడో ప్రదర్శనగా తెలుగు కళాసమితి విశాఖపట్నం వారు కుక్కపిల్ల నాటికను ప్రదర్శించారు. భారతుల రామకృష్ణ మూలకథ, నాటకీకరణ చేయగా జె.సుబ్రహ్మణ్య సతీష్ దర్శకత్వం వహించారు. నాలుగో ప్రదర్శనగా గంగోత్రి పెదకాకాని వారి పచ్చ చంద్రుడు నాటికను ప్రదర్శించారు. జీవీ కృష్ణారావు మూల కథకు డాక్టర్ బి.శ్రీనివాస్ నాటకీకరణ చేయగా నాయుడు గోపి దర్శకత్వం వహించారు. కార్యక్రమానికి దాసరి చంద్రశేఖర్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

సమష్టి సహకారంతో రాష్ట్రాభివృద్ధి

● అన్యాయంగా విడగొట్టిన రాష్ట్రాన్ని బాగు చేసుకోవాలి ● ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్





పరకాలను సత్కరిస్తున్న వీవీ కృష్ణారావు తదితరులు, కార్యక్రమంలో చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శన

విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : అవసరం లేకుండానే రాష్ట్రాన్ని అన్యాయంగా అశాస్త్రీయంగా.. అప్రజాస్వామికంగా విడగొట్టారని.. అటువంటి రాష్ట్ర అభివృద్ధికి యజ్ఞం చేస్తున్న సీఎం చంద్రబాబునాయుడుకు అందరూ సహకరించాలని ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ అన్నారు. సమతా పార్టీ జాతీయ మాజీ అధ్యక్షుడి ఆధ్వర్యంలో అన్ని రంగాల ప్రముఖులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహిస్తున్న ఆత్మీయ కలియక శనివారం సిద్దార్థ ఆడిటోరియంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన కేక్ కట్‌చేసి, ప్రసంగించారు. ఈ సందర్భంగా పరకాల మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉంచేందుకు తోడ్పాటునివ్వాలన్నారు. రాజకీయ ద్రోణాచార్యుడు వీవీ కృష్ణారావు ఇటువంటి ఆత్మీయ కలియకలను నిర్వహిస్తూ అందరిని సంఘటిత పరచడం విశేషమన్నారు. వీవీ కృష్ణారావు సభకు అధ్యక్షత వహిస్తూ విద్య, వైద్య, సహకార రంగాలు, గ్రామీణాభివృద్ధి వంటివి ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ఈ అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకునేందుకు సమగ్ర కార్యక్రమాన్ని త్వరలోనే రూపొందిస్తామని తెలిపారు. భవిష్యత్ కార్యక్రమాల నిర్వహణ కోసం 52మందితో ఒక కమిటీని వేశామని, దీనికి హైకోర్టు న్యాయవాది రవితేజ కన్వీనర్‌గా, దామోదర్ కార్యదర్శిగా వ్యవహరిస్తారని చెప్పారు. మాజీమంత్రి జేఆర్ పుష్పరాజ్ జ్యోతి వెలిగించారు. కె.సుబ్బరాజు, తూమాటి ప్రేమ్‌నాథ్, వేమూరి బసవకుటుంబరావు, సాయిప్రసాద్, రఫీ, సదాశివరెడ్డి, హరినాథ్, భార్గవశ్రీ, కాట్రగడ్డబాబు, బాపిరాజు, దేవినేని అవినాష్, హేమలతా రెడ్డి, రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన గంగిరెద్దుల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బాలల నృత్యాలు అలరించాయి.

బోధనాసుపత్రుల్లో సదుపాయాలకు రూ.167 కోట్లు

అమరావతి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని 15 బోధనాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం రూ.167.70 కోట్లు మంజూరు చేస్తూ ఆరోగ్యశాఖ కార్యదర్శి పూనం మాలకొండయ్య శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులకు నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఆఫ్ హాస్పిటల్స్ (ఎన్ఏబీహెచ్) గుర్తింపు తీసుకురావాలని ఆరోగ్యశాఖ తీవ్ర ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థతో ఒప్పందం చేసుకున్న ఆరోగ్యశాఖ, ఎన్ఏబీహెచ్ గుర్తింపుకు అవసరమైన సలహాలు, సూచనలను వారి వద్ద నుంచి స్వీకరిస్తోంది. ముందుగా 15 ఆసుపత్రుల్లో ఏయే సదుపాయాలు అవసరమో గుర్తించిన కౌన్సిల్ ప్రతినిధులు ఆరోగ్యశాఖకు నివేదిక ద్వారా అందించారు. ఈ ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు కూడా ఆమోదం తెలిపారు. అయితే ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడంతో ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీ నుంచి రూ.167 కోట్లు స్వీకరిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. వర్సిటీ రిజిస్ట్రార్ విడతల వారీగా ఈ నిధులను విడుదల చేయనున్నారు.

100 మందికి ప్రథమ మహిళ అవార్డులు

అమరావతి, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): వివిధ రంగాల్లో కీర్తి ప్రతిష్ఠలు సాధించిన మహిళలను ప్రథమ మహిళ అవార్డుతో సత్కరించాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించింది. కార్పెంటర్, ట్రక్ డ్రైవర్, మెకానిక్, టెక్నీషియన్, క్రికెటర్, ఫీల్డ్ ఆఫీసర్, శాటిలైట్ సైంటిస్టు.. ఇలా ఆయా రంగాల్లో ఘన కీర్తి సాధించిన మహిళలకు ఈ పురస్కారాన్ని అందిస్తారు. ఒలింపిక్ పతకం సాధించిన తొలి మహిళ కరణం మల్లేశ్వరి, తొలి మహిళా ట్రైన్ డ్రైవర్ సురేఖా యాదవ్ ఇలా 100 మందికి ఈ అవార్డులను ప్రకటించనున్నారు. అవార్డుల ఎంపిక కోసం కేంద్ర మహిళాశిశు సంక్షేమశాఖ మంత్రి మేనకాగాంధీతో పాటు ఆ శాఖ కార్యదర్శి, మాజీ కార్యదర్శి, గనుల శాఖ కార్యదర్శి, సమాచారశాఖ అదనపు కార్యదర్శిలతో కమిటీని నియమిస్తూ కేంద్ర మహిళా శిశు సంక్షేమశాఖ ఆదేశాలిచ్చింది.

రాజధాని వార్తలు

నిర్మాణాల్లో అలసత్వం తగదు

● ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీ పార్థసారథి



నిర్మాణాలను పరిశీలిస్తున్న లక్ష్మీ పార్థసారథి

అమరావతి(ఆంధ్రజ్యోతి), జనవరి 6: రాజధానిలో నిర్మాణంలో ఉన్న వివిధ రహదారుల పనులను చేపట్టడంలో అలసత్వం ప్రదర్శిస్తున్న అధికారులు, కాంట్రాక్ట్ కంపెనీలపై ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీ పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్దేశించిన గడువుల్లోగా అమరావతి రోడ్లను పూర్తి చేయకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రాజధాని ప్రాంతంలో ప్యాకేజీ-3లో భాగమైన ఎన్-4, ఎన్-14లతోపాటు ప్యాకేజీ నెంబర్ 12లోని ఈ-7, ఈ-9, ఈ-11 రహదారులను శనివారం పరిశీలించారు. ఈ రోడ్ల నిర్మాణంలో పురోగతి నిర్దేశించిన స్థాయిలో లేకపోవడాన్ని గమనించిన ఆమె బాధ్యులపై అసహనం ప్రకటించారు. బోరుపాలెం, శాఖమూరు, కృష్ణాయపాలెం గ్రామాల్లో రహదారుల నిర్మాణంలో భాగంగా జరుగుతున్న వంతెనల పనులు ముందుకు సాగకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతో కీలకమైన ఈ పనులను నత్తనడకన సాగించడం తగదని, ఎన్-4 లోని వంతెనను వెంటనే నిర్మించాలని గుత్తేదారు సిబ్బందికి కచ్చితమైన ఆదేశాలిచ్చారు. వచ్చే వారంలో మరోసారి ఈ రహదారులను పరిశీలిస్తానని, అప్పటికీ పనుల్లో ఆశించిన పురోగతి కనిపించకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కనకదుర్గమ్మ వారధి కూడలిలో బుద్ధచక్ర..

పర్యటనలో భాగంగా లక్ష్మీపార్థసారథి విజయవాడలోని కనకదుర్గమ్మ వారధి కూడలిలో ఏడీసీ ఆధ్వర్యంలో బుద్ధ చక్రను ఏర్పాటు చేయనున్న ప్రదేశాన్ని కూడా పరిశీలించారు. బుద్ధచక్ర స్థాపనకు అధికారులు సుమారు వెయ్యి చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఇక్కడ జరుపుతున్న ల్యాండ్ స్కేప్‌ను చూశారు. ఈ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఇది పూర్తయితే రాజధాని ముఖద్వారానికి చక్కటి ఆకర్షణ వస్తుందన్నారు. పర్యటనలో ఏడీసీ ఈడీ జి.రత్నకుమార్, సీఈ టి.మోజెస్‌కుమార్, ఎస్.ఇ. ఎం.వి.సూర్యనారాయణ, డీఈ ఎలంగోవన్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్‌లో వాటా దళిత, బహుజనుల హక్కు

దళిత మానవ హక్కుల ప్రచారకర్త జాతీయ కన్వీనర్ పాల్ దివాకర్

గుంటూరు, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో దళిత, గిరిజనులకు కేటాయిస్తున్న వాటాని హక్కుగా అమలుపరచాలని దళిత మానవ హక్కుల ప్రచారకర్త జాతీయ కన్వీనర్ పాల్‌దివాకర్ డిమాండ్ చేశారు. శనివారం బ్రాడీపేటలోని మహిమగార్డెన్స్‌లో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ - దళిత బహుజనుల అభివృద్ధిపై రాష్ట్రస్థాయి రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దివాకర్ ప్రసంగిస్తూ సరైన ప్రణాళికలు లేకపోవడంతో నిధులు ఖర్చు కాకుండా మురిగి పోతున్నా యన్నారు.

ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ గత ప్రభుత్వాల హయాంలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులను దారి మళ్లించే వారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధపెట్టి సబ్‌ప్లాన్ పక్కాగా అమలు జరిగేలా చర్యలు తీసుకొంటున్నారని చెప్పారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్, ప్రజాపర్యవేక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ బోస్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ వృత్తిదారులు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బాలు, రైతు స్వరాజ్య వేదిక రాష్ట్ర కన్వీనర్ భానుజ, డీబీ ఎస్‌యూ కార్యదర్శి చిట్టిబాబు, దళిత బడ్జెట్ వాచ్ ప్రతినిధులు సింగవరపు జ్యోతి, దార్ల కోటేశ్వరరావు, జామి రమా దేవి, వేల్పుల జ్యోతి, మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు మురికిపూడి దేవపాల్, అజయ్(పశ్చిమ గోదావరి), రాజేశ్వరరావు(ప్రకాశం), రాజగోపాల్ (అనంతపురం) పాల్గొన్నారు.





సమావేశంలో ప్రసంగిస్తున్న పాల్ దివాకర్, మాణిక్య వరప్రసాద్

పుస్తక మహోత్సవంలో నేడు


సివి సాహిత్యవేదికపై
- 3 నుంచి 5.45 వరకు నవల - విమర్శ
- 6 నుంచి 7 వరకు దేవీ ప్రసాద్ ఛటోపాధ్యాయ శతజయంతి సభ
- 7 నుంచి 8 వరకు ప్రజాశక్తి పుస్తకాల ఆవిష్కరణలు
- 8 నుంచి 9 వరకు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ పుస్తకాల ఆవిష్కరణ

అబ్దుల్ కలాం ప్రతిభా వేదికపై
- సాయంత్రం 6 గంటలు నన్ను ప్రభావితం చేసిన పుస్తకంపై ప్రముఖుల ప్రసంగాలు

మాకొద్దీ నల్లదొరతనం

ఈ పుస్తకాన్ని కుసుమ ధర్మన్న రచించాడు. కుల వ్యవస్థ దాష్టికాన్ని తన రచనలు, క్రియాశీల ఉద్యమాల ద్వారా ఎలుగెత్తి చాటాడు. నేడు దేశంలో దళితులపై జరుగుతున్న దాడులను పరిశీలిస్తే కుసుమ ధర్మన్న రచనలు ఈ నాటికీ ఎంత ప్రాముఖ్యత కలిగి వున్నాయో అర్థమవుతోంది. గత పాతికేళ్లలో సరళీకృత ఆర్థిక విధానాలు వచ్చాక సంపద పెరిగింది. అభివృద్ధి జరిగింది. కాని ఆ ఫలాలు కొద్ది మందికే అందుతున్నాయని అంబానీలు, ఆదానీలు కోట్లకు పడగలెత్తుతుంటే సామాన్యుల దుస్థితి పాతాళంలోకి పోతోందని పుస్తకంలో ప్రధాన సారాంశం.





రైతు నేస్తం పుస్తకం

రైతు నేస్తం పబ్లికేషన్స్‌కు పాఠకుల నుంచి ఆదరణ అనుకున్నంత కనిపించక పోయినా ప్రకృతి వ్యవసాయం వల్ల కలిగే లాభాలు, రైతు నేస్తం యాప్‌ను ఆండ్రాయిడ్ ఫోన్‌లో ఎలా డౌన్‌లోడ్ చేసుకోవాలి అనే విషయాలు మాత్రం స్పష్టంగా వివరిస్తున్నారు. ఈ పబ్లికేషన్స్‌లో వ్యవసాయ, వాటి అనుబంధ రైతులు, ప్రకృతి వ్యవసాయం, గో సంజీవిని, చిరుధాన్యాల వంటకాలు, పశు పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపల పెంపకం వంటి వాటిని గురించి ఇంటి వద్ద నుంచే స్వయంగా ఆచరించడానికి యాప్ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.



మనసులో మాట

తెలుగు కథలకు ఆదరణ తగ్గలేదు

» అంబటి సీతారామయ్య, మేనేజర్, తెలుగు ట్రస్టు



తెలుగు కథల పుస్తకాలకు ఇప్పటికీ ఆదరణ ఉంది. పుస్తక మహోత్సవానికి వచ్చి పాఠకులు కొంటున్న పుస్తకాలే దీనికి నిదర్శనం. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరి ఆలోచనలు, అభిరుచులకు అనుగుణంగా ప్రచురించిన పుస్తకాలను మా ట్రస్టు స్టాల్స్‌లో పెట్టి విక్రయిస్తున్నాం.

అభ్యుదయ సాహిత్యం పట్ల అభిరుచి

» లక్ష్మయ్య, ప్రజాశక్తి బుక్‌హౌస్ జనరల్ మేనేజర్



తెలుగులో అభ్యుదయ సాహత్యం పట్ల పాఠకుల్లో అభిరుచి వుంది. వారి ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పుస్తకాలు తీసుకురావడంలో ప్రజాశక్తి బుక్ హౌస్ ఎప్పుడూ ముందుంటుంది. మూఢ నమ్మకాలను ప్రోత్సహించే విధంగా ఎప్పుడూ పుస్తకాలు తీసుకురాం. తెలుగులో అభ్యుదయ సాహిత్యంపై దాదాపు 150 టైటిల్స్ ప్రచురించాం. అన్నింటికీ ఒకేరకమైన ఆదరణ కనపడుతోంది పాఠకుల్లో. ప్రేమ, పెట్టుబడి టైటిల్‌తో ఇంగ్లీషులో అచ్చు వేసిన పుస్తకం అమెరికాలో సుమారు లక్షకు పైగా కాపీలు అమ్మకాలు జరిగాయి. తెలుగులో 2000 కాపీలు ముద్రించి విక్రయాలు చేయడం జరిగింది.

శ్రవణ సంచికలకు ప్రాధాన్యత

» కొండూరు తులసీదాస్, డిజిటల్ పబ్లికేషన్స్



శాస్త్ర సమాచార సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యంగా శ్రవణ రంగంలో గణనీయమైన అభివృద్ధి చెందుతోంది. అదే సమయంలో సాహిత్యాభిలాషులు వారికిష్టమైన ఆయా గ్రంథాలను శ్రవణ రూపంలో ఆలకించడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. దీంతో కావ్యాలు, కథారూపాలు, ప్రసిద్ధ నవలలు, హాస్య రచన ప్రధానమైన కథలు, వ్యాసాలు, సంగీత కార్యక్రమాలు వినడానికి డిజిటల్ పబ్లికేషన్స్ వారు అందుబాటులోకి తెచ్చారు. దాదాపు 300 గంటల నిడివితో అందుబాటులో వున్న 80 శ్రవణ సంచికలను మొబైల్ యాప్ ద్వారా ప్రపంచంలోని మారుమూల దేశాలు, చిన్న, చిన్న పట్టణాల్లో నివసించే 90,000 మంది తెలుగు వారు విని ఆనందిస్తున్నారు.

పురాణాలు, ఇతిహాసాలకు తగ్గిన ప్రాముఖ్యత

» శ్రీనివాసరావు, పబ్లిషర్, నిహిల్ పబ్లికేషన్స్



గతంలో పురాణాలు, ఇతిహాసాలకు ఎంతో ప్రాముఖ్యత వుండేది. కాలక్రమేణా కొంత తగ్గినా మళ్లీ మారుతున్న అభిరుచులకు అనుగుణంగా ఆధ్యాత్మిక చింతన జనంలో పెరుగుతున్న కొద్దీ పురాణాలు, ఇతిహాసాలు, భగవద్గీత, రామాయణం చదవడం మొదలు పెట్టారు. ఇది ఇప్పటి సమాజానికి అవసరం. మా వద్ద జ్యోతిష్యం, ఆయుర్వేదం, వాస్తు, చలం, రంగనాయకమ్మ సాహిత్యం, యండమూరి, యద్దనపూడి, బీవీ పట్టాభిరామ్, సైకాలజీకి సంబంధించిన రాబిన్ శర్మ పుస్తకాలకు విశేష ఆదరణ కనపడుతోంది. సీఎల్ వెంకట్రావు, కంఠమనేని రాధాకృష్ణలు రచించిన పుస్తకాలు విక్రయిస్తున్నాం. 5000 రకాల పుస్తకాలు తెలుగు, ఇంగ్లీషులో అందుబాటులోకి వచ్చాయి.

పెరిగిన సందర్శకులు

● అధ్యాపకులు, విద్యార్థులు, యువకుల సందడే ఎక్కువ ● వెరైటీ పుస్తకాలు కోరుకుంటున్న పాఠకులు



నగరంలో గత ఐదు రోజులుగా జరుగుతున్న పుస్తక ప్రదర్శనలో శనివారం సందర్శకుల తాకిడి అధికంగా కనిపించింది. గత రెండు రోజులతో పోలిస్తే 15 వేల నుంచి 18 వేల మంది సందర్శకులు వచ్చినట్టు అంచనా. వివిధ కళాశాలలు, పాఠశాలల నుంచి విద్యార్థులు, అధ్యాపకులు ఎక్కువగా వచ్చారు. సాయంత్రం 4 గంటల నుంచి సందర్శకులు తక్కువగా ఉన్నప్పటికీ రాత్రి 7 గంటల నుంచి తాకిడి పెరిగింది. శనివారం నిర్వహించిన నవ్వుల పందిరి వేదిక వద్ద అధిక సంఖ్యలో ప్రేక్షకులు కనిపించారు. తెలుగు అకాడమీ, ఎమెస్కో పబ్లికేషన్స్, విశాలాంధ్ర, పల్లవి, ఆధ్యాత్మిక ప్రచురణలు వున్న స్టాల్స్ వద్ద సందర్శకులు ఎక్కువగా కనిపించారు. భక్తి గీతాలు, ఆధ్యాత్మిక, సాయి పుస్తకాలు, ఏరోజు ఏ మంత్రం జపించాలి? ఏ శ్లోకం పఠిస్తే మంచిది వంటి పుస్తకాలకు క్రేజ్ కనిపించింది. విద్యార్థులు తెలుగు అకాడమీ బుక్ స్టాల్ వద్ద హిస్టరీ, వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలు కొనుగోలు చేశారు. ఇంజనీరింగ్, కంప్యూటర్ విద్యకు ఉపయోగపడే సీడీలను టెక్ విద్యార్థులు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపడంతో ఆయా స్టాళ్ల వద్ద సందడి వాతావరణం నెలకొంది. మొత్తంగా రెండు రోజుల కంటే సందర్శకుల సందడి ఎక్కువగానే వుంది.

- ఆంధ్రజ్యోతి, విజయవాడ









సహజత్వానికి దగ్గరగా 'ముసిబాస'



ముసిబాస పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్సీ శర్మ తదితరులు

గవర్నర్‌పేట, జనవరి 6 : ముసిబాస (దీర్ఘకవిత) పుస్తకం సహజత్వానికి దగ్గరగా ఉందని మాజీ శాసనమండలి సభ్యుడు ఎంవీఎస్ శర్మ అన్నారు. 29వ పుస్తక మహోత్సవం ప్రాంగణంలోని అబ్దుల్ కలాం ప్రతిభా వేదికపై శనివారం రాత్రి డాక్టర్ జి.వి.రత్నాకర్ రచించిన ముసిబాస (దీర్ఘకవిత) పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. సభకు కేవీపీఎస్ నాయకుడు ఏ.మాల్యాద్రి అధ్యక్షత వహించారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం శర్మ మాట్లాడుతూ ఈ పుస్తకాన్ని చదివితే మట్టివాసనలోని కమ్మదనం లభిస్తుందన్నారు. సమాజ మార్పుకు ఉద్యమాలు ముందుకు లాగుతాయని, సమాజమనే చెరువు నుంచి బయటకు వచ్చిన పుస్తకంగా ముసిబాస నిలుస్తుందని అన్నారు. మూసీ నది పరిసర గ్రామాల్లో సాగిన సామాజిక ఉద్యమాల నేపథ్యంలో సాగిన కథాంశమే కవితల రూపంలో వెలువడిందన్నారు. ప్రకాశం జిల్లా పెరిదేపి గ్రామంలోని నాటి సామాజిక పరిస్థితుల నేపథ్యంలో కవితలు సాగాయన్నారు. పుస్తకాన్ని విశ్లేషించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అధ్యాపకురాలు చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ సులభమైన మాటలే కవిత్వంలో కనిపిస్తున్నాయన్నారు. ఇది ఒక బయోగ్రఫీలా, నవలలా ఉందన్నారు. ముసిబాస కవిత్వమైనా పాత్రలు ఉన్నాయన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా దళితవాడల్ని ప్రేరణ చేసిన పుస్తకమన్నారు. ఏటి ఒడ్డున ఉండే గ్రామాలు, వాటి స్థితిగతుల్ని చక్కగా కవి వర్ణించారని అన్నారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ దళిత వర్గాలను విడగొట్టే కొత్త పద్ధతులు పాలకులు అవలంభిస్తున్నారని, దళిత ఉద్యమాల్లో ఉండే రచయితలు వీటిని పూర్తిగా అవగాహన చేసుకుని దళితుల మధ్య ఐక్యత సాధించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పుస్తక రచయిత డాక్టర్ జి.వి. రత్నాకర్, వరప్రసాద్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వారసత్వ సంపద పుస్తకాలే

» ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు



స్టాల్ ప్రారంభిస్తున్న చాగంటి కోటేశ్వరరావు



పుస్తకాలు ఆవిష్కరిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి

విజయవాడ కల్చరల్, జనవరి 6: వారసులకు ఇవ్వవలసిన సంపద పుస్తకాలేనని, పుస్తకాలు చదవటం మొదలుపెట్టి వారసత్వానికి ఈ సంప్రదాయాన్ని అందిస్తే గొప్ప వంశాన్ని నిలబెట్టవచ్చునని ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. స్వరాజ్యమైదానంలో ఏర్పాటుచేసిన పుస్తక ప్రదర్శనలో సీవీ సాహిత్య వేదికపై రెండో సదస్సుగా ఎమ్మెస్కో రూపొందించిన చాగంటి ప్రసంగాల పుస్తకాలు, లలితా సహస్రనామం, మహేశ్వరవైభవం, పంచనదుల ప్రాశస్త్యం, రమణ మహర్షి తత్వం, రామాయణ ధర్మం పుస్తకాలను హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి, ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌లు ఆవిష్కరించారు. మంచి పుస్తకాలు కానుకగా ఇచ్చి పిల్లలను గొప్ప సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. జీవితంలో ఎదురయ్యే తీవ్రతలను పుస్తకాలు చదవటం వలన వాటిని ఎదిరించి నిలదొక్కుకోగలరని అన్నారు. మహానుభావుల జీవిత చరిత్రలను పుస్తకాల ద్వారా తెలుసుకొని గొప్ప స్ఫూర్తిని పొందాలన్నారు. జాషువా, అబ్దుల్ కలాం, అంబేద్కర్, నెల్సన్ మండేలా, అడవి బాపిరాజు, కంచి పరమాచార్య, కొండా వెంకటప్పయ్య, ఘంటసాల వంటి వ్యక్తులను ఉదహరిస్తూ వారి జీవితాలకు సంబంధించిన విషయాలను తెలియజేశారు. ప్రతి కళాశాలలో ప్రతి వారం ఒక పుస్తక పరిచయం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తద్వారా విద్యార్థుల శైలిలో మంచి మార్పు కనిపిస్తుందన్నారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు జాతిని తన ప్రవచనాలతో ఎంతో ప్రభావితం చేశారన్నారు. ఆయన ప్రవచనాలు సన్మార్గాన్ని చూపించే దీపాలన్నారు. ఫలాపేక్ష రహితంగా ఆయన ప్రవచనాలు చేయటం అభినందనీయమన్నారు. హైకోర్టు న్యాయమూర్తి విజయలక్ష్మి మాట్లాడుతూ తాను ధర్మాన్ని పాటిస్తూ ప్రజలకు ధర్మమైన విషయాలను బోధించటం చాగంటికే చెల్లిందన్నారు. ఎమ్మెస్కో, శివకామేశ్వరి బుక్‌స్టాల్స్‌తో పాటు పిల్లల పుస్తకాల మరో స్టాల్‌ను ఆయన సందర్శించి నిర్వహకులను అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెస్కో విజయకుమార్ పాల్గొన్నారు.

తీవ్ర ఒత్తిడే ఆత్మహత్యలకు కారణం



సదస్సులో ప్రసంగిస్తున్న విద్యావేత్తలు

గవర్నర్‌పేట, జనవరి 6 : చదువు నేర్పుతున్న విద్యాలయాల ప్రాంగణాలు, ఇంటిలో తల్లిదండ్రులు పెట్టే ఒత్తిడిలే విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమవుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. ఒత్తిడిలేని చదువులు తీసుకురావాల్సిన అవసరం ప్రభుత్వం, సమాజంపై ఉందని వివరించారు. పుస్తక మహోత్సవం ప్రాంగణంలోని అబ్దుల్ కలాం ప్రతిభ వేదికపై శనివారం రాత్రి విద్యార్థుల ఆత్మహత్యలపై సదస్సు జరిగింది. కీలకోపన్యాసం చేసిన శాసనమండలి సభ్యుడు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యావిధానంలో వచ్చిన పోటీతత్వం వల్ల ఇటీవల కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు బాగా పెరిగాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల్లో అధిక మార్కుల ఆశ, పాఠశాలలు, కళాశాలల మధ్య ర్యాంకుల పోటీ కారణంగా విద్యార్థులు డిప్రెషన్‌కు గురౌతున్నారని అన్నారు. ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్య పూర్తిగా కార్పోరేటీకరించబడిందని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల గణాంకాలు పరిశీలిస్తే విద్యపేరుతో జరుగుతున్న ప్రాణ నష్టం ఎక్కువగా ఉందన్నారు. ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటేనే వీటికీ ముగింపు లభిస్తుందని, కార్పోరేట్ సంస్థలపై ప్రభుత్వం నియంత్రణ విధించాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ ట్రస్ట్ ప్రతినిధి రహ్మానుద్దీన్, విద్యావేత్తలు సురేష్, శివరామ్ తదితరులు ప్రసంగించారు.

కథ చెపుతాను.. ఊ కొడతారా!


» పుస్తక మహోత్సవంలో కథల సందడి..



కథ చెపుతాను..ఊ కొడతారా..! అంటూ ప్రాంగణంలోని 84వ నంబర్ స్టాల్ సందర్శకులను తన వద్దకు రప్పించుకుంటోంది. డైరెక్టర్ ఆఫ్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌లోకి ప్రవేశించగానే మనకు ఓ కథల రేడియో కనిపిస్తుంది. ఇంతకూ ఈ రేడియో మనకు కథలు చెప్పదు. అది బొమ్మ మాత్రమే. అక్కడ ఉన్న రవిశంకర్ మనకు కోరుకున్న కథను ఆసక్తిగా వినిపిస్తారు. ప్రధానంగా 72 కథలకు సంబంధించిన డిస్‌ప్లేని ఇక్కడ ఏర్పాటు చేశారు. కథకూ వయసుకూ కూడా ఇక్కడ సంబంధం ఉంటుంది. ఏ వయస్సు వారికి ఏమి కథ చెప్పాలో రవిశంకర్‌కు బాగా తెలుసు. డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఈ స్టాల్‌ను ఏర్పాటు చేసింది. పూర్వం అమ్మలు, అమ్మమ్మలు, బామ్మలు పిల్లలకు కథలు వినిపిస్తూ ఉండేవారని, అది వారి మనో వికాసానికి దోహదపడేదని, ఈ పరుగుల ప్రపంచంలో వారికి కథలు చెప్పేవారు కరవైపోయారని రవిశంకర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కథలు చెప్పడం, వినడం ద్వారా పిల్లలు, వయస్సు మీరిన వారు, విద్యార్థుల్లో పఠనా శక్తి పెరుగుతుందంటున్నారు ఈయన. ఇక్కడ కథలు విని ఆనందించడానికి సందర్శకులు పెద్ద సంఖ్యలో స్టాల్ వద్దకు వస్తున్నారు.

డిస్కవరీ..

» ఆర్కియాలజీ తవ్వకాల విశేషాల సమాహారం






చరిత్ర అంటే ఆసక్తి ఉండని వారెవరుంటారు? అందులోనూ క్రీస్తు పూర్వం నాటి చరిత్ర అంటే ఎంతో ఉత్సుకతను రేపుతుంది. మనకు తెలియని నాగరికతల గురించి తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటుంది. ఇలాంటి వారి కోసమే ఈ 'డిస్కవరీ' పుస్తకం. ఆర్కియాలజీ తవ్వకాలలో బయల్పడిన నాగరికతల చరిత్ర ఈ డిస్కవరీ పుస్తకంలో నిక్షిప్తమై ఉంది. దాదాపు నాలుగు వందల పేజీలతో ఈ పుస్తకం ఉంది. ఆయిల్‌పెయింటింగ్ కలర్స్‌తో మంచి పేపర్ మీద ముద్రించటంతో ఫొటోలు ఎంతో ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఈజిప్ట్ నాగరికత విశేషాలు ఇందులో ఉన్నాయి. మమ్మీల గురించి, ఆ రోజుల్లో లభ్యమైన శిలాజాల గురించేకాక, నాటి పనిముట్లు, మతాచారాలకు సంబంధించిన చారిత్రక ఆనవాళ్ళు ఇందులో మనల్ని ఆకట్టుకుంటాయి.

కొలువుతీరిన బాలల పుస్తకాలు

» పుస్తక ప్రదర్శనలో జోరుగా అమ్మకాలు





పుస్తక మహోత్సవంలో కొన్ని వందల రకాల బాలల పుస్తకాలు కొలువు తీరాయి. పిల్లల్లో దాగి వున్న మేధో సంపత్తిని పెంపొందించడం, వారిలో పుస్తకాల పట్ల జిజ్ఞాస కలిగించడానికి కొత్తపల్లి.. పిల్లల పుస్తకాలు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయి. కొత్తపల్లి ప్రచురణలు స్టాల్ (నెంబరు 46, 47)లో వందకు పైగా పిల్లల మేధోశక్తికి ఉపయోగపడే ప్రచురణలున్నాయి. చందమామ మాస పత్రిక తరహాలోనే గత ఎనిమిది సంవత్సరాలుగా ఎన్నో పుస్తకాలు.. ప్రత్యేకించి పిల్లలే స్వయంగా రాసిన పుస్తకాలను మార్కెట్‌లో పరిచయం చేస్తున్నారు. వీటి ధర సైతం చాలా తక్కువగా ఉంది. మంచి అందమైన బొమ్మలతో చూడడానికి ముచ్చటగా ఉన్న కొత్తపల్లి పుస్తకాలు పుస్తక ప్రదర్శనలో అకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా సగంపైగా బొమ్మలు సైతం పిల్లలు వేసినవే ఉండడం ఇందులో ప్రత్యేకత. వీటిని కొనుగోలు చేయడానికి వివిధ పాఠశాలల నుంచి చిన్న పిల్లలు ఇక్కడకు వచ్చి వారి అభిరుచులకు అనుగుణంగా ఉన్న వాటిని చూసి కొనుగోలు చేస్తున్నారు.



WANTED



☞ **బంగారు అవకాశం. బ్యాంకు అనుబంధ సంస్థలో** పనిచేయుటకు VRS, రిటైర్డ్ బ్యాంకర్స్, గవర్నమెంట్ ఎంప్లాయిస్, టీచర్స్ కావలెను. వ : 35-65, జీతం+ఇన్సెంటివ్స్ సెల్ : **77803 13487**
AJB-830

☞ **ఉయ్యూరు విక్రం ఐటిఐలో ఫాకెల్టీగా** పనిచేయుటకు డిప్లమా, బి,టెక్ పూర్తయిన అభ్యర్థులు కావలెను. సంప్రదించండి. **సెల్ : 99487 23322**
AJB-432026

☞ **ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు** కార్‌డ్రైవర్ కావలెను. అనుభవం 5 సం. ఉండాలి. వెంటనే సంప్రదించండి. **సెల్ : 92478 91162, 92478 91161**
AJB-438186

☞ **కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. స్త్రీలు క్రొత్త వారికి** ప్రాధాన్యత ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇవ్వబడును. అర్హత : ఇంటర్ / డిగ్రీ / డిప్లమో, పాస్ / ఫెయిల్ **సెల్ : 98481 89218, 73866 08708**
AJB-442408

☞ **ప్రముఖ కార్పోరేట్ కంపెనీ నందు పనిచేయుటకు** హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం : 9,700/-, 9 గం. ESI, PF కలదు. సంప్ర. **సెల్ : 99593 84111**
AJB-438185

☞ **యువతీ, యువకులు డోరు టు డోరు** మార్కెటింగ్ చేయుటకు ట్రైనీస్ కావలెను. 10th Pass/Fail. జీతం+TA+DA - 8000 - 16,000 పైన. సెల్: **85559 72308**
AJB-442381

☞ **ఇంటర్‌నేషనల్ కం.లో ఫార్ట్ / ఫుల్ టైమ్** చేస్తూ రాయాల్టి ఇన్‌కం సంపాదించే అవకాశం. వ. 21+ Q : ఏదైనా డిగ్రీ రిటైర్డ్ పర్సన్స్, గృహిణులు ✆ **70321 47997**
AJB-2609

☞ **శ్రీ సాయి కృష్ణ జూ. కాలేజ్-ఉయ్యూరు** అన్ని సబ్జెక్ట్సుకు టీచింగ్ స్టాఫ్ కావలెను. జీతం : 10 వేలు నుండి 25 వేల వరకు ✆ **76610 39001, 70757 88855**
AJB-442196

☞ **ఉపాది కోసం ఎదురుచూస్తున్న యువతకు P/F** టైమ్ మంచి అదాయం సంపాదించే అవకాశం. Qly: డిగ్రీ ఆ పైన. గృహిణులు, ఉద్యోగస్తులు, Rtd. ఉద్యోగస్తులు. సెల్ : **73535 92426**
AJB-2563

➻ **Recruiting for International** & Domestic Calling Payscale 8k to 16K. Walk in from 9th Jan to 15th Jan 9:00-18:00hrs. Excellar Into Services, IT Park, Autonagar, Phycare Building, 1st Floor, Mangalagiri. Ph: 9515946581
AJG-448556

REAL ESTATE



➻ ఫ్రీ రిజిస్ట్రేషన్ చార్జీ ఆఫర్. 100 చ॥గ॥ 4లక్షలు మాత్రమే. పెనుగ్రంచిప్రోలు ఇళ్ళు, సినిమాహాళ్ళు, బ్యాంకులు దగ్గరలో హైవే కారిడార్ 5km, CRDA ఫార్మాసిటికి 7km. స్పాట్ రిజిస్ట్రేషన్ కలవు. సంప్ర॥ **96669 34276**
AJG-443199

➻ **భూమి మీద పెట్టుబడి మీ భవిష్యత్‌కి భరోసా** అమరావతిలో CRDA అప్రూవల్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు. మార్కెటింగ్ సిబ్బంది కావలెను. వై.వి.రావు. ఫోన్: 99089 85109
AJG-443083

PLOT FOR SALE

☞ సెంటు కేవలం **1,50,000** నుండి హనుమాన్‌జంక్షన్ తేలప్రోలు, గన్నవరం, మంగళగిరి, కంచికచర్ల తదితర ప్రాంతాలలో ఓపెన్ ప్లాట్లు కలవు. వివరాలకు సంప్ర. **87907 66789,**
www.srinagasaigroups.com
AJB-838

☞ **నూతన రాజధాని, కంచికచర్ల దగ్గరలో NH-9,** బి.టి. రోడ్ ప్రక్కన, AP CRDA No. 74/2016 అప్రూవల్ ప్లాట్స్ చ.గ. రూ. 1,900/- 2,900, 4,500/- 6,500/- సంప్ర : **96031 45395**
AJB-676

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 7, 900/-, మీ సొంతం సంప్ర : **99493 73454**
AJB-677

☞ **APCRDA LP No's గల గన్నవరం** వీరవల్లి మరియు ఉయ్యూరు నందు గజం 6000/- మాత్రమే 166, 200 చ.గ.ల ప్లాట్స్ కలవు. **సెల్ : 97058 59607**
AJB-442198

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ.గ. రూ. 4,900/-, 7,900/-, మీ సొంతం సంప్ర : **99486 43388**
AJB-765

☞ **CRDA గ. రూ. 3,900/- నుండి, రాజధాని** ప్రాంతంలో రూ. 11,000/- నుండి, Vja Limits లో ప్లాట్ రూ. 15,000/- నుండి. 2 BHK - 23 ల., 3 BHK - 38 ల. నుండి కలవు. **సెల్ : 94412 74363**
AJB-836

☞ **GNT - VJA మధ్య రాజధాని హద్దుని ఆనుకొని SRM, VIT** యూనివర్శిటీ, సెక్రటేరియట్‌కి అతి చేరువలో, సీడ్ ఏక్సెస్ రోడ్‌కి ఇరువైపులా కల 200ఎ. CRDA గేటెడ్ కమ్యూనిటీలో ప్లాట్లు లోన్ సౌకర్యంతో **సెల్ : 77949 91455**
AJB-466

FLATS FOR SALE

☞ **విజయవాడ, కానూరు మైత్రీనగర్‌లో 3BHK** అపార్ట్‌మెంట్ ఫ్లోర్‌కి 1 చొప్పున గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్నవి అమ్మకం. 100% లోన్ సౌకర్యం కలదు. సెల్: **99633 83252**
AJB-442165

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ.** దూరంలో 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర : **99897 89749**
AJB-680

☞ **Sft. రూ. 2,500/- మాత్రమే. శరవేగంగా** నిర్మాణం జరుగుతున్న మంగళగిరి NRI దగ్గర ఆశ్రిత ప్యారడైజ్ నందు 2 & 3 BHK ఫ్లాట్స్ అమ్మకం. సంప్ర. సెల్ : **82977 01800**
AJB-442382

☞ **శ్రీ రామచంద్రా నగర్, శ్రీ శ్వేతా ఎన్‌క్లేవ్** ఫ్లాట్ నెం. 503, E/W రోడ్ ఫేసింగ్, 3 BHK, 1600 sq.ft. లిఫ్ట్, కార్, సోలార్ వాటర్ సదుపాయాలతో అమ్మకం. సెల్ : **94906 11904**
AJB-846

☞ **VJA బందరురోడ్డుకు దగ్గరగా, సిరీస్** కంపెనీ వెనుక 3BHK DLX FCATS అన్ని సౌకర్యంతో అమ్మకం. సంప్రదించండి. **సెల్ : 97034 79999, 96762 32233**
AJB-409

☞ **6 BHK Premium Flats for Sale 3400 sft** 140 sq.yds UDS. RO - Solar, Lift Gen-Set C.C. Cams Thulasi Nagar, Kanuru **Cell : 98484 19818, 98497 67777**
AJB-837

☞ **విజయవాడ గన్నవరంలో ఉడా ఫ్లాట్లు** Development కి ఇవ్వబడును. వెంటనే సంప్రదించండి. సెల్ : **98855 60389**
AJB-447512

☞ **కంకిపాడు, పునాదిపాడు బస్టాండ్ దగ్గర,** శ్రీనిలయం అపార్ట్‌మెంట్‌లో గృహప్రవేశానికి సిద్దంగా 2 B/R ఫ్లాట్ & ఆంధ్రాబ్యాంక్ ఎదురుగా, ఇళ్ళమధ్యలో 200 గ. స్థలం అమ్మకం. సెల్: **98856 95888**
AJB-437995

☞ **2/3 BHK FLATS FOR SALE READY** FOR OCCUPATION KANURU-NAVATA TRANSPORT ROAD, KANURU (V). Cont : **98487 57555 76809 89669,**
AJB-438163

☞ **గన్నవరంలో SFT, 2,500/- 2BHK & 3 BHK** ఫ్లాట్స్ అమ్మకము గేటెడ్ కమ్యూనిటీ, 80% బ్యాంక్‌లోన్, ఎయిర్‌పోర్ట్‌కి 1.5 కి.మీ. దూరం. రాజేశ్వర్ సెల్ : **62812 72767**
AJB-465

మ్యారేజ్ లైన్స్

☞ **యాదవ వివాహ పరిచయవేదిక. కేంద్ర, రాష్ట్ర** ప్రభుత్వ ఉద్యోగస్తులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్, NRI యాదవ వధువరుల కొరకు 25 సం.ల అనుభవంగల సంస్థ. సెల్: **94943 98845, 92471 14891**
AJB-398790

HOUSE FOR SALE



☞ **41 లక్షలకే ఇండివిద్యూవల్ & Duplex** హౌస్‌లు. బందరు రోడ్డుకి సమీపంలో 100.అ.ల రోడ్ ఫేస్ రైల్వేస్టేషన్‌కి **4KM** & ఎయిర్‌పోర్టుకి **8KM** దూరంలో 80% లోను. M.P. డెవలపర్స్ సెల్ : **98481 34126**
AJB-827

☞ గన్నవరం, సిద్దార్థ మెడికల్ కాలేజీ ప్రక్కన W/F 300 చ.గ. 3 స్టేర్స్ బిల్డింగ్ మరియు 230 చ.గ. 3 స్టేర్స్ బిల్డింగ్ అమ్మకమునకు కలవు. **సెల్ : 94945 73347, 92929 55788**
AJB-438188

అద్దెకు

❖ విజయవాడలో ఒక్కొక్క ఫ్లోర్ 7,000 చ॥అ॥ల చొప్పున 35,000 చ॥అ॥లు విడివిడిగా గాని మొత్తంగా గాని అద్దెకు కలదు. fully furnished ready to occupy. జనరేటర్, లిఫ్ట్, వాటర్ ప్లాంట్, గార్డెన్ సౌకర్యాలతో..

❖ విజయవాడ బందరు రోడ్డు టాజ్ గేట్‌వేసమీపంలో ఫ్లోర్‌కు 2,000 చ॥అ॥ల చొప్పున 10,000 చ॥అ॥లు విడివిడిగా గాని మొత్తంగా గాని అద్దెకు కలదు. fully furnished ready to occupy. జనరేటర్, లిఫ్ట్, వాటర్ ప్లాంట్, సౌకర్యాలతో..

Ph: 8179634353

SITE FOR SALE

☞ **VJA** ఎనికేపాడు 7 సెంట్లు గన్నవరం 200 గజాలు, 300 గజాలు, NH దగ్గరలో 1 ఎకరా అమ్మబడును. సంప్రదించండి. **సెల్ : 98855 60389**
AJB-447511

అమ్మకము

తారు అమ్మబడును

➻ **కాంట్రాక్టర్లకు శుభవార్త!** బల్క్‌లో & డ్రమ్స్‌తో తారు అమ్మబడును. ARESEXIM Pvt Ltd. Sri Siddi Vigneswara Rural Godown. Vejendla, Tenali-Guntur Road. Cont: 98484 98629, 9951603997
RK-569

స్థలం అమ్మకము

1016 చ॥గ॥ల కమర్షియల్ స్థలం అమ్మకము

➻ గుంటూరు సిటీ నందు పొన్నూరు రోడ్‌లో, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ఎదురు 1016 చ॥గ॥ల స్థలం షాపింగ్ కాంప్లెక్స్‌లకు, వ్యాపార సముదాయాలకు, కార్ బైక్ షోరూమ్‌లకు అనువైన కమర్షియల్ స్థలం, మెయిన్‌రోడ్ ఫేసింగ్‌తో 8అ॥ల కాంక్రీట్ ప్రహరీ, 3ఫేస్ కరెంట్,వాటర్ బోరు, డస్ట్ ఫుల్లింగ్ రెండు కలర్డు ర్యాంపులు, రెండు పెద్ద గేట్లతో, అమ్మకానికి కలదు. ఫోన్: 9573268961, 8186814894
AJG-448315

TO-LET



☞ **VJA. SRR కాలేజి ఎదురు, ప్రతిభానికేతన్** రోడ్డులో గల గ్రౌండ్ ఫ్లోర్ **250 sft,** సెకండ్ ఫ్లోర్ 500 sft ఆఫీసులకు, గూడౌన్‌లకు అద్దెకు కలదు. సెల్ : **93921 06193, 2540090** (Res)
AJB-447558

☞ **సత్యనారాయణపురం, శ్రీనగర్ కాలనీ** 3వ లైన్ నందు 1000 sft, 2BHK గ్రౌండ్ ఫ్లోరు ఆఫీసులకు గోడౌన్‌లకు అద్దెకివ్వబడును. సంప్ర : **97014 74555**
AJB-447560

☞ **D.V. మానర్ ఫుడ్ ప్లాజా వెనుక, స్మిత** టవర్స్ నందు 2 BHK, ఫ్లాట్ నెం. 202, గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులకు అద్దెకు కలదు. సంప్ర : **90309 36999, 93905 53999**
AJB-438189

☞ **కరన్సీనగర్, 4వ లైన్, నీలిశెట్టి వారి వీధిలో** హోరేబ్ టవర్స్ 2వ ఫ్లోర్, 3 B/R ఫ్లాట్ అద్దెకు కలదు. అద్దె రూ. 10,000/- (క్రైస్తవులకు మాత్రమే) **సెల్ : 92464 71857, 91827 75898**
AJB-442194

☞ **కానూరు శివాలయం ప్రక్క నందు** కుమ్మరి వీధిలో 3 స్టేర్ బిల్డింగ్‌లో 3వ ఫ్లోర్‌లో 1 BHK ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. **సెల్ : 88851 07329**
AJB-442420

☞ **విజయవాడ, అడవినెక్కలం, కుశలవ కంపెనీ** ఎదురుగా 2BHK, ఇండిడ్యువల్ బిల్డింగ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు. సంప్రదించండి **సెల్: 89859 71064, 89852 31782**
AJB-442359

TO-LET COMMERCIAL

☞ **కృష్ణలంక సబ్‌వే దగ్గర గుండుకోటయ్య** వీధిలో SF లో 2BHK, 2A/c, పూర్తి ఫర్నిచర్‌తో, FF లో 1000 Sft, BRH A/c, ఫర్నిచర్‌తో కారు పార్కింగ్‌తో ఉద్యోగులు, ఆఫీసులు, గెస్ట్‌హౌస్‌కు అద్దెకు. సెల్ : **92908 05154**
AJB-442380

GUEST HOUSE

☞ Premium Guest House (విడిదిఇల్లు, For Short & Long Stays @ Gayatri Nagar, Polyclinic Road, VJA-10. For booking ✆ **77299 31234**
AJB-2612

PHYSIOTHERAPY

☞ **సుర్జిత ఫిజియోథెరపి, సీతారామపురం,** విజయవాడ పక్షవాతం, సెరిబ్రల్ పాల్సీ, అన్ని రకాల నొప్పులకు, విరిగిన ఎముకలకు ఇంటి వద్దకు వచ్చి ఫిజియోథెరపి చేయబడును. **సంప్ర : 99851 64199, 96763 22698**
AJB-442483

GOLD FINANCE



బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో కుదువపెట్టిన బంగారం విడిపించి కొనబడును (స్పాట్ పేమెంట్, నోచార్జెస్), Cont: 8790624566.
AJC-446857

■ **గోల్డ్ నెటిక్- బంగారం కొనబడును, బ్యాంకులలో** తాకట్టు సంస్థలలో ఉన్న బంగారం విడిపించి కొత్త బంగారం ధరకే కొనబడును. మరియు గిఫ్ట్ కూపన్ ద్వారా బహుమతులు పొందండి. **96427 96420, 96427 96421**
AJO-433414

LOANS

పర్సనల్, ప్రాపర్టిమార్టిగేజ్, అగ్రికల్చర్ బిజినెస్‌లోన్ 1లక్ష నుండి 80 లక్షల వరకు చేయబడును. తక్కువ వడ్డి రూ-1/-. సెల్ : 8179519683, 7993127621.
AJC-446864

FRUITS

☞ **అంజీర పండు (అనేక రకముల ఔషధ** గుణాలు కలిగిన) రిటైల్ మరియు హోల్ సేల్‌గా లభించును. సంప్రదించండి. **సెల్ : 90324 99599, 94407 03466**
AJB-438187

హస్తసాముద్రికము

➻ **మీ రెండు హస్తములలోని** రేఖలను, గ్రహస్థానాలను, గుర్తులను, పుట్టుమచ్చలను చూసి, మీ భవిష్యత్తుకు చెందిన ముఖ్యవిషయాలు నాకు సాధ్యమైనంతవరకు చెప్పగలను. గృహవాస్తు చూడబడును. అప్పికట్ల వెంకటేశ్వరరావు సిద్ధాంతి, చినరావూరు పార్క్ దగ్గర, తెనాలి. ఫోన్ : 9441452404
AJG-442848

కార్ సేల్స్

✧ టెంపోఫోర్స్ **A/c 2011** ఆల్ పేపర్ కరెంట్ – భీమవరం సంప్రదించండి : **9884012340, 9841631874**
AJN

SPOKEN HINDI/ENGLISH

☞ **Within 30 Days. 100% Guarantee for all age** groups. Attend free demo. Avail Concession. **@9849542456** Branches: Bandar Road, Eluru Road, Bhavanipuram & Government Press.
AJB-0049

వాస్తు

☞ **వాస్తు వాసుదేవరావు 42 సం॥ అనుభవంగల** వాస్తు పండితులచే వాస్తు సలహాలు లభించును. విజయవాడ. సాయి విశ్వకర్మవాస్తు కన్సల్టెన్సీ. **సెల్: 90000 27027, 98482 36117**
AJB-438167

☛ తరువాయి 14వ పేజీలో...

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్



మోటార్ సైకిల్ సూపర్‌మెన్!

సర్కస్ ఫీట్లను నేల మీద చేసే వారిని చూస్తున్నా.. అమ్మో అనిపిస్తుంది! అవే సర్కస్ ఫీట్లను 20 నుంచి 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో బైక్‌తో చేస్తే! ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు ఆకాశంలో కలసిపోతాయి.

బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్.. బ్రిటిష్ ఫ్రీస్టైల్ మోటో క్రాస్ స్టంట్ టీమ్ ఇది. వీరంతా ఎన్నో సంవత్సరాల నుంచి బైక్‌లతో రకరకాల సాహసాలు చేస్తూ ప్రేక్షకులకు వినోదం పంచుతున్నారు.. ఒక దాని తరువాత మరొకటిగా ప్రపంచ రికార్డులను బద్దలు కొడుతున్నారు.

ఇటీవల బ్రిటన్‌లోని సీబీబీసీ ఛానెల్లో అఫీషియల్లీ అమేజింగ్ అనే టీవీ షో ప్రసారమైంది. ఆ షో కోసం నిర్వహించిన ఫ్రీస్టైల్ బైక్ రైడర్ పోటీల్లో బ్రిటన్ నుంచి అనేక జట్లు పాల్గొన్నాయి. బోల్డ్‌డాగ్స్ టీమ్ కూడా పాల్గొని విజేతగా నిలిచింది. బైక్‌లతో ఆ జట్టు గాల్లో ఎగురుతూ చేసిన విన్యాసాలతో ప్రేక్షకుల రోమాలు నిక్కబొడుచుకున్నాయి. బైక్‌తో కలిసి గాల్లో బంతిలా గింగిరాలు కొడుతున్న స్టంట్‌మాన్‌లను చూసి ప్రేక్షకులు విస్తుపోయారు. కొన్ని క్షణాలపాటు బైక్‌హ్యాండిల్‌ను వదలి రెండుచేతులతో సీటును పట్టుకోని గాల్లో వేలాడటం, మళ్లీ హ్యాండిల్‌ను పట్టుకోవటం, 40 అడుగుల ఎత్తులో ఆకాశంలో దూసుకెళుతున్న బైక్‌మీద పాదాలతో నిలబడటం, బైక్‌ను పూర్తిగా వదిలి గాల్లో ఎగిరి మళ్లీ పట్టుకోవటం, బైక్‌తో సహా గాల్లో సున్నా ఆకారంలో గుండ్రంగా తిరగటం, జట్టు మొత్తం వరుసగా ఒకరి తరువాత మరొకరు గాల్లోకి ఎగురుతూ విన్యాసాలు చేయటం లాంటి రకరకాల సాహసాలకు కొదవే లేదు.

అయితే ఈ సాహసాలు చేయటంలో అంతులేని రిస్క్ దాగి ఉంది. అయినా అవేవి పట్టనట్టు బ్రిటన్‌కు చెందిన బోల్డ్‌డాగ్స్ ఎఫ్‌ఎంఎక్స్ టీమ్‌సభ్యులు అలా అలా...గాల్లో తేలిపోయారు. ఏమాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాల్లో దీపాలే. అయితే వీరంతా సుశిక్షితులు. ఈ కళలో బాగా తర్ఫీదు పొందారు. కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా సాహసాలు చేస్తుంటారు. అయినా కొన్నిసార్లు చేతులు, కాళ్లు విరిగాయి. అయినా వారు దీన్ని మానలేదు. సాహసమే జీవితం అంటున్నారు.





పజిల్ పూరించండి

	9		
	7	2	
5	7	6	
4	6	?	8

జనరల్ నాలెడ్జ్

అద్వైత సిద్ధాంత కర్త ఎవరు?

పద్యం

విద్యలేనివాడు విద్యాధికుల చెంత
నుండినంత పండితుండు కాడు
కొలని హంసలకడం గొక్కెర యున్నట్లు
విశ్వదాభిరామ వినురవేమ.

భావం: కొలనులో హంసల నడుమ కొంగ ఉన్నా, దాని జాతి భేదం గుర్తింపబడినట్లే, విద్యావంతుల మధ్య అవివేకి ఉన్నా వానికి వివేకం కలుగదు.

పొడుపు కథ



అడవిలో పుట్టింది
అడవిలో పెరిగింది
వంటినిండా గాయాలు
కడుపునిండా రాగాలు

పదాలు కనుక్కోండి

sun
boat
heart
snail
puppy
carrot

l	c	b	s	u	n
h	a	o	m	l	y
e	r	a	u	i	p
a	r	t	i	a	p
r	o	l	j	n	u
t	t	i	t	s	p

జవాబులు

జనరల్ నాలెడ్జ్ : శంకరాచార్యులు
పొడుపు కథ : పిల్లనగ్రోవి
పజిల్ పూరించండి : 0
(టాప్ నుంచి 9 x 8 =72, 72 x 8 = 576, 576 x 8 = 4608)

జంబ్లింగ్ వర్డ్స్
1. STATUS
2. STORIES
3. ACTIVE
4. SHORTLY
5. REPORT

తేట తెలుగు

దోషము = పొరపాటు
మాసము = నెల
భంగము = ఆటంకం




నోరు తిరుగుతోందా?



FUZZY WUZZY WAS A BEAR
FUZZY WUZZY HAD NO HAIR
SO, FUZZY WUZZY
WASN'T REALLY FUZZY,
WAS HE?

బొమ్మ గీయండి



జంబ్లింగ్ వర్డ్స్

1. TASTSU ....
2. TSOIERS ....
3. TIACVE ....
4. SOHTLRY ....
5. PORRET ....

ఆణిముత్యం

ఇవ్వడం నేర్చుకో, తీసుకోవడం కాదు. సేవ అలవరచుకో, పెత్తనం కాదు.

దారి కనుక్కోండి



భూసేకరణ చట్టం 2013 సవరణలపై సదస్సు 10న

గవర్నర్‌పేట, జనవరి 6: 2013 భూసేకరణ చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన సవరణ బిల్లును నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి ఆధ్వర్యాన ఈ నెల 10వ తేదీన విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సదస్సుకు అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి అతుల్‌కుమార్ అంజాన్ ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు.


బోయ రమణమ్మ

పింఛన్ ఇప్పించండయ్యా...!

▸▸ వృద్ధురాలి వేడికోలు

గాంధీనగర్, జనవరి 6: అయ్యా.... వృద్ధాప్య పింఛన్ ఇప్పించండయ్యా.. ఈ ఒక్క సహాయం చేయండయ్యా... ఎన్ని అర్జీలు పెట్టుకున్నా... అధికారులు స్పందించటం లేదు అంటూ ఆ వృద్ధురాలు దీనంగా వేడుకుంటుంది. గాంధీనగర్ కృష్ణమూర్తి వీధిలో ఓ ఇంటి అరుగుపై ఉంటున్న బోయ రమణమ్మ(70) కూలి పని చేసుకునే మేనల్లుడు శ్రీనివాసరావు ఇంటి వద్ద ఉంటుంది. రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉంది. మేనల్లుడు తప్ప నా అనే వారెవరూ లేరు. ఏదో ఒక ముద్ద పెడితే తింటాను. అనారోగ్యం, మందులకు డబ్బులు లేని పరిస్థితి. తనకు పింఛన్ వస్తే కాస్తయినా మందులు కొనుక్కుంటాను అని రోదిస్తూ 'ఆంధ్రజ్యోతి' వద్ద వేడుకుంది. నడవలేని స్థితిలో ఉన్నా.. ప్రతిసారి జన్మభూమి కార్యక్రమంలో పింఛన్ కోసం అర్జీ పెట్టుకుంటూనే ఉన్నాను. అయినా పింఛన్ రావటం లేదు. పింఛన్ ఇప్పించండయ్యా అంటూ వేడుకుంది.

ఐటా టెన్నిస్ టోర్నీ ప్రారంభం

విజయవాడ స్పోర్ట్స్, జనవరి 6: నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని టెన్నిస్ క్రీడాప్రాంగణంలో పురుషుల విభాగంలో ఐటా టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలను శనివారం ప్రారంభించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు లక్ష రూపాయల నగదు బహుమతి అందచేయనున్నారు. ఈ చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 12వ తేదీ వరకు జరుగనున్నాయి. ఇందులో భాగంలో శని, ఆదివారాల్లో క్వాలిఫయింగ్ రౌండ్స్, 8 నుంచి 12వ తేదీ వరకు మెయిన్‌డ్రా మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా 32 మంది ప్లేయర్లు పోటీపడనున్నారు.

క్వాలిఫయింగ్ రౌండ్ విజేతల వివరాలు

క్వాలిఫయింగ్ రౌండ్ సింగల్స్ విభాగంలో - షేక్ నాగుర్‌వల్లి (ఏపీ), క్రాంతరుణ్ (తెలంగాణ), పరాస్ దహ్యా (హర్యానా), ఎస్.సూర్య (తెలంగాణ), వి.సుధాకర్ (తెలంగాణ), జి.రాజన్ (తెలంగాణ), ఆర్.రామకృష్ణ (తెలంగాణ), అమర దర్యానవార్ (కర్ణాటక), సత్యమరన్ (తమిళనాడు), వి.అరవింద్ రెడ్డి (తెలంగాణ), డి.సూర్యరెడ్డి(ఏపీ), శివదీప్ కోసరాజు (ఏపీ), ఎం.షకుర్ ఖాన్(ఏపీ), ఆర్.కార్తిక్ కుమారన్ (తమిళనాడు), భరత్ నిషోక్ కరూరన్ (తమిళనాడు), కవిన్ (తమిళనాడు), కె.సందీప్ కుమార్ (తెలంగాణ), ఆయుష్ భన్‌ద్రి (తెలంగాణ), రిషబ్ దేవ్ రమణ్ (తమిళనాడు), టి.మునిమాధవ్ (ఏపీ), ఎ.కుంద్ర (కర్ణాటక), కునాల్ నమస్తివాయ (కర్ణాటక), అజయ్ పృధ్వి (తెలంగాణ), కె.శ్రీనివాస్ (ఏపీ), పి.దిలిప్ కుమార్ (తెలంగాణ), హర్ష మంజునాథ్ (కర్ణాటక), షాహ్రల్ అన్వర్ (కర్ణాటక), జి.అజయ్ కుమార్ (ఏపీ), కమలేష్ గర్గ్య (మహారాష్ట్ర), షిక్ ఉమైర్ (ఏపీ)లు విజేతలుగా నిలిచారు. విజయాన్ని సాధించిన క్రీడాకారులను టెన్నిస్ చీఫ్ రిఫరీ కె.శ్రీకుమార్ అభినందించారు.


మ్యాచ్‌లను ఆడుతున్న క్రీడాకారులు


లోగోను ఆవిష్కరిస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

14న అమరావతి కైట్ ఫెస్టివల్-2018

▸▸ లోగో ఆవిష్కరించిన మంత్రి దేవినేని ఉమా

ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్, జనవరి 6: మనవైన పండుగలు, సంప్రదాయాలను రేపటి తరాలకు అందించడానికి ప్రయోజ్ ఫౌండేషన్, బిగ్‌స్క్రీన్ టీమ్‌లు ముందుకు వచ్చాయి. సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగురవేయడం తరతరాలుగా మన సంస్కృతిలో భాగంగా వస్తోంది. ఈనెల 14న భవానీపురంలోని భవానీ ఘాట్ సమీపంలోని బబ్బూరి గ్రౌండ్స్ ఎగ్జిబిషన్ పక్కన అమరావతి కైట్ ఫెస్టివల్-2018 నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ సందర్భంగా రూపొందించిన లోగోను శనివారం మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆవిష్కరించారు. ఈనెల 14 ఉదయం ముగ్గుల పోటీలు, మధ్యాహ్నం నుంచి కైట్ ఫెస్టివల్, గంగిరెద్దుల విన్యాసం, ఆకాశదీపాలను ఎగురవేయడం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రయోజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు మణి పోలవరపు పేర్కొన్నారు.

రారండోయ్.. ముగ్గులు వేద్దాం..

- ఆంధ్రజ్యోతి- ఏబీఎన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- గుడివాడ, తిరువూరు, విజయవాడల్లో నేడు

విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): చక్కని చుక్కల ముగ్గులకు వేళయింది. సంక్రాంతిని పురస్కరించుకుని ఆదివారం ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టాటా జెమినీ టీ ముత్యాల ముగ్గుల పోటీలు... టేస్ట్ పార్టనర్ గోల్డ్ డ్రాప్, ఫ్యాషన్ పార్టనర్ డిగ్‌సెల్, హెల్త్ పార్టనర్ అమృతబిందు ముగ్గుల పోటీల్లో పాలు పంచుకునేందుకు మహిళామణులు అధిక సంఖ్యలో సిద్ధమయ్యారు. గుడివాడలో ఎన్టీఆర్ స్టేడియం, తిరువూరులో జడ్పీ బాలికల పాఠశాల, విజయవాడ మాచవరంలోని ఎస్ఆర్ఆర్ సీవీఆర్ కళాశాల గ్రౌండుల్లో రంగవల్లుల పోటీల సంబరాలు జరగనున్నాయి. దీనికి సంబంధించి ఉదయం 9.30 గంటలకే పోటీదారులు గ్రౌండ్లకు చేరుకోవాలి. మూడు కేంద్రాల్లో రంగవల్లులకు సంబంధించిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. వేడుకల్ని ముఖ్య అతిథులు ప్రారంభించి విజేతలకు బహుమతులను అందించనున్నారు. ఈ పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి. పోటీదారులు చుక్కల ముగ్గులు మాత్రమే వేయాల్సి వుంటుంది. ముగ్గు, రంగులు ఎవరికి వారే వెంట తెచ్చుకోవాలి. ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం 90 నిమిషాలు. ప్రతి కేంద్రంలో పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి మొదటి బహుమతి రూ.5,000, రెండో బహుమతి రూ 3,000, మూడో బహుమతి రూ.2,000 నగదు బహుమతి అందించనున్నారు.

బందరు పోర్టుకు రెండు వేల ఎకరాలు చాలు

▸▸ మాజీ మంత్రి వడ్డేశోభనాద్రీశ్వరరావు

ఉయ్యూరు, జనవరి 6: మచిలీపట్నం పోర్టు నిర్మాణానికి రెండువేల ఎకరాలభూమి ఖచ్చితంగా సరిపోతుందని మాజీ మంత్రి వడ్డేశోభనాద్రీశ్వర రావు అన్నారు. శనివారం ఉయ్యూరులోని తన నివాసంలో మచిలీపట్నం పోర్టునిర్మాణం, భూసేకరణపై రాష్ట్రముఖ్యమంత్రి వైఖరిని తప్పుపట్టారు. దేశంలోని పలు మేజర్‌పోర్టులు 2వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్వహించబడుతుంటే బందరు పోర్టు సమీపంలో సముద్రం లోతు తక్కువగా ఉన్నందున 3నుంచి 5బెర్తుల నిర్మాణం దృష్టిలో ఉంచుకుని రెండు వేల ఎకరాల భూమి సరిపోతుందన్నారు. చంద్రబాబు ప్రతిపక్షనాయకుడిగా ఉండగా బందరుపోర్టుకు 1200 ఎకరాలలోపు భూమి సరిపోతుందని స్పష్టంగా ప్రకటించడం మరచిపోయారా అన్ని ప్రశ్నించారు. బందరులో ఇప్పటికే మూడు వేల ఎకరాలు సేకరించారని మిగిలిన భూమి సేకరణకు రైతులను ఒప్పించేందుకు 8వ తేదీని ముఖ్యమంత్రితో సమావేశం ఏర్పాటు చేశారన్నారు. 2వేల ఎకరాల భూమిలోనే పోర్టు డెవలపర్‌తో పని ప్రారంభించేలా చూడాలని సూచించారు. పోర్టులద్వారా రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందని చంద్రబాబు చేస్తున్న ప్రకటనలు ఆచరణలో కార్యరూపం దాల్చకపోవడం వెనుక కొన్ని ప్రైవేట్ సంస్థల ప్రయోజనాలు ఉన్నాయన్నది రుజువవుతుందని ఆరోపించారు. తమిళనాడు రాష్ట్రంలో రూ. 25వేలకోట్లతో కొలాచల్ వద్ద నాల్గవమేజర్ పోర్టు నిర్మాణం ప్రారంభమైనదని, పశ్చిమ బెంగాల్‌లో రెండవ మేజర్‌పోర్టు సాగర్‌వద్ద నిర్మాణం అవుతుందన్నది గమనించాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం పంపుతున్నట్టు ప్రకటించారు.

ఈవోను అడ్డుతొలగించుకోడానికే అసత్య ఆరోపణలు

▸▸ అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరి

గుణదల: నిజాయితీకి బహుమానంలా రాష్ట్ర ప్రభుత్వం దుర్గగుడికి ఈవోగా ఐఏఎస్ అధికారి సూర్య కుమారిని నియమించిందని అలాంటి వ్యక్తిపై లేనిపోని నిందలు వేసి బయటికి పంపే ప్రయత్నంలో భాగంగానే నేడు ఆమెపై అసత్యప్రచారాలు జరుగుతున్నాయని అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ శివానందలహరి అన్నారు. నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు అరుణచలం నుంచి నగరానికి వచ్చిన ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ నిజాయితీగా వ్యవహరిస్తున్న సూర్యకుమారికి అండగా నిలవాలని చెప్పారు. ఆలయంలో అపవిత్ర పూజలేమీ జరగలేదన్నారు. నిజాయితీగా వ్యవహరిస్తూ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న ఆమెను అడ్డు తొలగించుకోవడానికి పన్నిన పన్నాగంలో భాగమే ఈ ప్రయత్నంగా కనిపిస్తుందని చెప్పారు.



జడ్జి రామసుబ్రహ్మణ్యం దంపతులకు అమ్మవారి చిత్రపటం బహుకరిస్తున్న ఉద్యోగి

దుర్గమ్మను దర్శించుకున్న ప్రముఖులు

వన్‌టౌన్, జనవరి 6: దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో కనకదుర్గమ్మను శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఉద్యోగులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారి సన్నిధికి తోడ్కొని వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచన మండపంలో వారికి అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం శేషవస్త్రం బహుకరించారు.అమ్మవారిని దర్శించుకున్న వారిలో హైకోర్టు జడ్జి రామసుబ్రహ్మణ్యం దంపతులు, ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి తదితరులు వున్నాయి.

అన్నదాన పథకానికి విరాళం

దేవస్థానం అన్నదాన పథకానికి గొల్లపూడిలో ఉంటున్న దుర్గగుడిలో విధులు నిర్వహిస్తున్న ముఖ్య అర్చకుడు డిఎస్ఆర్ ఆంజనేయ శర్మ దంపతులు రూ.1,01,116 ఆలయ ఉద్యోగికి విరాళంగా అందజేశారు.



ఐ లవ్ ఎంటీఎం లోగో వద్ద మంత్రులు

అదరహో



ఉర్రూతలూగించిన యువ కెరటాల ప్రదర్శనలు

యువ కెరటాలులో విద్యార్థుల నృత్యప్రదర్శనలు ప్రేక్షకులను ఉర్రూతలూగించాయి. మొదటిరోజు శనివారం ప్రధాన వేదికపై విద్యార్థులు నిర్వహించిన మిక్స్‌డ్ సాంగ్స్, జానపద నృత్యాలు ప్రేక్షకులను అలరించాయి. సంప్రదాయ కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. బాల కళాకారులు స్టెప్‌లతో అదరగొట్టారు. గత అనుభవాల దృష్ట్యా మేలైనవి ఎంపిక చేయడం వల్ల నాల్గవ మారు నిర్వహిస్తున్న ఈ యువ కెరటాలు కార్యక్రమం ప్రేక్షకులకు అడుగడుగున నవ్యతను చేకూర్చింది. దాదాపు 60 ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు నృత్య ప్రదర్శనలు అందించారు. ఈ కార్యక్రమాలను పాఠశాలల సూపర్‌వైజర్ యు.శ్రీనివాసరావు, బ్రహ్మం, యాంకర్ బాలు నిర్వహించారు. విద్యార్థులకు మంత్రి రవీంద్ర, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, గోపీచంద్, తలారి సోమశేఖర్‌లు అభినందించారు. - మచిలీపట్నం-టౌన్


సెయింట్ ఫ్రాన్సిస్ విద్యార్థినుల జానపద నృత్యం


శ్రీచైతన్య టెక్నో విద్యార్థుల నృత్యం


రామకృష్ణ పబ్లిక్ స్కూల్


జార్జి కారనేషన్ హైస్కూల్ విద్యార్థులు


శాంతి కపోతాలను ఎగురవేస్తున్న ప్రజాప్రతినిధులు


యువకెరటాలకు హాజరైన విద్యార్థులు

ఆలోచింప చేసిన స్టాల్స్

ప్రత్యేకత సంతరించుకున్న రోబోటిక్స్

స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో వివిధ స్టాల్స్‌లోని సాంకేతిక పరికరాలు, వర్కింగ్ మోడల్స్ విద్యార్థులను ఆలోచింపజేశాయి. ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానానికి దర్పణం పట్టాయి. స్థానిక ఎస్.వి.హెచ్.ఇంజనీరింగ్ కళాశాల సివిల్ విద్యార్థులు వినూత్నంగా తయారు చేసిన రోడ్ బ్రిడ్జిని ప్రదర్శించారు. ఎలక్ట్రికల్ విద్యార్థులు వైర్‌లెస్ పవర్ ట్రాన్స్మిషన్‌ను, స్మార్ట్ ట్రాఫిక్ సిస్టం, టెర్రరిస్టు డిటెక్షన్ సిస్టంను ప్రదర్శించారు. మెకానికల్ విద్యార్థులు డిఫెరెన్షియల్ గేర్‌బాక్స్, కంప్యూటర్ సైన్సు విద్యార్థులు సెస్టా 2కె 18 లో ప్రదర్శించిన ప్రాజెక్టులను, వెబ్ డిజైనింగ్ లను ప్రదర్శించారు. ఎన్‌ఆర్‌ఐ సోనికా చంద్ సారథ్యంలో బందరు ఇకె బాలభాను విద్యాలయం టీచరు హిమబిందు సహకారంతో విద్యార్థులు రోబోటిక్స్‌ను ప్రదర్శించారు. తాళ్లపాలెం టీచరు ఎం.వెంకటేశ్వరమ్మ, తపసిపూడి టీచరు పార్వతి మార్గదర్శకంలో విద్యార్థులు ప్రదర్శించిన రోబోటెక్స్ ఆకట్టుకున్నాయి. యుద్ధ సమయంలో సైనికులు వినియోగించే అడ్వాన్స్‌డ్ నైట్ విజన్ లెన్స్‌ను బెల్ కంపెనీ స్టాల్‌లో ప్రదర్శించారు. విజన్ కెమెరాలు, పాజిల్ నైట్ విజన్ బెల్ ఇంజనీర్లు యుగంధర్, హరి ప్రదర్శించారు.


బాలభాను విద్యాలయంలో రోబోటిక్స్‌ను చూస్తున్న విద్యార్థులు


గేమ్స్ స్టాల్ వద్ద విద్యార్థులు

జయహో బందరు

యువకెరటాల్లో ప్రజాప్రతినిధుల ఉద్ఘాటన

మచిలీపట్నం, జనవరి 6 (ఆంధ్రజ్యోతి) : బంగారు భవిష్యత్ బందరుకు సొంతమవుతుందని, బందరు పోర్టు నిర్మాణంతో ఈ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని తద్వారా ఉపాధికి అనేక అవకాశాలు వస్తాయని శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్ అన్నారు. యువ కెరటాలు-2018 కార్యక్రమాన్ని స్థానిక హిందూ కళాశాల ప్రాంగణంలో శనివారం స్పీకర్ కోడెల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి యువకెరటాలు దోహదపడతాయన్నారు.

యువత కోసం యూత్ పాలసీ : మంత్రి యనమల

యువత కోసం ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, దానిలో భాగంగానే యూత్ పాలసీ అమలు చేయనుందని ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. వరుసగా ఐదేళ్ల నుంచి బందరులో యువ కెరటాలు నిర్వహించడం హర్షణీయమన్నారు. యువతను సరైన మార్గంలో నడిపించడానికి యువ కెరటాలు దోహదపడతాయనడంలో సందేహం లేదన్నారు.

బందరు అభివృద్ధిని ఎవరూ ఆపలేరు : మంత్రి దేవినేని ఉమా

ఎవరు అడ్డుపడినా పోర్టు నిర్మాణాన్ని, బందరు అభివృద్ధిని ఆపలేరని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. త్వరలో పోర్టు పనులు ప్రారంభమవుతాయని, 2019 నాటికి మచిలీపట్నం ఓడరేవుకు నౌకలు రావడం ఖాయమన్నారు. ఇందుకు అవసరమైన సాధన సాక్షాత్తు సీఎం చంద్రబాబు చేస్తున్నారన్నారు. ఆయన సంకల్పం తప్పక నెరవేరుతుందన్నారు.

ముందడుగు వేయాలి: మంత్రి నక్కా ఆనందబాబు

బందరుకోసం యువత ముందడుగు వేయాలని సాంఘికసంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహంగా యువకెరటాలు జరుగుతున్నాయన్నారు. మానవ వనరులను ముఖ్యమంత్రి గుర్తించారని, అభివృద్ధిలో వారిని భాగస్వామ్యం చేస్తూ సత్ఫలితాలు సాధిస్తున్నారన్నారు.

దుమ్ము లేపాలి: మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం యువతలో ఏదైనా సాధించాలనే కసి, పట్టుదల పెరగాలని, సభకు అధ్యక్షత వహించిన న్యాయ, క్రీడలు, యువజన సర్వీసుల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సత్తా చాటడానికి యువకెరటాలలో దుమ్ము దులపాలన్నారు. శతాబ్దాల చరిత్ర కలిగిన బందరు అభివృద్ధికి నోచుకోక పోవడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. వాటన్నింటిని అధిగమించి ఇప్పుడు అభివృద్ధికి బాటలు పడబోతున్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అందుకు తగ్గ అవకాశాలు కల్పిస్తున్నారన్నారు.

పోర్టుతోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు : ఎంపీ కొనకళ్ల

పోర్టుతోనే ఈ ప్రాంతంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ఎంపీ కొనకళ్ల నారాయణరావు అన్నారు. యువతలో ఉత్తేజం నింపుతున్న యువకెరటాలు మధుర స్మృతిగా మిగిలిపోతాయన్నారు. వివేకానంద స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమన్నారు. ఉపాధికి దోహదపడే పోర్టు నిర్మాణానికి భూములు ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ, సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన భారత్‌లో యువత ప్రగతికి చిహ్నాలన్నారు. యువత శక్తి యుక్తులను వెలికితీయడానికి యువ కెరటాలు ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, మాజీ మంత్రి నడకుదిటి నరసింహారావు, మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్, టీడీపీ సీనియర్ నాయకులు కొనకళ్ల బుల్లయ్య, గొర్రెపాటి గోపీచంద్, మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ తాతయ్య, ఎంపీపీ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ నారాయణప్రసాద్, మునిసిపల్ వైస్ చైర్మన్ చంటి, నాయకులు బూరగడ్డ రమేష్‌నాయుడు, ఇలియాస్‌పాషా, కుంచే నాని, నారగాని ఆంజనేయప్రసాద్, కుర్రా నరేంద్ర, పల్లపాటి సుబ్రహ్మణ్యం, బత్తినదాసు, రాజా, తదితరులు పాల్గొన్నారు.


స్పీకరు కోడెలను సన్మానిస్తున్న మంత్రి రవీంద్ర, ఎంపీ కొనకళ్ల తదితరులు

విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

ఎస్‌జిటి సోషల్ మెథడ్స్

నమూనా ప్రశ్నలు

1. ఉపాధ్యాయుడు తరగతి గదిలో ఉపయోగించాల్సిన పద్ధతులు, సాధనాలు, విషయ పరిజ్ఞానాన్ని తెలియజేస్తూ అది విద్యార్థుల్లో ఎలా నిర్దిష్ట లక్ష్యాలను సాధించేందుకు ఉపయోగపడతాయో సూచించే పథకమే పాఠ్యపథకం...అని నిర్వచించింది?

1) ఎల్.బి.స్టాండ్ 2) బోసింగ్
3) బైనింగ్ అండ్ బైనింగ్ 4) స్టీవెన్‌సన్

సమాధానం: 2

వివరణ: ఒక పీరియడ్‌లో బోధించాలని నిర్ణయించిన దాన్ని పీరియడ్ పథకం లేదా పాఠ్య పథకమని అంటారు. ఇది ఉపాధ్యాయుడు తరగతి గదిలో బోధించాల్సిన విధానాన్ని తెలిపే ప్రక్రియ. ఇది ఉపాధ్యాయుని కార్యక్రమాలు, పాఠ్యాంశంపై ఉన్న అవగాహన తదితర అంశాలను తెలియజేస్తుంది. ఆవశ్యకత, లక్షణాలు తదితరాల ఆధారంగా పీరియడ్ పథకం లేదా పాఠ్యపథకానికి విద్యారంగ నిపుణులు వివిధ రకాలుగా నిర్వచించారు.

2. 'భారతదేశం-నదీ వ్యవస్థ'కు సంబంధించి బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు... విద్యార్థులతో భారతదేశ మ్యాప్‌లో నదులను గుర్తించడాన్ని అభ్యసింపజేస్తున్నాడు. ఇది పీరియడ్ ప్రణాళికలోని ఎన్నో బోధన సోపానం?

1) 1 2) 2 3) 3 4) 4

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్ర బోధనకు సంబంధించి పీరియడ్ ప్రణాళికలో నాలుగు బోధన సోపానాలున్నాయి. అవి...1.ఉపోద్ఘాతం(పలకరింపు, మైండ్ మ్యాపింగ్/పునశ్చరణ ప్రశ్నలు;పాఠ్యాంశ ప్రకటన); 2.పాఠ్యాంశాన్ని చదివి తెలియని పదాలు, భావనలను గుర్తించడం(గుర్తించడం, అవగాహన కలిగించడం, భావనల అవగాహన-చర్చ); 3.భావనల అవగాహన-చర్చ(మాట్లాడించడం, ప్రశ్నించడం, భావనలపై అవగాహన ప్రశ్నలు); 4.నైపుణ్యాల అభ్యసన(సమాచార నైపుణ్యాలు, పట నైపుణ్యాలు). దీనివల్ల పిల్లల్లో సమాచార నైపుణ్యాలపై సేకరణ, నమోదు, విశ్లేషణ, నిర్ధారణకు రావడం తదితర లక్షణాలు పెంపొందుతాయి.

3. మానవులను సామాజిక సమూహాలుగా ఐక్యపరిచే పవిత్ర విశ్వాసాలు, ఆచారాల వ్యవస్థే మతం...అని అన్నది?

1) డర్క్‌హోమ్ 2) జోసెఫ్ డి.నోవక్
3) పటేల్ కమిటీ 4) జాన్‌డ్యూయీ

సమాధానం: 1

వివరణ: శారీరక లక్షణాలు, తెలివితేటలు, వారసత్వ ప్రభావాలు తదితర అంశాలను భౌతికాంశాలుగా; మతం, కులం, సంస్కృతి, ఆర్థిక పరిస్థితులు, రాజకీయ పరిస్థితులు, సామాజిక వర్గాలు తదితర అంశాలను సాంఘిక అంశాలుగా చెప్పొచ్చు. ప్రస్తుతం సమాజ వికాసంలో సాంఘికాంశాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలో పాఠ్యప్రణాళిక, విద్యా లక్ష్యాలు, బోధన పద్ధతులు తదితరాలను సాంఘికాంశాలు శాసిస్తున్నాయి. ప్రస్తుతం సాంఘికశాస్త్ర అవగాహనకు వివిధ అంశాలు తోడ్పడుతున్నాయి. అవి...మతం, కులం, సామాజిక వర్గం, విజ్ఞానశాస్త్రం, రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు. వీటిలో మతానికి డర్క్‌హోమ్ ఆలోచనాత్మక నిర్వచనం ఇచ్చాడు.

4. 'పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు' అని చెప్పినవారు?

1) జాన్ వి.హైఖేలిన్ 2) సెకండరీ విద్యా కమిషన్
3) జాన్‌రస్కిన్ 4) జేమ్స్ హెమ్మింగ్స్

సమాధానం: 3

వివరణ: సమాజంలో ఒక సభ్యుడిగా మనిషి సముపార్జించుకున్న విజ్ఞానం, విశ్వాసం, కళ, నీతి సూత్రాలు, న్యాయం, ఆచారాలు, ఇతర సామర్థ్యాలు, అలవాట్లను మొత్తంగా కలిపి సంస్కృతిగా చెప్పొచ్చు. సాంఘికశాస్త్ర అవగాహనలో వివిధ సాంస్కృతిక అంశాలు, పాత్ర పోషిస్తాయి. ఈ క్రమంలోనే పిల్లలకు నిజాయితీని అలవరచడం విద్యాభ్యాసంలో తొలిమెట్టు అని ప్రముఖ బ్రిటిష్ సామాజికవేత్త జాన్ రస్కిన్(1819-1900) పేర్కొన్నాడు.

5. సామూహిక కృత్యమైన 'క్విజ్' ద్వారా సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థుల్లో పెంపొందించే అంశాలు?

1) విషయ పరిపుష్టి 2) పఠనాసక్తి
3) నైపుణ్యాభివృద్ధి 4) పైవన్నీ

సమాధానం: 4

వివరణ: సాంఘికశాస్త్రాలకు సమాజమే ఒక ప్రయోగశాల కాబట్టి పిల్లలు సమాజంలోని కుటుంబం, సామాజిక సంస్థలు, పాఠశాల ఉపాధ్యాయుడు, సమ వయస్కు బృందాలు, సహ విద్యార్థులు తదితరాల నుంచి ఎన్నో విషయాలు నేర్చుకుంటారు. అయితే ఆ విధంగా నేర్చుకునేందుకు ఉపాధ్యాయుడు అనువైన వాతావరణాన్ని ఏర్పరచాలి. క్విజ్; ఆల్బమ్/స్క్రాప్‌బుక్ తయారీ; స్టాంపులు, నాణేల సేకరణ; సాంఘికశాస్త్ర మేళాల నిర్వహణ; సామాజిక సేవా కార్యక్రమాలు; సాంఘికశాస్త్ర క్లబ్బులు తదితరాలను నిర్వహించాలి. ఈ కార్యక్రమాల నిర్వహణలో ఉపాధ్యాయుడు బోధకుడి పాత్ర నుంచి సహకారి, సహ అభ్యాసకుడి పాత్రను పోషించాల్సి ఉంటుంది. సామూహిక కృత్యాల్లో క్విజ్ కీలకమైనది. దీనివల్ల విద్యార్థుల్లో విషయ పరిపుష్టి, పఠనాసక్తి, నైపుణ్యాభివృద్ధితో పాటు బృందాల మధ్య పోటీతత్వం పెంపొందించవచ్చు. విద్యార్థుల్లో దాగియున్న అంతర్గత శక్తి సామర్థ్యాలను వెలికితీయొచ్చు. అదే విధంగా అభ్యసనలో యాంత్రికతను దూరం చేయొచ్చు.

6. సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు ఇటీవల ఆంధ్రజ్యోతి పత్రికలో సింగరేణి బొగ్గు గనులకు సంబంధించి ప్రచురితమైన ఓ చిత్రాన్ని విద్యార్థులకు చూపిస్తూ...దానిపై ప్రశ్నలు అడిగాడు. విషయాధారిత ఉపగమంలో ఈ ప్రశ్నలు ఏ రకానికి సంబంధించినవి?

1) అనుమతి ప్రశ్నలు 2) వ్యాఖ్యాన ప్రశ్నలు
3) బదిలీ ప్రశ్నలు 4) పరికల్పన గురించి ప్రశ్నలు

సమాధానం: 1

వివరణ: విచారణాధారిత ఉపగమంలో ఉపాధ్యాయుడు కేవలం సౌకర్యకర్తగా ఉంటూ, విద్యార్థిలో రేకెత్తిన భావ సంచయనాన్ని, క్రమబద్ధ క్షేత్ర నియమాలతో అనుసంధానం తదితరాల ద్వారా సక్రమ అభ్యసన జరిగేందుకు కృషిచేస్తాడు. ప్రశ్నలు సొంత పరిశోధనకు గుండెకాయలాంటివి. ప్రశ్నలు సంప్రదాయ తరగతిలో ఒక భాగం. ప్రశ్నాపద్ధతులు విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపుదలకు ఉపయోగకరంగా ఉండాలి. విషయాధారిత ఉపగమంలో నాలుగు రకాల ప్రశ్నలను పేర్కొన్నారు. అవి... 1. అనుమతి ప్రశ్నలు; 2. వ్యాఖ్యాన ప్రశ్నలు; 3. బదిలీ ప్రశ్నలు; 4. పరికల్పన గురించి ప్రశ్నలు. అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా అనుమతి ప్రశ్నలుంటాయి. ఈ రకం ప్రశ్నల ద్వారా విద్యార్థులు తక్షణమే జ్ఞానార్జన చేస్తారు.

7. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై ఆధారపడిన సాంఘిక జట్టుపనిలోని విధానం?

1) నివారణ పద్ధతి(Remidial Model)
2. అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి(Reciprocal or Mediatory Model)
3. అభివృద్ధి పద్ధతి(Development Model)
4. సాంఘిక లక్ష్య పద్ధతి(Social Goal Model)

సమాధానం: 3

వివరణ: వ్యక్తి సొంతంగా నిర్వహించిన సామాజిక పనికంటే సామూహికంగా లేదా జట్టుగా చేసిన పని ఫలితం ఎక్కువగా ఉంటుంది. జట్టుపని వల్ల నైపుణ్యాలు ఎక్కువగా అభివృద్ధి చెందుతాయి. సాంఘిక జట్టుపనిలో నాలుగు విధానాలున్నాయి. అవి.. 1) నివారణ పద్ధతి 2) అన్యోన్య లేదా మధ్యవర్తిత్వ పద్ధతి 3) అభివృద్ధి పద్ధతి 4) సాంఘిక లక్ష్య పద్ధతి. ఎరిక్సన్ మనోవైజ్ఞానిక భావాలపై అభివృద్ధి పద్ధతి ఆధారపడి ఉంటుంది. ఇది బృంద వైశిష్ట్యాలు, సంఘర్షణ సూత్రంపై నిర్దిష్టత కలిగి ఉంటుంది. బృందాలు పూర్తి స్వేచ్ఛ కలిగి, ఏకచ్ఛత్రాధిపత్యం కలిగి ఉంటాయి. బృందాల్లోనివారు ఆయా సంఘాల్లోని భావాలకు అనుగుణంగా ప్రవర్తిస్తారు. లక్ష్యాల సాధనకు అభివృద్ధి పథంలో పయనిస్తారు.

8. భారతదేశ జీవ నదులు అనే పాఠ్యాంశ బోధనలో భాగంగా ఉపాధ్యాయుడు ఓ వీడియో ఆధారంగా బోధిస్తున్నాడు. ఇది సాంఘిక శాస్త్ర బోధనావనరుల్లో ఏ రకమైన వనరు?

1) భౌతిక వనరు 2) లిఖిత/అలిఖిత వనరు
3) ద్వితీయ వనరు 4) ఏదీకాదు

సమాధానం: 2

వివరణ: సాంఘికశాస్త్ర బోధన వనరులను ప్రధానంగా రెండు రకాలు విభజించొచ్చు. అవి... 1. ప్రాథమిక వనరులు(Primary Sources), 2. ద్వితీయ వనరులు(Secondary Sources). ప్రాథమిక వనరుల్లో భౌతిక వనరులు, లిఖిత/అలిఖిత వనరులు ఉంటాయి. కట్టడాలు, దేవాలయాలు, మ్యూజియాలు, కళాకృతులు, పాత్రలు తదితరాలు భౌతిక వనరుల కిందకు వస్తాయి. డైరీలు, ఉపన్యాసాలు, మౌఖిక చరిత్రలు, ఆడియో, వీడియో రికార్డింగ్, జనాభా రికార్డులు, చాయాచిత్రాలు, పోస్టరులు తదితరాలను లిఖిత/అలిఖిత వనరులుగా చెప్పొచ్చు.

9. భారతదేశాన్ని సందర్శించిన మొదటి విదేశీ యాత్రికుడు మెగస్తనీస్ కాగా, మనదేశాన్ని సందర్శించిన తొలి చైనా యాత్రికుడు ఎవరు?

1) ఫాహియాన్ 2) హుయాత్సాంగ్
3) అల్‌బరూని 4) మార్కోపోలో

సమాధానం: 1

వివరణ: బౌద్ధమత గ్రంథాల్లో నిక్షిప్తమైయున్న భారతీయ సంప్రదాయాల గురించి తెలుసుకునేందుకు, వాస్తవ నిరూపణల కోసం ఫాహియాన్ క్రీ.శ.399లో గుప్తుల కాలంలో దేశంలో పర్యటించాడు. భారత్‌లోని తన అనుభవాలను, భారతీయ తత్వశాస్త్ర గొప్పతనాన్ని తన 'ప్రయాణ దర్శిని'లో రాశాడు. రెండో చంద్రగుప్త మౌర్యుని కాలంలో న్యాయం, ప్రజలపై రాజుల బాధ్యతలు తదితర అంశాలను క్షుణ్నంగా వివరించాడు. ఫాహియాన్ 'ప్రయాణ దర్శిని'ని బౌద్ధమత ఇతిహాసంగా కూడా చెప్పొచ్చు.

10. రాష్ట్రంలో 2012-17 మధ్యకాలంలో పప్పుధాన్యాల ఉత్పత్తి గురించి బోధించేందుకు ఉపాధ్యాయుడికి అనువుగా ఉండే గ్రాఫ్‌లు?

1) లైన్ గ్రాఫ్‌లు 2) బార్ గ్రాఫ్‌లు
3) సర్కిల్ గ్రాఫ్‌లు 4) చిత్రాల గ్రాఫ్‌లు

సమాధానం: 2

వివరణ: గణాంక పట్టికల వివరాలను విద్యార్థులకు వివరించడానికి గీతలు లేదా చుక్కల ద్వారా చూపే రేఖాచిత్రాలను గ్రాఫులంటారు. గ్రాఫుల్లో లైన్ గ్రాఫ్‌లు, బార్ గ్రాఫ్‌లు, సర్కిల్ గ్రాఫ్‌లు, చిత్రాల గ్రాఫ్‌లు, ప్లానల్ గ్రాఫ్‌లు ఉంటాయి. నిలువుగా లేదా అడ్డంగా పొడవైన స్తంభంలాంటి గీతల ద్వారా ఒక అంశంలో క్రమానుగత అభివృద్ధి లేదా మార్పులను బార్‌గ్రాఫ్‌ల ద్వారా చూపించవచ్చు.

11. విషయాధారిత వాదాన్ని ప్రతిపాదించినవారు?

1) రోజర్ శాంక్, అతని శిష్యబృందం
2) జాన్‌డ్యూయీ, అగస్టన్
3) యశ్‌పాల్ కమిటీ
4) సెకండరీ విద్యా కమిషన్

సమాధానం: 1

వివరణ: గత సమస్యల సాధన అనుభవం ద్వారా కొత్త సమస్యలను సాధించడం విషయాధారిత వాదం. ఇది కేవలం కంప్యూటర్ ఆధారిత సమస్యల సాధనకే కాకుండా, నిత్యజీవితంలో మనిషికి ఎదురయ్యే అన్ని రకాల సాధనకు ఉపయోగపడుతుంది. వ్యక్తిగతంగా గతంలో పొందిన అనుభవాల ఆధారంగా విషయాధారిత వాదం కొత్త సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ వాదాన్ని 1980లో రోజర్‌శాంక్, ఆయన శిష్యబృందం ప్రతిపాదించారు.

- అశోకరాణి వడ్లమూరి, ప్రభుత్వ ఉపాధ్యాయిని.

అలోవేరా డ్రింక్

స్వయం ఉపాధి



సామాజిక, ఆర్థిక అభివృద్ధితో ప్రజల అలవాట్లు, ప్రాధాన్యాలు మారడం సహజం. ఆరోగ్యంపై శ్రద్ధ ఫలితంగా శుచికరమైన ఆహారం, పానీయాలకు ప్రాధాన్యం పెరుగుతోంది. అందువల్లనే మనందరం కలబందగా పిలిచే 'అలోవేరా' ఆరోగ్య, సౌందర్య పరిరక్షణ, ఇతర ఉత్పత్తులకు డిమాండ్ క్రమేణా పెరుగుతోంది. నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఉత్పత్తులు అందుబాటులో ఉంటే అవసరమైతే అధిక ధరలు చెల్లించి అయినా ఉపయోగించడానికి నేటి వినియోగదారులు వెనుకాడటం లేదు.

కలబంద ప్రయోజనాలు

శరీరంలోని విష పదార్థాలను బయటకు పంపుతుంది, రోగనిరోధకశక్తిని వృద్ధి పరుస్తుంది. ఆల్కనైజింగ్ ప్రభావం వల్ల జీర్ణవ్యవస్థ వృద్ధి చెందుతుంది. అజీర్తి సమస్యను నివారిస్తుంది. మధుమేహాన్ని నియంత్రిస్తుంది. వడదెబ్బ, కాలిన గాయాలు పొడిచర్మం వల్ల సమస్యలను నివారిస్తుంది. నోటి సంబంధ వ్యాధులను నివారిస్తుంది. చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. పోషక విలువలను పెంచుతుంది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీగా పనిచేస్తుంది. శరీర వృద్ధికి తోడ్పడుతుంది. అవసరమైన విటమిన్లను శరీరానికి అందిస్తుంది. క్యాన్సర్ రాకుండా నిరోధిస్తుంది. కాలేయాన్ని సమర్థంగా పనిచేయిస్తుంది.

అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉండటంతో అలోవేరా డ్రింక్‌ను ప్రతిరోజూ తీసుకుని ఆరోగ్యాన్ని వృద్ధి చేసుకోవచ్చు.

రెడీ టు డ్రింక్ / సర్వ్ జ్యూస్

సింథటిక్ శీతల పానీయాల్లో అధికశాతం పెస్టిసైడ్స్ ఉంటున్నాయని, అవి ఆరోగ్యానికి హానికరంగా మారుతున్నాయని అనేక స్వచ్ఛంధ సేవా సంస్థలు ఆధారాలతో సహా నిరూపిస్తున్నాయి. దాంతో ప్రజల్లోనూ వాటిపై వ్యతిరేకత వస్తున్నది. అందువల్ల నాణ్యమైన ముడి పదార్థాలతో రుచికరమైన రెడీ టు డ్రింక్ / సర్వ్ కలబంద పానీయం మంచి ప్రత్యామ్నాయ శీతల పానీయం అవుతోంది.

తయారీ విధానం

నాణ్యమైన అలోవేరా జ్యూస్‌ను సేకరించాలి. ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అనుసరించి దానిని రెడీ టు సర్వ్ అలోవేరా జ్యూస్‌గా తయారు చేయవచ్చు. ప్యూర్ కలబంద జ్యూస్‌తోపాటు మామిడి, స్ట్రాబెర్రీ, లిచీ, దానిమ్మ, ఇతర పండ్ల ఫ్లేవర్స్‌ను కూడా చేర్చవచ్చు. సహజ ఆహార రంగులు, ప్రిజర్వేటివ్స్‌లతో రుచికరమైన, ఆరోగ్యకరమైన అలోవేరా జ్యూస్ తయారుచేయవచ్చు. ఒకసారి తాగడానికి వీలుగా 250 మి.లీ. పరిమాణంలో బాటిలింగ్ చేయడంతోపాటు, ఇంట్లో ఫ్రిజ్‌లో ఉంచుకొని తాగడానికి వీలుగా ఒక లీటరు బాటిల్స్ కూడా ప్యాకింగ్ చేసి మార్కెట్‌కు పంపవచ్చు.

అవసరమైన యంత్రపరికరాలు

సుగర్ సిరప్ తయారీ యంత్రం, మిక్సింగ్ ట్యాంక్, పాశ్చరైజర్, బాటిలింగ్ యంత్రం, వర్కింగ్ టేబుల్స్, ఎస్ఎస్ పాత్రలు మొదలైనవి.

ముడి పదార్థాలు

ఫుడ్ గ్రేడ్, ఆర్గానిక్ అలోవేరా జ్యూస్ (ఫైబర్ లేకుండా, పల్స్‌ఫైబర్ కూడిన), నేచురల్ ఫ్రూట్ ఫ్లేవర్స్, కలర్స్, ప్రిజర్వేటివ్స్, బాటిల్స్, లేబుల్స్, కార్టూన్ బాక్సులు మొదలైనవి.

మార్కెట్ అవకాశాలు

నాణ్యమైన పద్ధతిలో తయారుచేసిన కలబంద జ్యూస్‌కు వినియోగదారుల ఆదరణ ఉంటుంది. పాన్‌షాపులు, కిరణా, సూపర్ మార్కెట్స్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంచడం అవసరం. ఆన్‌లైన్ విధానంలో కూడా మార్కెటింగ్ చేసుకోవాల్సి ఉంటుంది. నాణ్యమైన నూతన ఆహార ఉత్పత్తుల తయారీ పరిశ్రమ పై ఆసక్తి ఉన్న యువతకు రెడీ టు డ్రింక్ / సర్వ్ అలోవేరా జ్యూస్ పరిశ్రమ మంచి స్వయంఉపాధి అవుతుంది.



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

పరిశ్రమ వ్యయం

ఉత్పత్తి సామర్థ్యం: వెయ్యి లీటర్లు / రోజుకు
పరిశ్రమ వ్యయం: రూ.35 లక్షలు

Why was the speaker happy?

UNIT -2 : WIT AND HUMOUR

Reading Comprehension

Read the following passages and answer the questions

1) I am wondering if they'll come at all.
 a) Who is the speaker of these lines ?
 Ans: Mr. Henry slater
 b) Whom does 'they' denote?
 Ans: Elizabeth and Ben Jordan
 c) Why did the speaker doubt about their arrival ?
 Ans: Because Mrs. Slater fought with Elizabeth earlier

2) They'll Stretch, won't they?
 a) Who is the speaker ?
 Ans: Mrs.Slater
 b) Who are these words addressed ?
 Ans: Mr. Slater
 c) What does 'they' denote ?
 Ans: Abel's slippers

3) What are they coming for? They have not been here for ages.
 a) What does 'for ages' mean?
 Ans: for so long
 b) 'They refer to ? '
 Ans: Mr and Mrs Jordan

4) Are you planning to pinch it ?
 a) Who is the speaker ?
 Ans: Victoria
 b)It refers to _______?
 Ans: Abel's bureau

5) I told him to put them on to stretch them; they were that new and hard
 a) Which phrase gives the meaning to wear ?
 Ans: put on
 b) Who is the speaker ?
 Ans: Amelia Slater
 c) Who had to put them on?
 Ans: Mr. Slater

6) Oh, grandpa, I'm so glad your are not dead!
 a) Who said this ?
 Ans: Victoria
 b) Why was the speaker happy?
 Ans: Because her grandpa was not dead
 c) Why was it assumed that grandpa was dead?
 Ans: Because grandpa was not moving

7) It didn't take you long to start dividing my things between you. I'll tell you what I am going to do. Since your mother died, I have lived part of time with you, Amelia, and part with you, Lizzie.
 a) Who shared the things between them?
 Ans: Amelia ad Elizabeth
 b) Why did they share things?
 Ans: Because they thought that their father died
 c) Whose mother died ?
 Ans: The mother of Amelia and Elizabeth

8) 'When I catch him, I'll tie him up under the tree all night.' He muttered to himself.
 a) Who is the speaker ?
 Ans: The potter
 b) Whom did he want to catch ?
 Ans: The donkey
 c) What did he want to do with him?
 Ans: He wanted to tie him up under the tree all night

9) 'Oh, how tall he is !' sighed the potter. 'I shall never be able to climb on his back.'
 a) Who is tall ?
 Ans: The horse
 b) Why did the potter sigh ?
 Ans: Because he found that the horse was tall and he couldn't climb it.

10) "Look how humble he is !" they said to each other
 a) Who does 'they' refer to ?
 Ans: People
 b) Who is humble ?
 Ans: The Potter
 c) Why did they think that he is humble?
 Ans: Because he was coming to the king on foot

SYNONYMS

Vigorous	-	Healthy, Strong, energetic
Plump	-	round, chubby
Vulgar	-	mean, paltry, rude
Precocious	-	Talented, premature
Amazed	-	surprised, wondered
Droop	-	sink, bend
Suppose	-	think
Briskly	-	quickly
Stretch	-	pull, magnify
Startled`	-	surprised, amazed
Stupefied	-	shocked, surprised
Daft	-	crazy, foolish
Shabby	-	poor, miserable

10th English



Pinch	-	steal, remove
Fetch	-	bring
Appeal	-	request, plea
Stout	-	thick, strong
Complacent	-	insensible, apathetic
Solemnly	-	seriously, sincerely
Merry	-	happy, pleasant
Annoy	-	make angry, irritate
Swindling	-	fleecing, cheating
Certain	-	sure
Reluctantly	-	unwillingly
Transfixed	-	shocked, surprised
Chuckling	-	laughing, giggling
Obviously	-	clearly
Gingerly	-	carefully, cautiously
Retreats	-	goes back, backward
Sneaked	-	enter quickly, approach stealthily
Tom foolery	-	silly behavior
Fancy	-	desire
Realize	-	understand
Pause	-	silence, stop

ANTONYMS

Upstairs	x	downstairs
Heavy	x	light
Open	x	close
Reveal	x	conceal
Gay	x	sad, unpleasant
Malicious	x	loving, unmalicious
Vigorous	x	dull, lethargic
Suddenly	x	gradually
Clings	x	separate, unsticking
Dead	x	alive
Crazy	x	realistic, practical
Like	x	dislike
Timidly	x	bravely
Certain	x	uncertain
Valuable	x	cheap inexpensive
Purpose	x	casual
Annoy	x	soothe, comfort
Pick	x	drop
Rises	x	falls
Last	x	first
Silly	x	serious
Reluctantly	x	unwillingly
Handsome	x	ugly
Always	x	never
Complete	x	incomplete
Jolly	x	serious
Worth	x	demerit
Merry	x	unhappy
Thoughtful	x	thoughtless
Honourable	x	dishonourable
Particular	x	general
Well	x	unwell
Appears	x	disappears
Fasten	x	open, detach
Front	x	back
Delicate	x	strong, sturdy
Welcome	x	farewell
Daft	x	balanced
Precocious	x	late, dull

PHRASAL VERBS

1) Call into : invite a person to come to a place. Ex: He called me into the room and beat me
2) Be off : go away. Ex: Be off immediately! Don't show your face
3) Talk over : speak about something Ex: He often talks over his business
4) Break down: stop functioning Ex: The truck broke down in the middle of the road
5) Arrange with : plan to include something Ex: I arranged with the company for better salary
6) Get rid of : to stop / avoid Ex: you should get rid of your bad habits
7) Get off : take off Ex: He got off his shirt and jumped in to the wall
8) Take off : remove Ex: He took off clothes before going to bed
9) Run up : move fast to a place Ex: she ran up to school as it was late
10) Stagger in : walk unsteadily Ex; The drunken man staggered in and fell down
11) Put up with : to tolerate Ex: I can't put up with his rude behavior.
12) Turn over: keep someone under the control of Ex: The president asked the clerk to turn over all the records.
13) Pick up : collect, gather Ex: He picked up the pebbles along the river.



O.Srinivasa Reddy
Sr.faculty
seenu2013@gmail.com

IDIOMS & PHRASES

1) The dear departed : The dead person
 I donated new clothes in memory of 'the dear departed ' in my family.
2) Get one's own way : To convince other people to do what one wants.
 He is so clever that he gets his own way in everything.
3) For ages: for a long time
 She hasn't come her for ages
4) Set foot : Enter
 He urged her to set foot in the business
5) Drive a hard bargain : Work hard to negotiate a deal
 She is such a practical minded person that she drives a hard bargain
6) Get one's eye : Look at
 They get their eye on money
7) Give away : Give without expecting anything in return
 He often gives away old clothes to orphans
8) On purpose : Intentionally / Deliberately
 He didn't come to the party on purpose
9) Nothing short of : Equal to
 Her might is nothing short of a lion's
10) For certain : Surely
 For certain, this book is very useful.

ఫెలోషిప్స్

ఖొరానా ప్రోగ్రాం ఫర్ స్కాలర్స్-2018

భారత ప్రభుత్వ బయోటెక్నాలజీ విభాగం ఇండో - యుఎస్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫోరం(ఐయుఎస్ఎస్‌టిఎఫ్), ఫార్వర్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఖొరానా ప్రోగ్రాంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

ఫెలోషిప్: ఎంపికైన అభ్యర్థులకు అమెరికాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా పరిశోధన అవకాశం కల్పిస్తారు. స్టయిపెండ్‌తో పాటు విమాన చార్జీలు చెల్లిస్తారు.

ప్రోగ్రాం కాలవ్యవధి:
2018 సమ్మర్ ప్రోగ్రాంలో భాగంగా 10 - 12 వారాలు.

అర్హత: బయోటెక్నాలజీ ఒక సబ్జెక్టుగా చదువుతున్న బిటెక్/ఎమ్మెస్సీ/ఎంబిబిఎస్/బిఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు అర్హులు.

ఎంపిక: ఐయుఎస్ఎస్‌టిఎఫ్ నిబంధనల ప్రకారం

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా

చివరి తేదీ: 2018 జనవరి 31

వెబ్‌సైట్: http://iusstf.org/

నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్

హైదరాబాద్‌లోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్స్ (ఎన్‌సిఆర్ఐ) రూరల్ స్టడీస్‌లో పరిశోధన చేసే అభ్యర్థుల నుంచి ఫెలోషిప్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

డాక్టొరల్ ఫెలోషిప్స్ ఇన్ రూరల్ స్టడీస్

కాల వ్యవధి: మూడు సంవత్సరాలు

ఫెలోషిప్: నెలకు రూ.15,000తో పాటు కంటింజెన్సీ గ్రాంటు కింద సంవత్సరానికి రూ.15,000 చెల్లిస్తారు.

విభాగాలు: రూరల్ మేనేజ్‌మెంట్, రూరల్ కమ్యూనికేషన్, రూరల్ టూరిజం, రూరల్ ఎంట్రప్రెన్యూర్‌షిప్, రూరల్ సోషల్‌వర్క్/సోషియాలజీ, రూరల్ ఎడ్యుకేషన్, ఇతర విభాగాలు.

అర్హత: సంబంధిత విభాగాల్లో ఏదైనా సంస్థలో పిహెచ్‌డి చేసేందుకు దరఖాస్తు చేసుకొన్న అభ్యర్థులు అర్హులు. పీజీ/నెట్/స్లెట్/ఎంఫిల్ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్. ఒక కాపీని ఇమెయిల్ చేయాలి.

చివరి తేదీ: 2018 జనవరి 25

చిరునామా: Member Secretary, NCRI, #5-10-174, Shakar Bhavan, Ground Floor, Basheerbagh, Hyderabad -500004.

ఇమెయిల్: fellowship.ncri@gmail.com

వెబ్‌సైట్: http://www.ncri.in/

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 1, 7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): కృషి రంగంలో లక్ష్యాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.



మిథునరాశి: (మే21-జూన్21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మరమ్మతులకు, సమీక్షలకు అనుకూలం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంభాషణలు, మెయిల్స్ ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు. వినోదాల కోసం ఖర్చు చేస్తారు. ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వస్తువుల కొనుగోలులో నాణ్యత గమనించాలి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వేడుకల్లో పాల్గొంటారు. సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఉల్లాసంగా ఉంటుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అదనపు ఆదాయం అందుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విరామ కాలక్షేలపాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, సమావేశాల్లో పాల్గొంటారు. ఆర్థిక విషయాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. రుణాలు మంజూరవుతాయి. చందాలు, విరాళాలకు ఖర్చు చేస్తారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): స్నేహానుబంధాలు బలపడతాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సిటీ డైరీ 2018

మారథాన్
విషయం: అమరావతి మారథాన్
సమయం: ఉదయం 5.45 గంటలకు
వేదిక: ఇందిరాగాంధీ స్టేడియం

జన్మభూమి
విషయం: జన్మభూమి
సమయం:ఉదయం 9 గంటలకు
వేదిక: 14వ డివిజన్, రామలింగేశ్వరనగర్
సమయం: 10 గంటలకు
వేదిక: 26వ డివిజన్ షాదీఖానా
సమయం:మధ్యాహ్నం 12 గంటలకు
వేదిక: 33వ డివిజన్ మర్రిచెట్టు, విద్యాధరపురం

ర్యాలీ
విషయం: ఏఐటీయుసీ రాష్ట్రసమితి నూతన కార్యాలయం ప్రారంభం,ర్యాలీ
సమయం:ఉదయం 10 గంటలకు
వేదిక: గొల్లపూడి

సంబరం
విషయం: చిల్లపల్లి వినియోగదారుల వార్షిక సంబరం
సమయం:ఉదయం 11.30 గంటలకు
వేదిక: చిల్లపల్లి షాపింగ్ మాల్, బీసెంట్ రోడ్డు



ఇంజినీర్‌కా మహాసంగ్రామ్ చెక్కు అందుకుంటున్న మహ్మాద్ అబ్దుల్ ఖుద్దూస్

ఉషారామాలో ముగిసిన యువజనోత్సవాలు

తేలప్రోలు(ఉంగుటూరు) జనవరి 6: తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న రెండు రోజుల యువజనోత్సవాలు యువర్ ఫెస్ట్- 2018 శనివారం ఉత్సాహంగా ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ సుంకర రాంబ్రహ్మం మాట్లాడుతూ విద్యార్థులను సంపూర్ణ వ్యక్తిత్వం కలవారిగా తీర్చిదిద్దే లక్ష్యంతో యువజనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఉషారామా ఐటీ విద్యార్థి మహ్మాద్ అబ్దుల్ ఖుద్దూస్ ప్రతిష్టాత్మకమైన ఇంజినీర్ కా మహాసంగ్రామ్ విజేతగా నిలిచి రూ.50వేలు బహుమతిగా అందుకున్నాడు. రెండో బహుమతి విఘ్నేష్ రూ.25వేలు, మూడో బహుమతి ధనేకుల కళాశాలకు చెందిన జాహ్నవి రూ.15వేలు గెలుచుకుంది.

మిస్టర్ ఫర్ ఫెక్ట్ విజేతగా బి.దివ్యరాజా(వికాస్ కళాశాల), స్పాట్ ఫొటోగ్రఫీలో ఎ.వెంకట్(గుడివాడ వికేఆర్ విఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాల), పాటల పోటీల్లో బి.జి. విక్రాంత్(ఏలూరు ఇంజినీరింగ్ కళాశాల), ఎ.ఐశ్వర్య(అమృత సాయి కళాశాల), తెలుగు వెలుగు పోటీల్లో షేక్ సుహేల్, షార్ట్ ఫిల్మ్‌లో ఉషారామాకు చెందిన ఎం.వెంకట్‌సాయి కుమార్ విజేతగా నిలిచారు. డ్యాన్స్‌లో పి.కృష్ణమూర్తి (ఆంధ్రాలయోలా ఇంజినీరింగ్ కళాశాల), ఉషారామాకు చెందిన బి.సాయిలక్ష్మి విజేతగా నిలిచారు. తెలుగు అమ్మాయి పోటీలో వి.మానస మొదటి బహుమతి, ఎ.నిత్యసహస్ర రెండో బహుమతి, పి.మానుష మూడో బహుమతి గెలుచుకున్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకేఎస్వీ ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మదన్ మోహన్, యువర్ ఫెస్ట్ కన్వీనర్ వై.వరప్రసాద్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు నేడు

విజయవాడ, జనవరి 6(ఆంధ్రజ్యోతి): అమరావతి మారథాన్ రన్ సందర్భంగా నగరంలో ఆదివారం ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. మారథాన్ రన్ ముగిసే వరకు వీటిని అమలు చేస్తారు.

- బెంజ్‌సర్కిల్ నుంచి వన్ టౌన్ వైపు వెళ్లే వాహనాలు నిర్మలా కాన్వెంట్, పిన్నమనేని పాలీ క్లినిక్ రోడ్డు, శిఖామణి సెంటర్, రెడ్ సర్కిల్, సివిల్ కోర్టులు, చల్లపల్లి బంగ్లా, రైల్వేస్టేషన్, ప్రకాశం పంతులు విగ్రహం, లోబ్రిడ్జి మీదుగా కాళేశ్వరరావు మార్కెట్‌కు వెళ్లాలి.
- వన్‌టౌన్ నుంచి బెంజ్‌సర్కిల్ వైపు వెళ్లే వాహనాలు లోబ్రిడ్జి, ప్రకాశం విగ్రహం, ప్రభుత్వ పాత ఆస్పత్రి, ఏలూరు లాకులు, అలంకార్ సెంటర్, లెనిన్ సెంటర్, ఏలూరు రోడ్డు, చుట్టుగుంట, నైస్ బార్ జంక్షన్, మధు గార్డెన్స్, సిద్ధార్థ కళాశాల జంక్షన్, పాలీ క్లినిక్ రోడ్డు నుంచి నిర్మలా కాన్వెంట్‌కు చేరుకోవాలి.
- బస్టాండ్ - బెంజ్ సర్కిల్, - బస్టాండ్ వైపు వెళ్లే వాహనాలు స్క్రూబ్రిడ్జి, జాతీయ రహదారి, కృష్ణలంక పోలీస్‌స్టేషన్ బస్‌స్టేషన్‌కు చేరుకోవాలి.
- బస్టాండ్, కృష్ణలంక, రాణిగారితోట నుంచి ఏలూరు రోడ్డుపైకి వెళ్లే వాహనాలు బెంజ్‌సర్కిల్, నిర్మలా కాన్వెంట్, పిన్నమనేని పాలీ క్లినిక్ మీదుగా ఏలూరు రోడ్డుకు చేరుకోవాలి.
- వెటర్నరీ జంక్షన్, నేతాజీ బ్రిడ్జి మీదుగా వచ్చే వాహనాలను వాటర్ ట్యాంక్ రోడ్డు, శిఖామణి రోడ్డులోకి అనుమతిస్తారు.
- నందిగామ, జగ్గయ్యపేట వైపు వెళ్లే ఆర్టీసు బస్సులు ఉదయం నాలుగు నుంచి ఆర్టీసీ బస్‌స్టాండ్ నుంచి, పది గంటల వరకు కాళేశ్వరరావు మార్కెట్ నుంచి బయలుదేరుతాయి.
- మారథాన్‌లో పాల్గొనడానికి గుంటూరు వైపు నుంచి వచ్చే వారు వారధి మీదుగా నగరంలోకి రావాలి.

పార్కింగ్ ప్రదేశాలు ఇవే

- స్వరాజ్యమైదానం, బిషప్ అజరయ్య ఉన్నత పాఠశాల
- ప్రముఖుల వాహనాలను పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో నిలుపుదల చేసుకోవాలి.

సినిమా గైడ్

అలంకార్	అమెజాన్ అడ్వెంచర్
అన్నపూర్ణ	హలో
అప్సర	ఎంసీఏ
శ్రీదుర్గాకళామందిర్	తల్లిదండ్రులు
జయరామ్	ప్రాజెక్ట్ జడ్
కళ్యాణచక్రవర్తి	రాజా ది గ్రేట్
కపర్థి	ఫిదా
నవరంగ్	ఇన్సిడియస్
నీలిమ	2 కంట్రీస్
రాజ్	ఎంసీఏ
రామ్‌గోపాల్	అమెజాన్ అడ్వెంచర్
రాజకుమారి	ఎంసీఏ
రాఘవేంద్ర	ఎంసీఏ
స్వర్ణప్యాలెస్	2 కంట్రీస్
శకుంతల	మళ్లీ రావా
శైలజ	జూమంజి
శ్రీనివాసమహల్	2 కంట్రీస్
స్వాతి	ఒక్క క్షణం
సౌమ్య	సారథి
వెంకటేశ్వరప్యాలెస్	ఖాకీ
వెంకటస్వర్ణ ప్యాలెస్	ఒక్కక్షణం
యువరాజ్	జూమంజి/ఇన్సిడియస్

పాయకాపురం

రవీంద్ర సినిమాస్	ఎంసీఏ/ హలో/అమెజాన్ అడ్వెంచర్
స్వర్ణలక్ష్మి	ఒక్కక్షణం
శ్రీవెంకటేశ్వరడీలక్స్	2 కంట్రీస్

పటమట

దుర్గామహల్	గృహం
రామకృష్ణ	ది లాస్ట్ హర్రర్
వినాయక్	ఎంసీఏ
విజయలక్ష్మి (కానూరు)	ఎంసీఏ

పోరంకి

బాలాజీ సినీవిల్లా	హలో
వెంకటకృష్ణ	ఎంసీఏ
శ్రీనివాస	2 కంట్రీస్

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	ఎంసీఏ
శ్రీచంద్ర	ఇది నా ప్రేమకథ
శ్రీరామచంద్ర	దేవిశ్రీ ప్రసాద్

గన్నవరం

శాంతి	ఒక్క క్షణం
శ్రీవెంకటేశ్వర	2 కంట్రీస్

ఇబ్రహీంపట్నం

బాలాజీ	ఒక్క క్షణం
శ్రీ స్వర్ణ సినీమ్యాక్స్	2 కంట్రీస్/ఇన్సిడియస్
శివకృష్ణ(కొండపల్లి)	ఎంసీఏ

ఊర్వశి ఐనాక్స్: ఇన్సిడియస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ
మీరజ్ సినిమాస్: అమెజాన్ అడ్వెంచర్, ఒక్కక్షణం, జూమంజి, ఎంసీఏ, హలో, ఇన్సిడియస్
వై స్క్రీన్స్: అమెజాన్ అడ్వెంచర్, హలో, 2 కంట్రీస్, ఎంసీఏ, ఒక్కక్షణం
పీవీఆర్ సినిమాస్: ఎంసీఏ, ఒక్కక్షణం, జూమంజి, హలో, అమెజాన్ అడ్వెంచర్, ఇన్సిడియస్, టైగర్ జిందాహై
క్యాపిటల్ సినిమాస్: జూమంజి, ఇన్సిడియస్, ఒక్కక్షణం, హలో, ఎంసీఏ, మళ్లీ రావా, అమెజాన్ అడ్వెంచర్, టైగర్ జిందాహై, ప్రాజెక్ట్-జడ్, ఖోఖో, పిచ్ పర్‌ఫెక్ట్
ఎల్ఈపీఎల్ ఐనాక్స్: ఒక్కక్షణం, ఇన్సిడియస్, ఎంసీఏ, జూమంజి, టైగర్ జిందాహై, హలో, అమెజాన్ అడ్వెంచర్

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)

బ్రాయిలర్ బర్డ్	88, 95, 105
చికెన్ విత్ స్కిన్	170
చికెన్ స్కిన్‌లెస్	180

వెన్‌కాబ్ (రూపాయల్లో)

ఫారం ధర	86
రిటైల్ ధర	108
చికెన్ విత్ స్కిన్	157
చికెన్‌స్కిన్‌లెస్	178

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.96

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,04,000
బిస్కెట్ బంగారం	
22 క్యారెట్లు (10గ్రా)	రూ.28,300
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402

కొత్త మీ-సేవ సెంటర్లకు 154 మంది ఎంపిక

పటమట, జనవరి 6: జిల్లాలోని ప్రతిగ్రామ పంచాయతీలో కొత్త మీసేవ సెంటర్లు ఏర్పాటు చేయటానికి గత ఏడాది నోటిఫికేషన్ వెలువడింది. మొత్తం 1167 అర్జీదారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. పదో తరగతి మార్కుల ఆధారంగా, కంప్యూటర్ నైపుణ్య పరీక్ష ఆధారంగా 154 మందిని ఎంపిక చేశారు. వారి వివరాలను krishna.nic.in వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. ఎంపికైన అభ్యర్థులు వివరాల కోసం జిల్లా శ్రీవెన్ ఇన్ఫో కో-ఆర్డినేటర్‌ను 8978900232 నంబర్‌లో సంప్రదించాలని జిల్లా కలెక్టరు కార్యాలయం ఒక ప్రకటనలో శనివారం తెలిపింది.

మహిళా మానసిక వికాసానికి తరుణీ తరంగాలు

- ఫిబ్రవరి 5, 6 తేదీల్లో సిద్ధార్థ కళాశాలలో ఫెస్ట్

గవర్నర్‌పేట, జనవరి 6: మహిళల్లో ఉన్న సృనాత్మకతను వెలికితీసేందుకు, వారికి మానసిక వికాసం, ఆత్మస్థైర్యం పెంపొందించేందుకు తరుణి తరంగాలు మహిళా ఫెస్ట్ వేదిక కానుందని నిర్వహణ కమిటీ ప్రధాన కార్యదర్శి డి. రమాదేవి తెలిపారు. శుక్రవారం ఎంజీ రోడ్డులోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఫిబ్రవరి 5, 6 తేదీల్లో విజయవాడలోని సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో ఈ ఫెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు ఉంటాయన్నారు. విద్యావేత్త రెజీనా మాట్లాడుతూ ఆటలు, పాటలు, కళలు వివిధ రంగాల్లో మహిళల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఈ కార్యక్రమం వేదికగా ఉంటుందన్నారు. సమావేశంలో నిర్వహణ కమిటీ అధ్యక్షురాలు రావి శారద, ఉపాధ్యక్షురాలు చుక్కపల్లి మాధవి, కోశాధికారి జి.జ్యోత్స్న, కార్యదర్శులు కె.ఎల్. అనీషా, దారా కరుణశ్రీ, ఎస్. విద్యాఖన్నా, కమిటీ సభ్యులు నీరజ, గాదే ఆదిలక్ష్మీ, శాంతిశ్రీ, మంజుల, కె. స్వరూపరాణి, పి. విజయ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేని వృత్తి విద్యా కోర్సుల బోధన

గవర్నర్‌పేట, జనవరి 6: భారత దేశంలో నాణ్యత లేని వృత్తి విద్యా కోర్సుల బోధన జరుగుతుందని, విద్యా రంగానికి బడ్జెట్ కేటాయింపులు తగ్గిపోతున్నాయని ప్రొఫెషనల్ స్టూడెంట్ నెట్‌వర్క్ (పీఎస్ఎన్) అఖిల భారత కన్వీనర్ మయూక్ బిశ్వాస్ అన్నారు. నగరంలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో శనివారం పీఎస్ఎన్ రాష్ట్ర కన్వెన్షన్ జరిగింది. సభకు పీఎస్ఎన్ కమిటీ సభ్యులు ఎస్.డి.లాల్ సలామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా బడ్జెట్‌ను తగ్గిస్తున్న కేంద్రం ప్రభుత్వ ప్రకటనల కోసం రూ.36 వేల కోట్లు ఖర్చుపెట్టిందన్నారు. ప్రాధాన్యతలతో నడపాల్సిన ఐఐటీల్లో కూడా మౌలిక సదుపాయాలు లేవన్నారు. ప్రతి ఏటా లక్షలాది మంది ప్రొఫెషనల్ విద్యార్థులు చదువు పూర్తి చేసుకుని బయటకు వస్తుంటే వారికి ఉపాధి చూపించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈదర శ్రీనివాసరెడ్డి, ఎస్ఎఫ్ఐ అఖిల భారత ఉపాధ్యక్షుడు ఎస్.నూర్ మహ్మద్, రాష్ట్ర కార్యదర్శి వై.రాము, రాష్ట్ర అధ్యక్షుడు కె.రమేష్, ఉపాధ్యక్షుడు ఎ.అశోక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.కోటి, సోమేశ్వరరావు పాల్గొన్నారు.



బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న సంతోష్ నెహతా

విజయవాడ పోస్టల్ డివిజన్‌లో ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ సర్వీస్

విజయవాడ, జనవరి 6 (ఆంధ్రజ్యోతి): విజయవాడ పోస్టల్ డివిజన్‌లో ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ సర్వీస్‌ను ప్రారంభిస్తున్నట్లు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసు సంతోష్‌కుమార్ నెహతా తెలిపారు. వన్‌టౌన్‌లోని హెడ్ పోస్టాఫీసులోని తన చాంబర్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ట్రాక్డ్ ప్యాకెట్ సర్వీస్ ప్రారంభ సూచికంగా బ్యానర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సర్వీసు ఆసియా పసిఫిక్ పరిధిలోని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, జపాన్, సౌత్ కొరియా, హాంగ్‌కాంగ్, ఫిలిప్పైన్స్, సింగపూర్, మలేషియా, ఇండొనేషియా, థాయ్‌లాండ్, కంబోడియా, వియత్నాం దేశాలకు పార్శిళ్లు పంపవచ్చన్నారు. అయితే నిబంధనల మేరకు నిషేధిత వస్తువులను అనుమతించబోరన్నారు. రెండు కిలోల వరకు ప్యాకెట్లు అనుమతిస్తామన్నారు. మొదటి వంద గ్రాములకు రూ.310-333 వరకు రుసుం, ఇది కూడా ఆయా దేశాలను బట్టి స్వల్పంగా మార్పు ఉంటుందన్నారు. ఆ తరువాత ప్రతి వంద గ్రాములకు రూ.25-40 మధ్య రుసుం ఉంటుందన్నారు. నగరంలో 11 డెలివరీ పోస్టాఫీసుల్లో ఈ సేవలందుతాయన్నారు. సీనియర్ పోస్టుమాస్టర్ కె.కనకరత్నరావు, డిప్యూటీ పోస్ట్‌మాస్టర్ ఎస్.చంద్రశేఖర్, పబ్లిక్ రిలేషన్ ఇన్‌స్పెక్టర్ జి.రాఘవయ్య, నార్త్ సబ్ పోస్టాఫీసు ఏఎస్‌పీ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వాలీబాల్ పోటీలు ప్రారంభం

విజయవాడ, జనవరి 6: సంక్రాంతిని పురస్కరించుకొని విజయవాడ క్లబ్‌లో శనివారం ప్రారంభమైన లీగ్ కమ్ నాకౌట్ వాలీబాల్ పోటీల్లో సూపర్ 7 జట్టుపై అవెంజర్స్ జట్టు 25-17, 26-24 పాయింట్లతో గెలుపొందింది. ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ శశాంత్ ఈ పోటీలను ప్రారంభించారు. అవెంజర్స్ జట్టులో నీతు అద్భుతంగా ఆడి జట్టు విజయానికి కారకుడయ్యాడు. అనంతరం హీరోస్, కింగ్స్ జట్ల మధ్య జరిగిన పోటీలో 25-19, 25-18 తో కింగ్స్ విజయం సాధించింది. కింగ్స్‌లో ఆశీష్ అద్భుత షాట్స్‌తో అలరించాడు. ఈ పోటీలకు క్లబ్ స్పోర్ట్స్ కన్వీనర్ జి.సత్యనారాయణ, విశ్రాంత కోచ్ కోటేశ్వరరావులు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.



మహా పూర్ణాహుతి నిర్వహిస్తున్న పండితులు





25 రకాలు.. 8 టన్నుల పుష్పాలతో పుష్పయాగం నిర్వహిస్తున్న పండితులు



సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భక్తుల కోలాటం

పుష్పవర్షం

» 25 రకాల (8 టన్నుల) పుష్పాలతో

పూజలందుకున్న నిత్యోత్సవ చక్రవర్తి

విజయవాడ కల్చరల్, జనవరి 6 : అనంత కళ్యాణ గుణాభిరాముడైన శ్రీనివాసుని పుష్పయాగంను కనులారా దర్శించి పులకించి తరించారు. నిత్య కళ్యాణ మూర్తి, నిత్యోత్సవ చక్రవర్తిని 25 రకాల (ఎనిమిది టన్నుల) పుష్పాలతో ఆపాదమస్తకం పుష్పవర్షం కురిపించి ముంచెత్తారు. పటమట హైస్కూల్ రోడ్డు రైతు బజారు ఎదుట ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో లక్ష్మీశ్రీనివాస వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నిత్యోత్సవాలలో భాగంగా ఏడో రోజు శనివారం శ్రీవారికి "పుష్పయాగం" ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని వివధ రకాల పూలతో అభిషేకించి పరమానందభరితులయ్యారు. సుగంధ పరిమళాలను వెదజల్లే వివిధ రకాల వివిధ వర్ణ పుష్పాలతో శ్రీవారిని శ్రీదేవి, భూదేవి సమేతంగా పుష్ప అభిషేకం నిర్వహించారు. ముందుగా ఉత్సవ మూర్తులకు సహస్ర ధారాభిషేకం నిర్వహించి ఋత్విక్కులు విష్ణు గాయత్రీ మహా మంత్రంతో బిళ్వదళాలతో 108 పర్యాయాలు హోమం చేశారు. భక్తకవి పండిత వాగ్గేయకారవంది మాగధులు శ్రీవారిని కీర్తిస్తుండగా శ్రీవారికి పుష్పాంజలి ప్రారంభమైంది. 20 సార్లు స్వామివారికి పుష్పనీరాజనం సమర్పించారు. మల్లె, మరుమల్లె, మందారాలతో మనోహరంగా అభిషేకించారు. చంపక, పారిజాత, చామంతులు, జాజి, విరజాజి, సంపెంగలు, కలువలు, కమలాలు, కనకాంబరాలు, పొన్నా, పొగడా, మొగలి, ముగ్ధమనోహరంగా స్వామి వారిపై వర్షింపజేస్తుంటే భక్తజనం పరవశులై గోవింద నామస్మరణ చేశారు. మరువం, దమనం, మావి, మాచి, వట్టి వేళ్లలతో బిల్వ, తులసి దళాలతో అభిషేకించారు.

మహా పూర్ణాహుతి

ఆయుర్హోమంనకు శనివారం అర్చకులు, వేద పండితులు మహా పూర్ణాహుతి నిర్వహించారు. 18 రకాల పూర్ణాహుతి ద్రవ్యాలు అగ్నికి సమర్పించి హోమ ఫలితాన్ని శ్రీవేంకటేశ్వరస్వామికి సమర్పించారు. అనంతరం కమిటీ సభ్యులు యాపగుంట్ల శ్రీనివాస్, గరిమెళ్ల నాని, చిన్నా, మామిడి కృష్ణారావు, ఉదయగిరి శ్రీనివాస్, గొల్ల శ్రీధర్, రెడ్డి ఉమామహేశ్వరగుప్త, 40 మంది కమిటీ సభ్యులను అర్చకులు ఆశీర్వదించి సత్కరించారు.

పుష్పాలతో శోభాయాత్ర

గురునానక్ కాలనీ నుంచి మంగళవాద్యాలతో శాస్త్రీయ బద్ధంగా 8 టన్నుల పుష్పాలను బుట్టల్లో ధరించి వేయి మంది మహిళలు శోభాయాత్రగా శ్రీవారి నిత్యోత్సవాల వేదిక వద్దకు తరలివచ్చారు. పుష్పయాగాన్ని దర్శించేందుకు భక్తులు బారులు తీరారు.

ఆదివారం కూడా శ్రీవారి దర్శనం

శ్రీవారి నిత్యోత్సవాలను భక్తుల కోరిక మేరకు మరో రోజు నిర్వాహకులు పొడిగించారు. సెలవు రోజు కావడంతో అధిక మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారనే దృష్ట్యా ఆదివారం యధావిధిగా పూజలు నిర్వహించి శ్రీవారి కల్యాణం జరపనున్నట్టు గరిమెళ్ల నాని పేర్కొన్నారు. కల్యాణంలో దంపతులు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.

ఆంజనేయ స్వామికి నవనీత అర్చన

ఉయ్యూరు, జనవరి 6: కొత్తవంతెన సెంటర్‌లోని శ్రీ సువర్చలాంజనేయ స్వామికి శనివారం నవనీత (వెన్న) అలంకారం, అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ట్రస్టీ దుర్గాప్రసాద్ గబ్బిట, రమణ గబ్బిట భక్తులకు సేవలందించారు.



చెంబుకు శవయాత్ర

ఈడుపుగల్లు (కంకిపాడు), జనవరి 6: చెంబును వదిలి, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్‌లక్ష్మీ కాంతం అన్నారు. ఈడుపుగల్లులో శనివారం నిర్వహించిన ఆత్మగౌరవ దీక్షలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంబుకు శవయాత్ర నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో జరిగిన ఆత్మగౌరవ దీక్ష సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఆత్మగౌరవ దీక్ష కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు విశేషంగా పనిచేస్తున్నారని చెప్పారు. ప్రజలు సైతం సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఆత్మగౌరవ దీక్ష విజయవంతం చేసేందుకు టీడీపీ నాయకులు కష్టపడాలన్నారు. గ్రామాల్లో బహిరంగ మల విసర్జన లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీపీ దేవినేని రాజా, జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణప్రసాద్, సర్పంచ్ షేక్ మాబు సుభాని, డీఈవో రాజ్యలక్ష్మి, అనుమోలు ఝాన్సీలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ టి.శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు తుమ్మలపల్లి హరికృష్ణ, పుట్టగుంట రవి, షేక్ షకార్ పాల్గొన్నారు.


చెంబుకు శవయాత్ర నిర్వహిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎమ్మెల్యే బోడె ప్రసాద్

ఉయ్యూరులో ప్రదర్శన

ఉయ్యూరు, జనవరి 6: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా నగర పంచాయతీ ఆధ్వర్యంలో శనివారం చెంబుకు పాతర కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చెంబులను పూలతో అలంకరించి ప్రదర్శన చేశారు. అనంతరం చెంబులను భూమిలో పాతిపెట్టారు. చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, కమిషనర్ బి.వి.శేఖర్‌రావు పాల్గొన్నారు. అంతకుముందు కాపుల కల్యాణ మండపంలో 7, 9 వార్డులకు జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, ప్రత్యేకాధికారి శరత్‌బాబు, కౌన్సిలర్లు రజియా సుల్తానా, తుంగల పద్మ పాల్గొన్నారు.


ఉయ్యూరులో చెంబులను పూలతో అలంకరించి ప్రదర్శన చేస్తున్న జంపాన

సంక్షిప్తం


కళాశాల విద్యార్థినులకు నేత్ర పరీక్షలు చేస్తున్న వైద్యులు

నేత్ర, దంత పరీక్షలు

ఉయ్యూరు, జనవరి 6: రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సక్సెస్ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో విద్యార్థులకు నేత్ర, దంత పరీక్షలు నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు కె.సంపత్‌కుమార్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కంటి ప్రాముఖ్యతను వివరించారు. దంత సంరక్షణను తెలియజేసి తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు. సభ్యులు అల్‌రియాజ్, సుబ్బారావు, పులి శ్రీనివాసరావు, కొండలు, వైద్యులు చంద్, భావన, కళాశాల డైరెక్టర్ సర్ధార్ పాల్గొన్నారు.

కారు ఢీకొని విద్యార్థినికి గాయాలు

కానూరు (పెనమలూరు), జనవరి 6: కానూరులోని పీవీపీ కళాశాల రోడ్డులో జరిగిన ప్రమాదంలో ఇంజనీరింగ్ విద్యార్థినికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం విజయవాడ గుణదల ప్రాంతానికి చెందిన యర్రంశెట్టి మహాలక్ష్మి తన స్నేహితురాలైన బంగారు వాసవి లక్ష్మితో కలిసి మోపెడ్‌పై ఇంటికి వెళుతుండగా కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో మహాలక్ష్మికి గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేశారు.


రహదారి విస్తరణకు ముందు గండిగుంట పరిధిలో ఇరువైపులా నీడనిస్తున్న చెట్లు

నాడు ఆహ్లాదం.. నేడు విశాలం

ఉయ్యూరు, జనవరి 6: విజయవాడ - మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణలో భాగంగా రోడ్డుపక్క ఎన్నో సంవత్సరాలుగా నీడనిచ్చిన పెద్ద చెట్లను నరికివేశారు. కేసీపీ సహకారంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దాదాపు 40 సంవత్సరాల క్రితం రోడ్డుకిరువైపులా నాటిన మొక్కలు పెద్ద చెట్లుగా ఎదిగి పచ్చదనంతో పాటు ప్రయాణికులకు చల్లని నీడనిచ్చేవి. రహదారి విస్తరణ సందర్భంగా ఆ చెట్లన్నింటిని నరికివేయడంతో రహదారి పక్కన మళ్లీ చెట్లు పెరిగి పచ్చదనం, నీడ ఎప్పటికి వచ్చేనో!


విస్తరణలో చెట్టును తొలగించగా మిగిలిన మోడు


రహదారి విస్తరణ తరువాత కనిపించని చెట్లు


బోళ్లపాడు రోడ్డు పక్కన పందేలకు సిద్ధం చేసిన పొలాన్ని పరిశీలిస్తున్న అధికారుల బృందం

కోడిపందేల నిరోధానికి చర్యలు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఉయ్యూరు, జనవరి 6: మండలంలో కోడిపందేలు, పేకాట నిరోధించేందుకు పోలీసుల యంత్రాంగం కదిలింది. 'సంక్రాంతి పందేలకు సై' శీర్షికన ఆంధ్రజ్యోతిలో శనివారం ప్రచురితమైన కథనానికి స్పందించిన పోలీసులు, పందేలా నిరోధక కమిటీ క్షేత్రస్థాయి పరిశీలనకు గ్రామాల దారిపట్టారు. పందేలు వేసేందుకు తయారైన బరులు, పందెపు కోడిపుంజులు పెంచుతున్న స్థలాలు పరిశీలించారు. పుంజులు పెంచే వారు, బరులు సిద్ధం చేసిన స్థలాలు, పొలాల వారికి నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. కోడిపందేలు సాంఘిక దురాచారం, చట్టవిరుద్ధమని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని మైక్‌లో హెచ్చరికలు చేస్తున్నారు. కాటూరులో జరిగిన జన్మభూమి గ్రామసభలో కోడిపందేలు, పేకాట ఆడే వారు, నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ సత్యనారాయణ, ఎస్సై రామారావు హెచ్చరించారు. ఉయ్యూరు పట్టణ పరిధిలో ఎస్సై రాంబాబు, కమిటీ సభ్యుడు కొండలు పాల్గొన్నారు.



పోలీసులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బ్యానర్

పశ్చిమ నియోజకవర్గం



పెజ్జోనిపేటలో దోమల మందు స్ప్రే

పెజ్జోనిపేటలో దోమల మందు స్ప్రే

పెజ్జోనిపేట(పాతరాజరాజేశ్వరి పేట), జనవరి 6 : పెజ్జోనిపేటలోని పలుప్రాంతాల్లో శనివారం రాత్రి దోమల మందును స్ప్రే చేశారు. డివిజన్‌లో ఎక్కువగా దోమల ప్రభావం ఉండటంతో, అధికారులు వారంలో రెండు, మూడు సార్లు దోమల మందు స్ప్రే చేయిస్తున్నారు.

సంక్షిప్తం

ఉరుసు కరపత్రాలు విడుదల



కరపత్రాలు విడుదల చేస్తున్న సభ్యులు

వించిపేట, జనవరి 6 : సయ్యద్ ఆలీ హుస్సేన్ షా ఖాదిరి అవులియ దర్గా మహోత్సవాలు ఈ నెల 13 నుంచి జరగనున్నట్లు దర్గా అధ్యక్షుడు షేక్ సలీం అన్నారు. ఈ సందర్భంగా 25వ డివిజన్ పరిధిలోని సయ్యద్ ఆలీ హుస్సేన్ షా ఖాదిరి అవులియా దర్గాలో శనివారం ఉరుసు కరపత్రాలను కమిటీ సభ్యులు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవులియ దర్గాకు నాలుగు వందల ఏళ్ల చరిత్ర ఉందన్నారు. ఉరుసు గంధం ఊరేగింపు కూడా ఉంటుందన్నారు. ఈ ఊరేగింపు 14వతేదీ ఆదివారం రాత్రి పది గంటలకు నగరంలోని రాజకుమారి థియేటర్ పక్కన గల ముకూర్ కాంప్లెక్స్ నుంచి బయలుదేరి ఇస్లాంపేట, వించిపేట, చెరువు మీదగా నైజాంగేట్, తారాపేట నుంచి కృష్ణబ్యారేజీ వద్ద ఉన్న దర్గా షరీఫ్‌కు తెల్లవారు జామున చేరుతుందన్నారు. 15 సోమవారం రాత్రి 7 గంటలకు చిరాగ (దీపారాధన) జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సెక్రటరి షేక్ కరిముల్లా, సభ్యులు బాబా మొయుద్దీన్ ఫీరా, అమ్జాద్ బేగ్, ఎండి.అయుబ్, సలీం పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం



రచ్చబండలో మాట్లాడుతున్న వెలంపల్లి

పాతరాజరాజేశ్వరి పేట, జనవరి 6 : టీడీపీ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పాతరాజరాజేశ్వరి పేటలో శనివారం రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందని, వెంటనే సమస్యలే పరిష్కారమే లక్ష్యంగా జగన్ పని చేస్తారని చెప్పారు. జన్మభూమిలో రేషన్‌కార్డులు, పింఛన్లకు దరఖాస్తులు చేసుకున్న ప్రజలకు నేటివరకు వాటిని అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

» ఎమ్మెల్యే జలీల్‌ఖాన్



32వ డివిజన్ జన్మభూమి సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్

చిట్టినగర్, జనవరి 6 : పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా టీడీపీ పాటు పడుతుందని, కొండ ప్రాంత ప్రజల చిరకాల కోరిక ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ మరి కొన్ని రోజుల్లో సాకారం అవుతుందని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతులు మీదగా రిజిస్ట్రేషన్ పట్టాలని అందించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. 32వ డివిజన్ ఈద్గామహల్ రోడ్డులో, 34వ డివిజన్ కొత్తపేట పితాని అప్పలస్వామి వీధిలో శనివారం జన్మభూమి-మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్‌లు కొరికాని అనురాధ, ముకాశి సరితలు అధ్యక్షత వహించారు. తొలుత నోడల్ అధికారి, సర్కిల్-1 కార్యాలయం ఈఈ కె.కోటేశ్వరరావు, టీం లీడర్ రవికుమార్‌లు ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్ని సభకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులకు సంక్షేమ ఫలాలు అందించటమే లక్ష్యంగా జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూస్తున్నామని, ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. నగర మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ నగరంలో రూ. వందల కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ మురళీధర్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాల పట్ల మరింత అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు.

ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం తోపాటు, నగర ప్రజలకు అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ గోగుల వెంకట రమణరావు, కార్పొరేటర్లు కొణపర్తి వెంకటేశ్వరరావు, తహసీల్దార్ శివరావు, ఎమ్మెల్సీ కార్యాలయం ఇన్‌చార్జీ కె.రవీంద్ర, శానిటరీ మలేరియా, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

దరఖాస్తుల వెల్లువ

32వ డివిజన్‌లో జరిగిన జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో పేద మధ్యతరగతి ప్రజలు అధిక సంఖ్యలో వివిధ పథకాలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నారు. 32వ డివిజన్‌లో తెల్లరేషన్ కార్డుల కోసం 203, పింఛన్ల కోసం 83, ఇళ్ల కోసం 289మంది నూతనంగా దరఖాస్తు చేసుకున్నారు. 49 గ్రూపులకు బ్యాంక్ లింకేజి రుణాలు రూ. రెండు కోట్ల 72లక్షలు, నూతన గ్రూపులకు రూ. 10వేల చొప్పున 13 గ్రూపులకు రూ. లక్షా30వేలు, అభయహస్తం స్కాలర్ షిప్‌లు రూ.1200 చొప్పున 12మందికి, చంద్రన్న బీమా 12 మందికి రూ. 7లక్షలు అందజేశారు.

34వ డివిజన్‌లో

తెల్లరేషన్ కార్డుకు 290, ఇళ్ల కోసం 230, పింఛన్‌లకు 25 మంది జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నారు. 80 గ్రూపులకు బ్యాంక్ లింకేజి రుణాలు రూ. మూడు కోట్ల 28 లక్షలు, నూతన గ్రూపులకు రూ. 10వేల చొప్పున 14 గ్రూపులకు రూ. లక్షా40వేలు, అభయహస్తం స్కాలర్ షిప్‌లు రూ.1200 చొప్పున 26మందికి, చంద్రన్న బీమా 33 మందికి రూ. 15లక్షలు అందజేశారు.

సమస్యలపై వినతి పత్రం అందజేత

డివిజన్ సమస్యలపై జన్మభూమి కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వినతి పత్రాలు అందజేసిన సిపిఎం, సిపిఐ, వైసిపి నాయకులు..

ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తరగతిన కొండ ప్రాంత ప్రజలకు పట్టాలు, రిజిస్ట్రేషన్ చేయాలని, ఇళ్ళులేని పేదలకు ఇళ్ళ కేటాయించాలని, కొండ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే జలీల్‌ఖాన్‌కు సీపీఎం నాయకులు సూరిబాబు, 32వ డివిజన్ వైసీపీ నాయకులు పెద్దబాబు, సీపీఐ నాయకులు వినతి పత్రం అందజేశారు.

డ్రెయిన్‌లో పూడిక తీయరూ..!



కల్వర్టు వద్ద పేరుకున్న చెత్త, వ్యర్థాలు

వించిపేట, జనవరి 6 : స్థానిక నైజాంగేట్ పోర్‌మెన్ బంగ్లాకు వెళ్లే రోడ్డు వద్ద ఉన్న కల్వర్టులో చెత్త వ్యర్థాలు పేరకు పోయి మురుగు పారకుండా అడ్డుపడుతున్నాయి. దీంతో చెత్త వ్యర్థాలు పేరుకు పోయి ఈ ప్రాంత మంతా దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు నిలిచిపోవడంతో దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. స్థానికులు డ్రెయినేజీ పూడిక సమస్యపై అధికారులకు అనేక సార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న నాథుడే లేడని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూడిక తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

26వ డివిజన్ అభివృద్ధికి కృషి : టీడీపీ



సమావేశంలో డివిజన్ కమిటీ నాయకులు

విద్యాధరపురం, జనవరి 6 : స్థానిక 26వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేయటానికి తమవంతు సహాయ సహకారులు అందిస్తామని డివిజన్ స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. శనివారం విద్యాధరపురంలోని డివిజన్ పార్టీ కార్యాలయంలో డివిజన్ సమన్వయం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించిన సమస్యలు ఏమేరకు పరిష్కారం అయ్యాయనని డివిజన్ నాయకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ నగరపాలక సంస్థ అధికారులు, స్థానిక ప్రజల సహకారంతో డివిజన్‌లోని పలుముఖ్య సమస్యలు పరిష్కారం అయ్యాయని, మిగిలిన సమస్యలు కూడా పరిష్కరిస్తామని తెలిపారు.

మోటార్ చట్ట సవరణ బిల్లు రద్దు చేయాలి

వన్‌టౌన్, జనవరి 6 : రవాణా రంగానికి ప్రమాదభరితమైన మోటార్ చట్ట సవరణల బిల్లును రద్దు చేయా లని ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి కె.దుర్గారావు డిమాండ్ చేశారు. శనివారం కొత్తపేట నెహ్రు బొమ్మ సెంటర్ వద్ద విజయవాడ పశ్చిమ ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ధర్నాలో దుర్గారావు మాట్లాడుతూ ఆటో కార్మికులకు గుదిబండగా మారుతున్న ఎంవీ యాక్టును పార్లమెంట్‌లో వ్యతిరేకించాలని, 894 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రవాణా రంగ కార్మికులపై అనేక రూపాల్లో కఠిన శిక్షలు పడేవిధంగా ఈ చట్టాన్ని పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఆటో కార్మికులకు ఇఎస్ఐ హాస్పిటల్ సౌకర్యం, ఆటోలకు రుణసౌకర్యం, చదువుతో నిమిత్తం లేకుండా లైసెన్స్‌లు, బ్యాడ్జీలు ఇవ్వాలని ఆటో కార్మికులకు ఇళ్ల స్థలం ఇవ్వాలని, సీఎన్‌జీ బం కులు పెంచాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ పశ్చిమ కార్యదర్శి బోయి సత్యబాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసి, అమలు చేయకపోగా, ఉన్న ఉపాధిని దెబ్బ తీస్తుందని విమర్శించారు. ఎంవీ యాక్టును 894 జీవోను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జి.శ్రీనివాసరావు, ఎన్‌డి కరిముల్లా, యూనియన్ నాయకులు కృష్ణ, అప్పన్న, సర్దార్, సతీష్, రమణ పాల్గొన్నారు.

టీడీపీ ప్రచార సభలుగా జన్మభూమి

వన్‌టౌన్, జనవరి 6 : రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న జన్మభూమి సభలను టీడీపీ ప్రచార సభలుగా వినియోగించుకోవడం ఎంత వరకు సమంజసమని వైసీపీ నగర అధికార ప్రతినిధి మనోజ్ కోఠారి ఒక ప్రకటనలో ప్రశ్నించారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి సమక్షంలో వైసీపీ ఎంపీ నిజాలు చెప్పేందుకు ప్రయత్నించగా టీడీపీ శ్రేణులు చేతిలో మైకులాక్కుని ప్రజాస్వామ్యం సిగ్గుపడే విధంగా వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 39వ డివిజన్‌లో గ్రామసభ జరిగితే స్థానిక బీజేపీ కార్పొరేటర్ ఉత్తమ్‌చంద్, భండారి సభకు రాకపోవడం ఎంతవరకు సమంజసమని విమర్శించారు

క్రాఫ్ట్ టీచర్‌కు పీఆర్టీయూ ప్రతిభా పురస్కారం

గవర్నర్‌పేట, జనవరి 6 : ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ (న్యూఢిల్లీ) వారిచే జాతీయ ఉత్తమ క్రాఫ్ట్ టీచర్ అవార్డు పొందిన కరోధి విజయలక్ష్మిని పీఆర్టీయూ జిల్లా శాఖ నగరంలోని జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించింది. గత ముప్పేయేళ్లుగా జయకిసాన్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో విజయలక్ష్మి క్రాఫ్ట్ టీచర్‌గా పని చేస్తున్నారు. ఆమె తయారు చేసిన అనేక వస్తువులు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయన్నారు.

పాయకాపురం, జనవరి 6 : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి స్వచ్ఛతే సేవకు సహకరించాలని 55వ డివిజన్ కార్పొరేటర్ పిరియా జగదాంబ కోరారు. పాయకాపురం శాంతీనగర్ ప్రాంతంలో ఇంటింటికీ చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ జగదాంబ మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరించేందుకు శాంతీనగర్‌లో ఇప్పటి వరకు 1600 చెత్తబుట్టలు పంపిణీ చేశామన్నారు. త్వరలో మిగిలిన ప్రాంతాల్లో పంపిణీ చేస్తామని చెప్పారు.

అధ్వానంగా రోడ్లు

- ఇబ్బందుల్లో స్థానికులు
- రోడ్డుపై రాక పోకలకు అంతరాయం
- పట్టించుకోని అధికారులు

పూర్ణానందంపేట(పాతరాజరాజేశ్వరి పేట), జనవరి 6 : స్థానిక పూర్ణానందంపేట, పెజ్జోనిపేటలోని రోడ్లు సరిలేక స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్ణానందంపేట గంటావారి వీధిలో రోడ్డు కుంగిపోయి ఎగుడుదిగుడుగా మారింది. దీంతో వాహన రాకపోకలకు ఇబ్బందికలుగుతుంది. తరచు వాహనదారులు, పాదచారులు వీటి బారిన పడి దెబ్బలు తగిలించుకుంటున్నారు. అదేవిధంగా పెజ్జోనిపేట ఖుద్దూస్ నగర్, డీజిల్ లోకోషెడ్ దారిలో రోడ్డు కంకర తేలి ఇబ్బందులకు గురి చేస్తుంది. ఆ ప్రాంతానికి చేరుకొనే సమయానికి కంకరుకు టైర్లు జారి కింద పడి దెబ్బలు తగిలించుకుంటున్నారు. వీటిపై పలుమార్లు అధికారులకు, నాయకులకు చెప్పినా పట్టించుకోవాడం లేదని స్థానికులు అంటున్నారు. తక్షణమే పాడైన రోడ్లను సరిచేయాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.



ఖుద్దూస్ నగర్ డీజిల్ లోకోషెడ్ దారిలో కంకర తేలిన రోడ్డు



కమిషనర్ నివాస్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్పొరేటర్ నాగమణి

అధికారులపై చర్య తీసుకోవాలి

చిట్టినగర్, జనవరి 6 : జన్మభూమి పింఛన్‌లకు సంబంధించిన లిస్టును ముందుగానే వైసీపీ నాయకులకు అందించిన అధికారులపై చర్యలు తీసుకోకుంటే తాను రాజీనామాకైనా సిద్ధమని 31వ డివిజన్ కార్పొరేటర్ నాగోతి నాగమణి అన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని శనివారం 32వ డివిజన్ జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన నగరపాలక సంస్థ కమిషనర్ జె.నివాస్‌ను కలిసి ఆమె వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతన పింఛన్‌లకు సంబంధించి డివిజన్ ప్రజా ప్రతినిధిగా ముందు తనకు అందించాల్సిన లిస్టును అధికారులు పతిపక్షపార్టీకి రెండు నెలలకు ముందే ఇచ్చి ప్రజల్లో తమను, ప్రభుత్వాన్ని కిచ్చపర్చారని ఆమె వాపోయారు. రెండు రోజుల క్రితం తన 31డివిజన్‌లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో కొత్త పింఛన్‌లకు సంబంధించి యుసిడి అధికారులను లిస్టు అడిగితే ఇంకారాలేదని చెప్పారని, నవంబర్ లోను యుసిడి అధికారులు వైసీపీ నాయకులు ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. ఆ లిస్టులతో వైసిపి నాయకులు డివిజన్‌లో జన్మభూమి కార్యక్రమం జరుగుతుండగానే ప్రతి ఒక్కరు వద్ద రూ 100లు వసూలు చేసి పాస్ పుస్తకాలు ఇస్తామని, పింఛన్ మంజూరు చేస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు.

నగరపాలక సంస్థ యుసిడి విభాగం చేస్తున్న పనుల వలన డివిజన్‌లో పార్టీ ఉనికి కోల్పోతుందన్నారు. నూతన పింఛన్‌లు పెట్టుకున్న పలువురు తమని పింఛన్ గురించి అడిగితే సమాధానం చెప్పలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే జలీల్‌ఖాన్, నగర మేయర్ కోనేరు శ్రీధర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

మధురానగర్, జనవరి 6 : మధురానగర్‌లో జన్మ భూమి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి విరుద్ధంగా జరగడంపై నిరసనగా 45వ డివిజన్ సీపీఎం నిరసన వ్యక్తం చేసింది. డివిజన్ కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జాన్‌టీస్టాల్ వద్ద మెయిన్ రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆన్‌లైన్‌లో ఇళ్ల కోసం మూడేళ్లుగా దరఖాస్తు చేసుకుంటున్నా ఫలితం ఉండటం లేదని అన్నారు. ఈ సమస్యల మీద జన్మభూమిలో సమాధానం ఇవ్వాల్సిన ప్రజా ప్రతినిధులు కొన్ని రేషన్‌కార్డులు, కొన్ని పింఛన్‌లు ఇచ్చి మమ అనిపించారని విమర్శించారు. ఇందుకు నిరసనగా ధర్నా చేస్తున్నామని ఇకనైనా ప్రజల సమస్యల పట్ల నాయకులు స్పందించి వారికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో డివిజన్ నాయకులు కె. స్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న సీపీఎం, ఐద్వా నాయకులు

హామీల అమలులో టీడీపీ విఫలం

వన్‌టౌన్, జనవరి 6: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమల పరచకుండా టీడీపీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసగిస్తుందని వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. 49వ డివిజన్‌లోని వివిధ పార్టీలకు చెందిన సుమారు 50 మంది యువకులు శనివారం పాతబస్తీలోని ఆ పార్టీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు కార్యాలయంలో ఆయన సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారి మెడలో పార్టీ కండువావేసి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలోకి వస్తే ఇంటికొక ఉద్యోగం అని, అప్పటివరకు నెలకు రూ.2వేలు నిరుద్యోగభృతి ఇస్తామని మూడున్నరేళ్లు అవుతున్నా, ఇంతవరకు అమలు చేయలేదన్నారు.

పార్టీలో షేక్ నాగూర్ బాషా, షేక్ రబ్బానీ, జి.అంజి, షేక్ అంస్జల్, బాబు, తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీలో పలువురు రాష్ట్ర, నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న వెలంపల్లి

పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు వారధులు

వన్‌టౌన్, జనవరి 6: పండుగలు మన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను తరతరాలకు అందించే వారధులుగా నిలుస్తాయని కొత్తపేట ఎస్‌కెపి హిందూ హైస్కూల్స్ కమిటీ ప్రథమ కార్యదర్శి కెఎల్‌వి మోహన్‌రావు అన్నారు. కొత్తపేట హిందూ హైస్కూల్లో అంతర్ పాఠశాలల ఉపాధ్యాయినీ సిబ్బందికీ ముగ్గుల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ హైస్కూల్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రతియేడాది నాలుగు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరికి సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుపొందిన సుంకర లక్ష్మి, అనురాధ, రమ్యలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ పాఠశాల కార్యదర్శి కొత్త నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు కంచర్ల శ్రీనివాసరావు, ఎం.గిరిజ, పి.శ్యామల, ఎస్ట నాగేశ్వరరావు, పిఇటిలు డిపూర్ణ చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మోహనరావు

సంక్షిప్తం

నేడు 26వ డివిజన్‌లో జన్మభూమి

కార్పొరేషన్, జనవరి 6 : ఐదవ విడత జన్మ భూమి-మా ఊరు కార్యక్రమాలు ఆదివారం నియోజక వర్గాల వారిగా ఈ విధంగా ఉన్నాయి. 26వ డివిజన్‌లోని షాదీఖానాలో ఉదయం 10 గంటలనుంచి 12గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది. అలాగే 33వ డివిజన్‌లోని విద్యాధరపురం, చెరువుసెంటర్, మర్రిచెట్టు సెంటర్‌లో ఉదయం 12 గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు కార్యక్రమం జరుగుతుంది. నోడల్ అధికారి కె. కోటేశ్వరరావు పర్యవేక్షణలో టీమ్ లీడర్ ఎం. రవికుమార్ స్థానిక కార్పొరేటర్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహిస్తారు.

శభాష్ ఆటోవాలా



నగదు బ్యాగ్ అందజేస్తున్న డ్రైవర్

చిట్టినగర్ జనవరి 6: ప్రయాణికురాలు ఆటోలో వదిలి వెళ్లి రూ. 25వేల నగదు బ్యాగ్ దానిలోని పలు ఏటిఎం కార్డులను తిరిగి పోలీసుల సమక్షంలో బాధితురాలికి అందజేసి ఓ ఆటో డ్రైవర్ పలువురు డ్రైవర్లకు ఆదర్శంగా నిలిచాడు. కొత్తపేట శ్రీనివాస్ మహల్‌కు చెందిన పి. వరలక్ష్మి శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో బావాజీపేట సాంబమూర్తి రోడ్డులోని డీ మార్టులో సరుకులు కొనుగోలు చేసింది. అనంతరం ఇంటికి వచ్చేందుకు అక్కడే ఉన్న యనమలకుదురుకు చెందిన పామర్తి సురేష్ ఆటో ఎక్కింది. శ్రీనివాస్ మహల్ ప్రాంతంలో దిగి సరుకుల బ్యాగ్ తీసుకొని నగదు ఉన్న బ్యాగ్‌ను ఆటోలోనే వదిలేసింది. ఇంటికి వెళ్లిన తరువాత చూసుకోగా బ్యాగ్ కనిపించలేదు. దీంతో బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ లోపే ఆటో డ్రైవర్ రామవరప్పాడు రింగ్ వద్ద వెళ్లాడు. వెనకకు చూడగా వెనుక సీట్‌లో బ్యాగ్ కనిపించింది. వెంటనే ఆతను తిరిగి కొత్తపేట పోలీస్ స్టేషన్‌కు చేరుకొని బ్యాగ్‌ను పోలీసుల సమక్షంలోనే బాధితురాలి అప్పగించి శభాష్ ఆటోవాలా అని పించుకున్నాడు. ఆటో డ్రైవర్ నిజాయితీని మెచ్చుకొని కొత్తపేట సిఐ దుర్గారావు అతని రూ. 500 బహుమతిగా అందజేశారు.

సామరస్య అన్నదాన వితరణ



మొగల్రాజపురం, జనవరి 4: విజయవాడ లయన్స్ క్లబ్ సామరస్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం కస్తూరి బాయి పేట గాంధీబొమ్మల వద్ద వృద్ధులకు అన్నదానం చేసినట్లు క్లబ్ అధ్యక్షురాలు ఆర్.శ్రీలక్ష్మీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌సీలు లయన్ దివ్యవాణి, జెడ్‌సీ లక్ష్మీపార్వతి, టి.స్వర్ణకుమారి, జి.లక్ష్మి, కె. శారద, ఎం. సీతారత్నం, ఎన్. ధనలక్ష్మి, పాల్గొన్నారు.

మధ్య నియోజకవర్గం

గవర్నర్‌పేట - గాంధీనగర్ - సత్యనారాయణపురం - మధురానగర్
అజిత్‌సింగ్‌నగర్ - పాయకాపురం - హిమాయత్‌నగర్

చిరు వ్యాపారులకు చేయూత

గాంధీనగర్, జనవరి 6 : చిరు వ్యాపారులకు చేయూతనందించడంతో చాలా సంతృప్తినిస్తోందని సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమా తెలిపారు. గాంధీనగర్ సీతన్నపేటలో నివాసం ఉంటున్న వెల్లర్ల ఆంజనేయులు అనే చిరువ్యాపారికి ఇస్త్రీ బండిని బొండా ఉమా శనివారం అందజేశారు.


ఇస్త్రీ బండిని అందిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

సంక్షిప్తం

పరిశుభ్రత పాటించాలి


చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్

పాయకాపురం, జనవరి 6 : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి స్వచ్ఛతే సేవకు సహకరించాలని 55వ డివిజన్ కార్పొరేటర్ పిరియా జగదాంబ కోరారు. పాయకాపురం శాంతినగర్ ప్రాంతంలో ఇంటింటికీ చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ జగదాంబ మాట్లాడుతూ తడి, పొడి చెత్తలను విడివిడిగా సేకరించేందుకు శాంతినగర్‌లో ఇప్పటి వరకు 1600 చెత్తబుట్టలు పంపిణీ చేశామన్నారు. త్వరలో మిగిలిన ప్రాంతాల్లో పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, టీడీపీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ శ్రీనివాస్, పార్టీ అర్బన్ నాయకులు దాసరి కనకారావు పాల్గొన్నారు.

అవగాహనా ర్యాలీ


ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ ప్రసాద్

గవర్నర్‌పేట, జనవరి 6 : బహిరంగ మలమూత్ర విసర్జన వలన ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతాయని డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎ.వి.డి. ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనా ర్యాలీ శనివారం జరిగింది. బందరు లాకుల సెంటర్‌లోని కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీ బందరు రోడ్డు వెంట రామవయ్య పార్కు వరకు సాగింది. ర్యాలీని ప్రారంభించిన అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన వలన కలిగే అనర్థాలను వివరించారు. ర్యాలీలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారి డాక్టర్ కె. మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయిసుధాకర్, డాక్టర్ టి.మల్లయ్య, డాక్టర్ సుగుణ జ్యోతి, కోలా విజయకుమారి, డాక్టర్ అనిల్‌కుమార్, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో టీడీపీ విఫలం

పాతరాజరాజేశ్వరి పేట, జనవరి 6 : టీడీపీ ప్రభుత్వంలో ఏ ఒక్కరికి న్యాయం జరగలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి నెరవేర్చలేదని వైసీపీ నగర అధ్యక్షుడు వెలంపల్లి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక పాతరాజరాజేశ్వరి పేటలో శనివారం రచ్చబండ కార్యక్రమం జరిగింది.

పొగ కమ్మేస్తోంది

- ఇళ్లలో ఉండలేక పోతున్న స్థానికులు
- రోడ్డుపై రాక పోకలకు అవస్థలు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు
- మండిపడుతున్న స్థానికులు


రోడ్డుపై కమ్ముకున్న పొగ

అజిత్‌సింగ్‌నగర్, జనవరి 6 : సింగ్‌నగర్ వాసులకు చెత్త పొగ నుంచి మోక్షం లభించడం లేదు. ఇటీవల చెత్త తరలింపునకు రూ. 12 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులకు మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. సింగ్‌నగర్ చెత్త సమస్య ఇక ఉండదని మంత్రి లోకేష్ అప్పటి బహిరంగ సభలో చెప్పగా, తాజాగా జరుగుతున్న జన్మభూమి సభలలో చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామంటూ ఎమ్మెల్యే బొండా ఉమా పదేపదే చెబుతున్నారు. కానీ చెత్త తరలింపు కాదుకదా చెత్తకు మంటలు వ్యాపించి 15 రోజులుగా వాంబేకాలని, సింగ్‌నగర్ యార్డు రోడ్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చెత్త డంపింగ్ యార్డులో టన్నుల కొలది పేరుకున్న చెత్త నిల్వల్లో మంటలు నలు వైపులా వ్యాపిస్తుండడంతో పొగదాటికి ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతునారు.

15 రోజులుగా జీప్లస్‌త్రీ గృహ సముదాయాల సమీపంలో చెత్త తగలబడి ప్రజలు అల్లాడుతున్నా, పొగ నివారణకు కార్పొరేషన్ పూర్తి స్థాయి చర్యలు తీసుకోకపోవడంపై


డంపింగ్ యార్డులో తగలబడుతున్న చెత్త

శివారు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

54, 55, 56 డివిజన్ల పరిధిలోని చెత్త డంపింగ్ యార్డులో చెత్తకు నిప్పంటుకుని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత కార్పొరేటర్లు ఇప్పటి వరకు స్పందించకపోవడంపై ప్రజలు మండిపడుతునారు.

జన్మభూమి- మా ఊరు కార్యక్రమ నిర్వహణపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించిన అధికార యంత్రాంగం మంత్రి నారా లోకేష్‌తో శకుస్థాపన చేసిన ప్రాంతంలో మంటలు చెలరేగుతున్నా స్పందించకపోవడం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది.

పొగతో ఇళ్లలో ఉండలేక స్థానికులు ఇబ్బందులు పడుతుంటే శివారు ప్రాంతాలకు ప్రధాన రోడ్డు మార్గంగా ఉన్న యార్డు రోడ్డులో పొగ కమ్ముకు పోవడంతో ప్రమాద పుటంచున రాకపోకలు సాగిస్తున్నారు.

వాహనచోదకులు. కాలుష్యంతో కూడిన పొగ కారణంగా పిల్లలు, వృద్ధులు శ్వాసకోశ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు, పాలకులు స్పందించి పొగ సమస్య నుంచి ఉపశమనం కలిగించాలని సింగ్‌నగర్ వాసులు కోరుతునారు.

ఇళ్లలో ఉండలేకపోతున్నాం



జనావాసాల మధ్య టన్నుల కొలది చెత్త తగలబడుతుంటే ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. కాలుష్య పొగతో ఇళ్లలో ఉండలేకపోతున్నాం.

-ఎం. సుబ్బులక్ష్మి, వాంబేకాలని

రోడ్డు కనిపించడం లేదు



చెత్త పొగతో రోడ్డు కనిపించడం లేదు. ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక యార్డురోడ్డులో రాకపోకలు సాగించాలంటే ఇబ్బందికరంగా మారింది.

- పత్తిరి చిన్నా, పైపులరోడ్డు


ధర్నా చేస్తున్న సీపీఎం, ఐద్వా నాయకులు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

మధురానగర్, జనవరి 6 : మధురానగర్‌లో జన్మభూమి కార్యక్రమం ప్రజా సమస్యల పరిష్కారానికి విరుద్ధంగా జరగడంపై నిరసనగా 45వ డివిజన్ సీపీఎం నిరసన వ్యక్తం చేసింది. డివిజన్ కార్యదర్శి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో జాన్‌టీస్టాల్ వద్ద మెయిన్ రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆన్‌లైన్‌లో ఇళ్ల కోసం మూడేళ్లుగా దరఖాస్తు చేసుకుంటున్నా ఫలితం ఉండటం లేదని అన్నారు. ఈ సమస్యల మీద జన్మభూమిలో సమాధానం ఇవ్వాల్సిన ప్రజాప్రతినిధులు కొన్ని రేషన్‌కార్డులు, కొన్ని పింఛన్లు ఇచ్చి మమ అనిపించారని విమర్శించారు. ఇందుకు నిరసనగా ధర్నా చేస్తున్నామని ఇకనైనా ప్రజల సమస్యల పట్ల నాయకులు స్పందించి వారికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో డివిజన్ నాయకులు కె. స్వామి, విజయ తదితరులు పాల్గొన్నారు.



సామాజిక సమస్యల పరిష్కారానికి ముందుకు రండి. మీప్రాంతంలో ఉన్న సమస్యలపై ఫొటో తీసి ఆంధ్రజ్యోతి వాట్సప్‌కు వివరాలను పంపండి. మీకు, అధికారులకు వారధిగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం. సెంట్రల్ నియోజకవర్గంలో మీ సమస్యలను ఈ కింది వాట్సప్ నెంబర్లకు పంపండి.

అజిత్‌సింగ్‌నగర్ (52,53,54,55,56 డివిజన్లు)	9494126786
పాయకాపురం (55,57,58,59)	9966881178
గవర్నర్‌పేట (20, 21)	7396124801
గాంధీనగర్ (42, 51)	9440915485
సత్యనారాయణపురం (43,44,46,47)	8885972333
మధురానగర్ (45)	9866004979
గుణదల (1, 5)	9440671864



రక్తం పీల్చేస్తున్నాయి

నందమూరునగర్ తోటవారివీధిలో ఖాళీ స్థలాల్లో నీరు నిలిచి చెరువులుగా మారుతున్నాయి. దోమలర్వా వృద్ధి చెంది . దోమలు రక్తం పీల్చేస్తున్నాయి.

- సురేష్‌కుమార్, నందమూరునగర్

సమాధానం : దోమల నియంత్రణకు వెంటనే యాంటి లార్వా ఆపరేషన్ చేపడతాం. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో ఆయిల్‌బాల్స్ వేస్తాం.

- రాజ్‌కుమార్, మలేరియా ఇన్‌స్పెక్టర్

సామరస్య అన్నదాన వితరణ

మొగల్రాజపురం, జనవరి 4: విజయవాడ లయన్స్ క్లబ్ సామరస్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం కస్తూరిబాయిపేట గాంధీబొమ్మల వద్ద వృద్ధులకు అన్నదానం చేసినట్టు క్లబ్ అధ్యక్షురాలు ఆర్.శ్రీలక్ష్మీదేవి తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌సీలు లయన్ దివ్యవాణి, జెడ్‌సీ లక్ష్మీపార్వతి, టి.స్వర్ణకుమారి, జి.లక్ష్మి, కె. శారద, ఎం. సీతారత్నం, ఎన్. ధనలక్ష్మి, పాల్గొన్నారు.


వృద్ధులకు అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలి

గాంధీనగర్, జనవరి 6 : కులాల మధ్య ఉన్న సామాజిక అంతరాలను రూపు మాపటానికి ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించి చట్టం చేయాలని రిజర్వేషన్ల సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జై ఆంధ్ర బాబు డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో శనివారం జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో జైబాబు మాట్లాడుతూ దేశంలోని కార్పొరేట్ పెట్టుబడి వర్గాలు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్నారని, పరిశ్రమల స్థాపనకు మాత్రం ప్రభుత్వ పరంగా అన్ని రాయితీలు పొందుతున్నారని విమర్శించారు.

ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

» ఎమ్మెల్యే బొండా ఉమా

గవర్నర్‌పేట, జనవరి 6 : ప్రజల అభివృద్ధి కోసం పనిచేసే తెలుగుదేశం ప్రభుత్వాన్ని ప్రజలు పెద్దమనస్సుతో ఆశీర్వదించాలని మధ్య నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఐదవ విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమం శనివారం 20వ డివిజన్‌లోని అబ్దుల్ కలాం ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ సందర్భంగా డివిజన్‌లో కొత్తగా మంజూరు అయిన పింఛన్‌లు, రేషన్ కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. డివిజన్‌లో కొత్తగా 105 మందికి తెల్లరేషన్ కార్డులు, 50 మందికి పింఛన్లు, 500 మందికి చంద్రన్న బీమా బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా పేద వర్గాలందరికీ రేషన్ బియ్యం, పంచదార, సంక్రాంతి కానుకలు అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రూ. 200 ఉన్న పింఛన్‌ను రూ. 1000 చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏటా 50 లక్షల మందికి పింఛన్లు అందించడం జరిగిందన్నారు. రాజధాని ప్రకటించాక విజయవాడ రూపు రేఖలు పూర్తిగా మారిపోయాయని, గత 50 ఏళ్లలో జరగనంత అభివృద్ధి మూడున్నర సంవత్సరాల్లోనే జరిగిందన్నారు. పనిచేసే ప్రభుత్వానికి పూర్తి సహకారం అందించాలని, చంద్రబాబు నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. అనంతరం 20 మంది గర్భిణులకు ఎమ్మెల్యే సొంతనిధులతో సామూహిక సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కోసూరు శైలజ, డివిజన్ అధ్యక్షుడు సుబ్బారావు, అధికారులు నరసింహారావు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలనే టీడీపీ ధ్యేయం

సత్యనారాయణపురం : అవినీతి రహిత పాలనే టీడీపీ ధ్యేయం అని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 43వ డివిజన్ దుర్గాపురం టీ వెంకటేశ్వరరావు ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం వేదికగా నిలుస్తుంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత 45లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నారని ఈ జన్మభూమికి మరో ఐదు లక్షల మంది లబ్ధిదారులకు ఫింఛన్లు ఇస్తున్నామని చెప్పారు. డివిజన్‌లో గతంలో 277 పింఛన్లు ఉండగా ఇప్పుడు 554 మందికి ఇస్తున్నామని చెప్పారు. 85 డ్వాక్రాగ్రూపులకు రూ. 52లక్ష లు రుణ మాఫీ చేశామని, రేషన్‌కార్డులు గతంలో 2200 ఉండగా ఇప్పుడు 2500 ఇచ్చామని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్‌కింద కోటి రూపాయలు అందించామన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాల వేడుక సందర్భంగా ఎమ్మెల్యే చేతుల మీదుగా పశుపు, కుంకమ, చీర, చలివిడి అందించారు. కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్నబీమా బాండ్లు, అందించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ, నోడల్ ఆఫీసర్ శ్రీనివాస్, శిశు సంక్షేమశాఖ కార్యదర్శి సునీత, డివిజన్ అధ్యక్షుడు బి.గాంధీ వివిధశాఖల సిబ్బంది పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బొండా ఉమా

చెత్త కుప్పలు తొలగించరూ..!

మధురానగర్, జనవరి 6 : మధురానగర్‌లో పారిశుధ్యం అధ్వానంగా తయారైంది. చెత్త కుప్పలు పేరుకు పోయాయి. డివిజన్‌లో ప్రతి రోజు చెత్తను తొలగిం చిన తరువాత ఇళ్ల నుంచి కాసేపటికే బయట కుప్పలు వేసేస్తున్నారు. దీంతో మరల తెల్లవారే వరకు చెత్త అలానే ఉంటోంది. అసలే సిబ్బంది తక్కువ ఉన్నారనే సాకుతో పనులు సరిగా చేయక పోయినా డివిజన్ నాయకులు, ప్రజలు సర్దుకుపోతున్నారు. ఇదే అదనుగా తీసుకుని కొన్ని వీధుల్లో చెత్తకుప్పలను నెలల తరబడి తరలించకుండా వదిలేస్తున్నారు. పెదపారుపూడి వీధిలో చెత్త కుప్ప ఉండి పోయింది. దాదాపు రెండు నెలల నుంచి తొలగించడం లేదని స్థానికులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దుర్వాసన, దోమలు పెరిగి తీవ్ర ఇబ్బంది పడుతు న్నామని స్థానికులు అంటున్నారు. అధికారు లు స్పందించి వెంటనే చెత్తను తరలించాలని కోరుతున్నారు.



పెదపారుపూడివారి వీధిలో పేరుకుపోయిన చెత్త

26వ డివిజన్ అభివృద్ధికి కృషి : టీడీపీ

విద్యాధరపురం, జనవరి 6 : స్థానిక 26వ డివిజన్‌ను మరింత అభివృద్ధి చేయటానికి తమవంతు సహాయ సహకారులు అందిస్తామని డివిజన్ స్థానిక టీడీపీ నాయకులు తెలిపారు. శనివారం విద్యాధరపురంలోని డివిజన్ పార్టీ కార్యాలయంలో డివిజన్ సమన్వయం కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గత సమన్వయ కమిటీ సమావేశంలో చర్చించిన సమస్యలు ఏమేరకు పరిష్కారం అయ్యాయానని అడిగి తెలుసుకున్నారు.

క్రాఫ్ట్ టీచర్‌కు పీఆర్టీయూ ప్రతిభా పురస్కారం

గవర్నర్‌పేట, జనవరి 6 : ఇండియా ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ సొసైటీ (న్యూఢిల్లీ) వారిచే జాతీయ ఉత్తమ క్రాఫ్ట్ టీచర్ అవార్డు పొందిన కరోధి విజయలక్ష్మిని పీఆర్టీయూ జిల్లా శాఖ నగరంలోని జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా సన్మానించింది. గత ముప్పేయేళ్లుగా జయకిసాన్ ఇంగ్లిషు మీడియం స్కూల్‌లో విజయలక్ష్మి క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్నారు. ఆమె తయారు చేసిన అనేక వస్తువులు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని, ఇటువంటి టీచర్ల వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని ఈ సందర్భంగా పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి. శ్రీను, జీవిఎస్ పెరుమాళ్లు అన్నారు. సన్మాన కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ ఏ. సత్యనారాయణరెడ్డి, నగర శాఖ నాయకులు ఏ. శ్రీని వాసరావు, ఈ. వెంకటరెడ్డి, సునాధ్, వెంకటరావు, సతీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విజయలక్ష్మి దంపతులను సన్మానిస్తున్న పీఆర్టీయూ

శానిటరీ కార్యాలయంపై దాడి

» ముగ్గురు సిబ్బందికి గాయాలు

పాయకాపురం, జనవరి 6 : పాయకాపురం కండ్రికకాలనీలో కాలువలు తీసే విషయమై పారిశుధ్య సిబ్బందికి, కాలనీలోని ఓ కుటుంబానికి మధ్య తలెత్తిన ఘర్షణ శనివారం చినికి చినికి గాలివానలా మారింది. పారిశుధ్య సిబ్బంది పనితీరు బాగోలేదంటూ శానిటరీ కార్యాలయానికి వెళ్లిన పలువురు అక్కడి సిబ్బందిపై దాడిచేయడంతో ముగ్గురు గాయాలపాలైయ్యారు. దాడి ఘటనను తీవ్రంగా పరిగణించిన కార్మికులు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్ద ఎత్తున పాయకాపురం పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. పారిశుధ్య సిబ్బంది శనివారం సాయంత్రం స్థానిక పాతకాలనీ ప్రాంతంలో కాలువలు తీసేందుకు వెళ్లారు. బూదాల శ్యామ్యూల్ ఇంటి వద్ద కాలువలో చెత్త, అపరిశ్రుభం ఉండటాన్ని గమనించిన సిబ్బంది ఇంట్లోని వారిని పిలిచి కాలువల్లో ఇలాంటివి వేస్తే ఊరుకునేదిలేదని మందలించారు. అయితే ఇంటి ముందు కాలువ సక్రమంగా తీయడంలేదని శ్యామ్యూల్, మరో ముగ్గురితో కలిసి ఫిర్యాదు చేసేందుకు దగ్గరలోని కార్యాలయానికి వెళ్లి సిబ్బందిపై దాడి చేశారు.



ఘర్షణ పడుతున్న సిబ్బంది, స్థానికులు

సంక్షిప్తం

గుట్కా విక్రేతలపై కేసు

పాయకాపురం, జనవరి 6 : పాయకాపురం ప్రాంతంలో గుట్కా విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై స్థానిక పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. పెండి వెంకటేశ్వరరావు(30), వీరంకి శ్రీను(47), శ్రీరాం రాఘవేంద్రరావు(54) ప్రకాశ్‌నగర్, శాంతీనగర్ ప్రాంతాల్లో కిళ్లీ కోట్లు నిర్వహిస్తూ గుట్కా అమ్మకాలు జరుపుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వీరిపై దాడి చేసి ఐదువందల గుట్కాప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు.

సమస్యలు పరిష్కరించాలి



రిలే నిరాహారదీక్షలు చేస్తున్న ఉద్యోగులు

సత్యనారాయణపురం, జనవరి 6 : తమ సమస్యలు పరిష్కరించకపోతే ఆమరణ నిరాహారదీక్ష చేపడతామని స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సెలక్టెడ్ ప్యానల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే. అజ్మీర్‌షా అన్నారు. 1997వ సంవత్సరంలో ఎటువంటి ఉత్తర్వులు లేకుండా తొలిగించిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెలక్టెడ్ ప్యానల్ ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ అలంకార్ సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో చేపట్టిన రిలేనిరాహారదీక్షలు రెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలలో అసోసియేషన్ సెక్రటరీ పి.ఆనంద్ ,ట్రెజరర్ సి.శ్రీనివాసులు, ఆర్గనైజింగ్‌సెక్రటరీ యు.ఏడుకొండలు, సునిల్‌కుమార్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

శభాష్ ఆటోవాలా

చిట్టినగర్ జనవరి 6: ప్రయాణికురాలు ఆటోలో వదిలి వెళ్లి రూ 25వేల నగదు బ్యాగ్ దానిలోని పలు ఏటిఎం కార్డులను తిరిగి పోలీసుల సమక్షంలో బాధితురాలికి అందజేసి ఓ ఆటో డ్రైవర్ పలువురు డ్రైవర్లకు ఆదర్శంగా నిలిచాడు. కొత్తపేట శ్రీనివాస్ మహాల్‌కు చెందిన పి. వరలక్ష్మి శనివారం రాత్రి 8.30 గంటల సమయంలో బావాజీపేట సాంబమూర్తి రోడ్డులోని డీ మార్టులో సరుకులు కొనుగోలు చేసింది. అనంతరం ఇంటికి వచ్చేందుకు అక్కడే ఉన్న యనమలకుదురుకు చెందిన పామర్తి సురేష్ ఆటో ఎక్కింది. శ్రీనివాస్ మహాల్ ప్రాంతంలో దిగి సరుకుల బ్యాగ్ తీసుకొని నగదు ఉన్న బ్యాగ్‌ను ఆటోలోనే వదిలేసింది. ఇంటికి వెళ్లిన తరువాత చూసుకోకగా బ్యాగ్ కనిపించలేదు. దీంతో బాధితురాలు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ లోపే ఆటో డ్రైవర్ రామవరప్పాడు రింగ్ వద్ద వెళ్లాడు. దేనికో వెనకకు చూడగా వెనుక సీట్‌లో బ్యాగ్ కనిపించింది. వెంటనే ఆతను తిరిగి కొత్తపేట పోలీస్ స్టేషన్‌కు చేరుకొని బ్యాగ్‌ను పోలీసుల సమక్షంలోనే బాధితురాలి అప్పగించి శభాష్ ఆటోవాలా అని పించుకున్నాడు.

తూర్పు నియోజకవర్గం

స్నేహితుడి తండ్రికి వైద్య ఖర్చులకు సాయం

కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 6: పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి గోవర్ధన్ తండ్రి అనారోగ్యానికి గురవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం స్నేహితులు ఆనంద్, రోహిత్, శేఖర్, ఉమామహేష్, హేమంత్, సుమంత్‌లు ప్రిన్సిపాల్ కె.శివాజీబాబు ద్వారా శనివారం రూ.24 వేలు అందించారు. మెడికల్ విభాగాధిపతి విజయకుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్యామ్ పాల్గొన్నారు.



సంక్షిప్తం

భుజం నొప్పులకు ఫిజియోథెరపితో ఉపశమనం



మాట్లాడుతున్న ఫిజియోథెరపిస్ట్ ఓలాస్ గోరా

పటమట, జనవరి 6 : మెడ, భుజం నొప్పులను మందులతో పాటు ఫిజియోథెరపితో నయం చేయవచ్చని ఫిజియోథెరపిస్ట్ ఓలాస్ గోరా అన్నారు. వాసవ్య నర్సింగ్ హోమ్‌లో శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన పాల్గొని మెడ, భుజం నొప్పులకు ఫిజియోథెరపి అంశంపై మాట్లాడారు. వెన్నుపూసలు బిగుసుకు పోవడం, కండరాలు వాయడం మెడ నొప్పులకు ముఖ్య కారణమన్నారు. నిద్రలో వచ్చిన మెడనొప్పి నిద్రలోనే పోతుందని అనుకోవటం అజ్ఞానమన్నారు. ఇటువంటి నొప్పులకు మందులు తాత్కాలిక ఉపశమనం కల్గిస్తాయే కాని, కండరాల బలాన్ని పెంచవన్నారు. ఫిజియోథెరపి ద్వారా ఇలాంటి నొప్పులను తేలికగా తగ్గించవచ్చన్నారు. మధుమేహం, రుమటాయిడ్ ఆర్థరైటిస్, యాంకిలైనింగ్ స్పాండిలోసిస్‌తో భుజం, సర్వైకల్ స్పైన్‌లో మార్పులకు కారణాలన్నారు. వీటితో భుజం, వెన్నులోని జాయింట్స్ స్టిఫ్‌గా మారి విపరీతమైన నొప్పి వస్తుందన్నారు.అత్యాధునిక చికిత్సా విధానాలతో, వివిధ వ్యాయామాలతో జాయింట్స్‌ను స్థిరంగా, కండరాలను పటిష్టంగా మార్చవచ్చునన్నారు. డాక్టరు మారు అధ్యక్షతన జరిగిన ఆరోగ్య సదస్సులో పలువురు మెడ, భుజం నొప్పులకు సంబంధించి పలు సందేహాలడిగి నివృత్తి చేసుకున్నారు.

సంక్రాంతి సంబరాలు

- పాఠశాలల్లో ముందే వచ్చిన సంక్రాంతి
- వేడుకగా సంప్రదాయ వస్త్రధారణ, ముగ్గుల పోటీలు



భోగిమంటలు



నలంద విద్యా నికేతన్ : పెద్దల దీవెనలతో చిన్నారులకు భోగిపండ్లు



శ్రీకృష్ణుడు, గోదాదేవి వేషధారణలో చిన్నారులు

పటమట, జనవరి 6 : స్థానిక నలందా విద్యా నికేతన్ ప్రైమరీ విభాగంలో శనివారం సంక్రాంతి సంబరాలు-2018 ఘనంగా జరిగాయి. బొమ్మల కొలువు, రంగవల్లులు, భోగిమంటలు, చిన్నారులకు భోగిపండ్లు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలతో సంక్రాంతి ముందే వచ్చింది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యాదల పద్మజ మాట్లాడుతూ మరచిపోతున్న మన సంస్కృతిని పిల్లల ద్వారా తట్టిలేపటమే ఈ సంక్రాంతి-2018 ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో

మొగల్రాజపురం : వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూలులో సంక్రాంతి సంబరాలు శనివారం నిర్వహించారు. కన్వీనర్ ప్రభాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు పట్టు వస్త్రధారణ, పూలజడలు, సంప్రదాయ వస్త్రధారణతో అలరించారు. శ్రీకృష్ణుడు, గోదాదేవి వేషధారణతో పాటలు, నృత్యాలు చేసి వేడుకల్లో సంక్రాంతి సంతోషాన్ని ప్రతిబింబించేలా చేశారు. మరో పక్క సంక్రాంతికి వచ్చే పిట్టల దొర, బుడబుక్కల వేషధారణతో విద్యార్థులు అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఎల్.ఎస్. రాంబాబు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలతో సెల్ఫీలు దిగడంలో పోటీలు పడ్డారు.



డూడూ బసవన్న వేషధారణతో అలరించిన చిన్నారులు



సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో ...



నలందలో రంగవల్లులు దిద్దుతున్న అతివలు



హరిలో రంగ హరి

విమర్శలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు

- వేగే వెంకటేశ్వరరావు

మొగల్రాజపురం, జనవరి 6 : పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న టీడీపీపై వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలను ప్రజలే తిప్పికొట్టి బుద్ధి చెబుతారని టీడీపీ అర్బన్ ఉపాధ్యక్షుడు వేగే వెంకటేశ్వరరావు అన్నారు. మొగల్రా జపురంలోని ఆయన కార్యాలయంలో శనివారం విలేఖరుల సమావేశం జరిగింది. ప్రజాదరణ పొందుతూ దూసుకువెళుతున్న టీడీపీని చూసి వైసీపీ నాయకులు మాల్లాది విష్ణు, వెలంపల్లి శ్రీనులకు చెమ టలు పడుతున్నాయని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ, విప్ బుద్దా వెంకన్న మీద ఆసూయతో అవాకులు చెవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బుద్ధిగా వ్యవహరించాల్సిందిగా ఆయన హితవు పలికారు.

ఆరోగ్యవంతులందరూ రక్తదానం చేయాలి



రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

పటమట, జనవరి 6 : డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం బెంజిసర్కిల్ వేదిక కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని పట్టభద్రుల శాసన మండలి సభ్యుడు బొడ్డు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయటం వల్ల ఒక మనిషి మరో ముగ్గురి ప్రాణాలను కాపాడవచ్చునన్నారు.

ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువకులకు అభినందనలు తెలిపారు. మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దోనేపూడి కాశీనాథ్, ఎంబీవీకే రాష్ట్ర కార్యదర్శి పిన్నమనేని మురళీకృష్ణ, సీఐటీయూ తూర్పునగర కార్యదర్శి బోజడ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మౌజన్ హత్య కేసులో పలు అనుమానాలు



మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫిజా

గంగూరు (పెనమలూరు), జనవరి 6: రాజమండ్రి మసీదులో మౌజన్ హత్య కేసులో పలు అనుమానాలు ఉన్నాయని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి.ఫిజా అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఒక చిల్లర దొంగ ఫణికుమార్ దొంగతనం కోసం వచ్చి హత్య చేశాడని, హుండీలో డబ్బులు దోచుకెళ్లాడని చెబుతున్నారన్నారు. అసలు మసీదు లో హత్య జరిగిన తీరు, పవిత్ర గ్రంథం ఖురాన్ తగలబెట్టిన తీరు చూస్తే ఒక్కరే కాదని, మరికొందరు ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు.

యువతి కనపడటం లేదని ఫిర్యాదు

చోడవరం (పెనమలూరు), జనవరి 6: యువతి కనపడటం లేదని అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పామర్రు మండలం పెం జెండ్రకు చెందిన యువతి డిసెంబరు 22న చోడవరంలోని బంధువుల ఇంటి కి వచ్చింది. తిరిగి ఈ నెల 2న తన ఊరు వెళ్లిపోతున్నానని చెప్పి కనిపించ లేదు. దీంతో చోడవరానికి చెందిన బంధువు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మెడికల్ కంపెనీపై ఫిర్యాదు : కేసు నమోదు

గోసాల (పెనమలూరు), జనవరి 6: ఒక మెడికల్ కంపెనీ నుంచి తీవ్రమైన దట్టమైన పొగ, దుర్వాసన వల్ల పర్యావరణానికి ముప్పు కలుగుతోందని పోలీసులకు ఫిర్యాదు అందింది. పోలీసుల కథనం ప్రకారం గోసాల పరిధిలోని మెడికల్ కంపెనీకి సంబంధించిన చెత్తా చెదారానికి నిప్పు పెట్టడంతో దట్టమైన పొగ, దుర్వాసన వెదజల్లినట్లు వీఆర్వో ఏసుపాదం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండో వ్యక్తికి పింఛన్ ఇచ్చే యోచన

జన్మభూమి సభలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, జనవరి 6: కుటుంబంలోని రెండో వ్యక్తికి కూడా ఫించన్లు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి సన్నాహాలు చేస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. ఎనిమిదో డివిజన్‌లోని ఫన్‌టైమ్స్ క్లబ్‌లో శనివారం ఐదో విడత జన్మభూమి జరిగింది. గద్దె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అర్హులకు అందించటమే జన్మభూమి లక్ష్యమన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు గద్దె రామ్మోహన్, జాస్తి సాంబశివరావులు అందించారు. భాషా సాంస్కృతిక శాఖ బృందం ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డివిజన్ నాయకులు పాలడుగు దుర్గాప్రసాద్, గల్లా సదాశివరావు, కార్పొరేటర్లు చెన్నుపాటి గాంధీ, పామర్తి కిషోర్, చెన్నుపాటి ఉషారాణి, కొలసాని నాగమణి, గల్లా సదాశివరావు, అధికారులు కె. కోటేశ్వరరావు, ఉదయ్‌భాస్కర్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సారథ్యంలో పేదరికం లేని రాష్ట్రం సాధ్యం

భారతీనగర్ జనవరి 6: చంద్రబాబు సారథ్యంలో త్వరలో పేదరికం లేని రాష్ట్రం సాధ్యమని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, నగర మేయర్ కోనేరు శ్రీధర్ అన్నారు. రెండో డివిజన్‌లోని శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ పరిటాల ఓంకార కల్యాణ మండపంలో శనివారం ఐదో విడత జన్మభూమి జరిగింది. మేయర్ కోనేరు శ్రీధర్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, డివిజన్ కార్పొరేటర్ దేవినేని అపర్ణ పాల్గొని 250 మందికి రేషన్ కార్డులు, 108 మందికి పింఛన్లు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలుపై పర్యవేక్షణకు చంద్రబాబు తాజాగా డివిజన్‌లో 30 కుటుంబాలకు సాధికారమిత్రను నియమిస్తున్నారు. డివిజన్‌లో 83 డ్వాక్రా గ్రూపులకు రూ. 2 కోట్ల 14 లక్షల రుణాలు అందజేశారు. రివాల్వింగ్ ఫండ్‌గా 16 మందికి రూ. 10 వేల చొప్పున ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అందజేశారు. మేయర్ కోనేరు శ్రీధర్ మాట్లాడుతూ దానాలు చేయడంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముందంజలో ఉన్నారన్నారు. కార్పొరేటర్ దేవినేని అపర్ణ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డివిజన్‌లో సబ్‌స్టేషన్ నిర్మించారని తెలిపారు. నోడల్ అధికారి ప్రభాకర్, జన్మభూమి ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, ఏఎస్‌వో ఉదయ భాస్కర్, విద్యుత్ శాఖ, దుర్గగుడి ధర్మకర్తల మండలి చైర్మన్ యలమంచలి గౌరంగబాబు, కార్పొరేటర్ చెన్నుపాటి గాంధీ, ఉషారాణి పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్ కార్డులను అందజేస్తున్న గద్దె రామ్మోహన్, కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు తదితరులు

నేడు జన్మభూమి జరిగే ప్రాంతాలివే ..

కార్పొరేషన్, జనవరి 6 : నియోజకవర్గంలోని 14వ డివిజన్‌లో రామలింగేశ్వరనగర్, మల్టీపర్పస్ బిల్డింగ్‌లో ఆదివారం జన్మభూమి జరుగుతుంది. ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు జరిగే ఈ కార్యమాన్ని నోడల్ అధికారి ఎం. ఐజాక్ ప్రభాకర్ పర్యవేక్షిస్తారు. టీమ్ లీడర్ కె. కోటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ల అధ్యక్షతన సభలను నిర్వహిస్తారు.

పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ విఫలం

యనమలకుదురు (పెనమలూరు రూరల్), జనవరి 6: యనమలకుదురులో సంపూర్ణ పారిశుధ్యానికి ఎన్ని విధాలుగా ప్రయత్నించినా పంచాయతీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. యనమలకుదురు కొత్త పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి - మా ఊరు గ్రామ సభ శనివారం జరిగింది. తొలుత గ్రామస్థులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లాకుల వంతెన నిర్మాణానికి అధికారులు ఎన్నో ఇబ్బందులు సృష్టించారన్నారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి వంతెన నమూనాను మార్పు చేసి రూ. 30 కోట్లతో అంచనా వేసినట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తానన్నారు. సంక్రాంతి తరువాత కొండ వెనుక శివపార్వతినగర్ నుంచి డొంకరోడ్డు వరకు ఉన్న రహదారులన్నీ మరమ్మతులు చేయించనున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా జన్మభూమి కమిటీలు కృషి చేయాలన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను అందజేశారు.

సంక్షిప్తం

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవరచుకోవాలి

శివానందలహరి



చిన్నారులకు మిఠాయిలు పంచిపెడుతున్న శివానందలహరి

గుణదల, జనవరి 7 : ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని అలవర్చుకోవాలని అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాదిపతి శివానందలహరి అన్నారు. పటమట గోవిందరాజు ధర్మ ఈనాం ట్రస్ట్ నగర పాలక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనంలోకి ప్రతి శనివారం పెరుగు, నెలలో మొదటి శనివారం స్వీటు పంపిణీ కార్యక్రమం శనివారం ప్రారంభించారు. శివానందలహరి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ చదువు పూర్తయిన తరువాత అమెరికా వెళ్లాలన్న ఆలోచన మానుకుని మేధాశక్తిని మనదేశానికి ఉపయోగపడేలా ఇక్కడే ఉండి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలని కోరారు. అనంతరం మధ్యాహ్న భోజనంలో అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమం తరపున 500 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో స్వీటు, పెరుగు పంపిణీ చేశారు.

అవగాహనా ర్యాలీ

గవర్నర్‌పేట, జనవరి 6 : బహిరంగ మలమూత్ర విసర్జన వల్ల ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని, పరిసరాలు అపరిశుభ్రంగా తయారవుతాయని డాక్టర్ నోరి రామశాస్త్రి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఎం.వి.డి. ప్రసాద్ అన్నారు. ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విభాగం ఆధ్వర్యంలో బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనా ర్యాలీ శనివారం జరిగింది. బందరు లాకుల సెంటర్‌లోని కళాశాల ప్రాంగణం నుంచి ప్రారంభమైన ర్యాలీ బందరు రోడ్డు వెంట రాఘవయ్య పార్కు వరకు సాగింది. ర్యాలీని ప్రారంభించిన అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన వలన కలిగే అనర్థాలను వివరించారు. ర్యాలీలో ఎన్‌ఎస్‌ఎస్ విభాగం అధికారి డాక్టర్ కె. మధుసూదనరావు, వైస్ ప్రిన్సిపాల్ సాయిసుధాకర్, డాక్టర్ టి.మల్లయ్య, డాక్టర్ సుగుణ జ్యోతి, కోలా విజయకుమారి, అనిల్‌కుమార్, కేశవరావు పాల్గొన్నారు.

క్లిక్.. పోస్ట్
Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9985411602

డ్రెయిన్‌ను శుభ్ర పరచారు

క్లిక్‌పోస్టుకు స్పందన

పటమట, జనవరి 7 : పటమట డొంకరోడ్డులో వ్యర్థాలతో పూడుకు పోయిన డ్రెయిన్‌పై క్లిక్‌పోస్టులో వచ్చిన వార్తకు స్పందించి శానిటరీ సిబ్బంది శనివారం డ్రెయిన్లను శుభ్రపరిచారు. వారం లో రెండు, మూడు రోజులకు ఒకసారైనా మురుగు నీటి కాల్వలను శుభ్రం చేయాలని ప్రజలు ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ జానకీరామ్‌ను కోరారు.





కస్తూరిబాయిపేట గాంధీబొమ్మల వద్ద వృద్ధులకు అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

సామరస్య అన్నదాన వితరణ

మొగల్రాజపురం, జనవరి 6: విజయవాడ లయన్స్ క్లబ్ సామరస్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం కస్తూరిబాయిపేట గాంధీబొమ్మల వద్ద వృద్ధులకు అన్నదానం చేసినట్టు క్లబ్ అధ్యక్షురాలు శ్రీలక్ష్మీదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌సీలు లయన్ దివ్యవాణి, జెడ్‌సీ లక్ష్మీపార్వతి, టి.స్వర్ణకుమారి, జి.లక్ష్మి, కె. శారద, ఎం. సీతారత్నం, ఎన్. ధనలక్ష్మి, పాల్గొన్నారని ఆమె తెలిపారు

శానిటరీ కార్యాలయంపై దాడి

ముగ్గురు సిబ్బందికి గాయాలు

పాయకాపురం, జనవరి 6 : పాయకాపురం కండ్రికకాలనీలో కాలువలు తీసే విషయమై పారిశుధ్య సిబ్బందికి, కాలనీలోని ఓ కుటుంబానికి మధ్య తలెత్తిన ఘర్షణ శనివారం చినికి చినికి గాలివానలా మారింది. పారిశుధ్య సిబ్బంది పనితీరు బాగోలేదంటూ శానిటరీ కార్యాలయానికి వెళ్లిన పలువురు అక్కడి సిబ్బందిపై దాడి చేయడంతో ముగ్గురు గాయపడ్డారు. దాడి ఘటనను తీవ్రంగా పరిగణించిన కార్మికులు దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్ద ఎత్తున పాయకాపురం పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకున్నారు. నిందితులపై చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. పారిశుధ్య సిబ్బంది శనివారంస్థానిక పాతకాలనీ ప్రాంతంలో కాలువులు తీసేందుకు వెళ్లారు. బూదాల శామ్యూల్ ఇంటి వద్ద కాలువలో చెత్త, ఉండటాన్ని గమనించిన సిబ్బంది ఇంట్లోని వారిని పిలిచి కాలువల్లో చెత్త వేయొద్దని హెచ్చరించారు. అయితే ఇంటి ముందు కాలువ సక్రమంగా తీయడంలేదని శ్యామ్యూల్, మరో ముగ్గురితో కలిసి ఫిర్యాదు చేసేందుకు దగ్గరలోని కార్యాలయానికి వెళ్లి సిబ్బందిపై దాడి చేశారు. సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.


బ్రదర్ జిమ్మీతో పూర్వ విద్యార్థులు

సెయింట్ జాన్స్ పూర్వ విద్యార్థుల సమావేశం నేడు

గన్నవరం, జనవరి 6: స్థానిక వీఎస్ సెయింట్ జాన్స్ పాఠశాల 1993వ సంవత్సరం 10వ తరగతి పూర్వ విద్యార్థుల సమావేశం ఆదివారం జరగనుంది. దేశ విదేశాల్లో ఉన్నత స్థాయిలో ఉన్న వారు శనివారం పాఠశాలకు చేరుకుని ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రిన్సిపాల్ బ్రదర్ బాలశౌరి, సీనియర్ ఉపాధ్యాయులు బ్రదర్ జిమ్మిని కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు.

రైతులకు సబ్సిడీపై యంత్రాలు

- కేసరపల్లి జన్మభూమిలో సభల పరిశీలకులు, ఐఏఎస్ అధికారిణి ఉషాకుమారి

కేసరపల్లి(గన్నవరం) జనవరి 6 : అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో పని చేస్తోందని జన్మభూమి సభల పరిశీలకులు, ఐఏఎస్ అధికారిణి ఉషాకుమారి అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లి పంచాయతీ వద్ద శనివారం జన్మభూమి-మా ఊరు సభ మండల ప్రత్యేకాధికారి సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో ఉషాకుమారి మాట్లాడుతూ పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇవ్వటం జరుగుతుందని, రైతులను ప్రోత్సహించేందుకు సబ్సిడీపై యంత్రాలు ఇస్తున్నారన్నారు. ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో 40 గ్రామాల్లో పూర్తి స్థాయిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. అర్హులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నారని చెప్పారు. డీసీపీ గజరావ్ భూపాల్ మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘించి కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ కార్డులు పంపిణీ చేసి, లబ్ధిదారులకు సంక్రాంతి కానుకలు అందజేశారు. ఆదర్శ రైతు పి.నరేంద్రను ఘనంగా సత్కరించారు. చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది యాత్ర నిర్వహించారు. ఎంపీపీ పట్రా కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ, సర్పంచ్ సాతులూరి శివనాగరాజకుమారి, ఎంపిడీవో వై.ఇందిరా ప్రియదర్శిని, తహసీల్దారు ఎం.మాధురి, ఈవోపీఆర్డీ వివిఎస్ జాన్సన్, కార్యదర్శి ఆర్.శ్రీనివాసరావు, ఏసీపీ విజయ్ భాస్కర్ తదితర అధికారులు పాల్గొన్నారు.


ఉత్తమ రైతును సన్మానించి మాట్లాడుతున్న ఉషాకుమారి

జక్కులనెక్కలంలో....

జక్కులనెక్కలం పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి సభ నిర్వహించారు. సీఎం సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేశారు. ఆయా శాఖ అధికారులు సంక్షేమ పథకాలను వివరించారు. ప్రకృతి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గర్భిణీలకు సీమంతాలు చేశారు. ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రామంలోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ కాట్రు ఏసమ్మ, ఏవో తేజశ్వి, ఏఈలు నాగేశ్వరరావు, బాబూరావు, సాయిబాబు, ఐసీడీఎస్ సీడీపీవో సుకన్య తదితరులు పాల్గొన్నారు.

గన్నవరంలో....

గన్నవరంలో చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది యాత్రను నిర్వహించారు. చెంబును భూమిలో పాతిపెట్టారు. పంచాయతీ కార్యదర్శి టి.విజయసారథి, వీఆర్వో లోకేష్, తదితరులు పాల్గొన్నారు. కార్యాలయంలో టీవీ ఏర్పాటు చేసి సీఎం సందేశాన్ని వినిపించారు. అన్ని గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి.


గన్నవరంలో చెంబు పూడుస్తున్న కార్యదర్శి విజయసారథి

వార్తలు


దుల్హన్ పథకం చెక్కు అందజేస్తున్న ఎంపీపీ కవిత

దుల్హన్ చెక్కు అందజేత

గన్నవరం, జనవరి 6: ముస్లీం మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అని ఎంపీపీ పట్రా కవిత అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముస్తాబాదకు చెందిన షేక్ ఇస్మాయేల్ వివాహానికి దుల్హన్ పథకం ద్వారా మంజూరైన రూ.50వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ పథకం వర్తిస్తుందని చెప్పారు.మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు ఎస్కె ఎంఎం అబుల్ కలాం, బట్టు రుషి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.


వేంపాడులో చెంబు శవయాత్ర

చెంబుకు అంతిమ యాత్ర

ఉంగుటూరు, జనవరి 6: బహిరంగ మలవిసర్జన చేయడం మాని గ్రామాన్ని అభివృద్ధిపరచుకోవాలని ఎంపీపీ గుడె ఇందిర సూచించారు. మండల వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఆత్మగౌరవ దీక్షల్లో శనివారం చెంబుకు అంతిమ యాత్ర నిర్వహించారు. వేంపాడులో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొన్నారు. చెంబు చచ్చింది ఆత్మగౌరవం నిలిచిందంటూ గ్రామస్తులు, విద్యార్థులు చెంబు శవయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆర్.యుగంధర్, ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఈవోపీఆర్‌డీ నరసింహారావు, వైస్ ఎంపీపీ సింహాచలం, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

13 నుంచి షటిల్ టోర్నమెంట్

కె.తాడేపల్లి (విజయవాడ రూరల్), జనవరి 6 : విజయవాడ రూరల్‌లోని కొత్తూరు తాడేపల్లిలో ఐదు గ్రామాల స్థాయిలో ఈ నెల 13 నుంచి షటిల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కె.తాడేపల్లి, వెలగలేరు, జక్కంపూడి, అంబాపురం, నైనవరం గ్రామాలకు చెందిన క్రీడాకారులే పాల్గొనాలన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 10లోగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 94047 22888, 9246418037 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

బాబు అధికారంలోనే పేదలకు న్యాయం

- ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్

గుణదల, జనవరి 6: చంద్రబాబు అధికారంలో ఉంటేనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని గన్నవరం ఎంఎల్ఏ వల్లభనేని వంశీమోహన్ అన్నారు. ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం ప్రసాదంపాడులో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు దరఖాస్తులు పెట్టుకునేందుకు జన్మభూమి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం ముగ్గురు పేదలకు ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి 5వేల చొప్పున చెక్కులు అందజేశారు. 20మంది చిరువ్యాపారులకు తోపుడు బళ్లు, బడ్డీకొట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాదంపాడు సర్పంచ్ ఈడ్పుగంటి నళిని, ఉప సర్పంచ్ కొమ్మా కోటేశ్వరరావు(కోట్లు), జడ్పీటీసీ సభ్యుడు కందిమళ్ల అంజనీకుమారి, ఎంపీపీ వడ్లమూడి జగన్మోహనరావు, టీడీపీ మండల అధ్యక్షుడు కొల్లా ఆనంద్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ చెన్ను కమల రాజు, బొప్పన హరికృష్ణ, టీడీపీ నాయకులు కందిమళ్ల ఆంజనేయులు, ప్రసాదంపాడు ఈవో సుబ్బారావు, ఎండీవో కొడాలి అనురాధ, తహసీల్దార్ ఎ.రవీంద్ర, ఎంఈవో వెంకటరత్నం, ప్రత్యేక అధికారి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎనికేపాడులో....

ఐదవ విడత జన్మభూమి కార్యక్రమం ఎనికేపాడు గ్రామంలో శనివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎల్ఏ వల్లభనేని వంశీమోహన్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభలు, జన్మభూమి వేదికలు గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించుకోవడానికి దోహదపడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వరికూటి కోటేశ్వరరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కోనేరు సుబ్బారావు, గ్రామ ఈవో బొమ్మసాని శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు గోగం బాలకోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోనేరు శివరామకృష్ణ(పెదబాబు), పంచాయతీ సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు. .


తోపుడు బండి పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వల్లభనేని వంశీ

బాపులపాడులో వినూత్న ప్రదర్శన

హనుమాన్‌జంక్షన్, జనవరి 6: చెంబుచచ్చింది... ఆత్మగౌరవం బతికింది అన్న నినాదంతో బాపులపాడులో శనివారం పంచాయతీ పాలకులు వినూత్న ప్రదర్శన నిర్వహించారు. ఆత్మగౌరవ దీక్షలో భాగంగా 19వ రోజు శనివారం సర్పంచ్ కాకాని అరుణ, పంచాయతీ కార్యదర్శి కలపాల లక్ష్మి ఆధ్వర్యంలో ఒక చెంబును అలంకరించి దాన్ని శ్మశానం వరకు ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. పాఠశాల విద్యార్థులు, పంచాయతీ సభ్యులు, గ్రామస్థులు శ్మశానం మూలకు వెళ్లి ఆ చెంబును పాతిపెట్టి సమాధి చేశారు.

జంక్షన్‌లో 5కే రన్ నేడు

హనుమాన్‌జంక్షన్, జనవరి 6: జన్మభూమి - మాఊరు కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం హనుమాన్ జంక్షన్‌లో 5కే రన్ నిర్వహించనున్నారు. బాపులపాడు పంచాయతీ ఆధ్వర్యంలో ఉదయం 6.30కు జంక్షన్ సెంటర్ నుంచి 5కే రన్ ప్రారంభమవుతుందని ప్రజలు పెదసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సర్పంచ్ కాకాని అరుణ విజ్ఞప్తి చేశారు.

పోలవరం ఆంధ్రాకు వరం

నేటి నుంచి పాదయాత్ర

నున్న (విజయవాడ రూరల్),జనవరి 6 : పోలవరం కాంగ్రెస్ మానస పుత్రిక అని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి, నున్న గ్రామ సర్పంచ్ కర్రె విజయ్‌కుమార్ అన్నారు. ఆంధ్రకు పోలవరం వరమని, దీని కోసం మహాపాదయాత్ర ఆదివారం నుంచి చేస్తున్నట్లు తెలిపారు. నున్నలో శనివారం ఆయన పాదయాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. ఆదివారం ధవళేశ్వరం నుంచి పాదయాత్ర ప్రారంభమై 9వ పోలవరం వద్ద ముగించనున్నామన్నారు. 10న పోలవరంలో సత్యాగ్రహం చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోవిందు నాగబాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు వేళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


కాంగ్రెస్ యాత్ర పోస్టర్ విడుదల చేస్తున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి విజయకుమార్

నున్న, పాతపాడుల్లో జన్మభూమి - మా ఊరు సభలు రేపు

విజయవాడ రూరల్, జనవరి 6 : విజయవాడ రూరల్‌లోని నున్న, పాతపాడు, గ్రామాల్లో ఈ నెల 8వ తేదీన జన్మభూమి గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కొడాలి అనురాధ తెలిపారు. ఈ సభలకు గన్నవరం శాసన సభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ తదితరులు హాజరు కానున్నారని, ఆయా గ్రామాల ప్రజలు ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి

గన్నవరం, జనవరి 6: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ ప్రత్యేక దృష్టి సారిస్తుందని ఆర్‌జేడీ డి.దేవానందరెడ్డి అన్నారు. శనివారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల అసెంబ్లీ జరుగుతుండగా వచ్చి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలన్నారు. ఖాళీ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఉచితంగా మధ్యాహ్న భోజనం, యూనిఫాం అందజేస్తున్నట్లు చెప్పారు. పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌ను విజయవంతంగా నిర్వహించటంతో అభినందించారు. హెచ్‌ఎం జేవీడీవీ ప్రసాద్, నిమ్మగడ్డ శేఖర్, పీడి చంద్రశేఖర్, ఏసుబాబు పాల్గొన్నారు.

చెంబుకు పాడె

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 6: ఆత్మగౌరవ దీక్షలో భాగంగా శనివారం బాపులపాడు మండలంలోచెంబుకు చరమగీతం పాడారు. ఏ.సీతారాంపురంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కోటిలింగమ్మ నాయకత్వంలో విద్యార్థులు చెంబును ఊరేగించారు. రేమల్లె, బొమ్ములూరు గ్రామాల్లో కార్యదర్శి సిహెచ్ .ఆంజనేయులు, వేలేరులో శ్యామలరావు, వీరవల్లిలో జవహర్‌లాల్ చెంబు చచ్చింది కార్యమాన్ని నిర్వహించారు.



చెంబును కాటికి పంపుతున్న దృశ్యం



పశువైద్యశిబిరాన్ని ప్రారంభించిన ఆళ్ల వెంకటగోపాలకృష్ణారావు

250 పశువులకు వైద్యపరీక్షలు

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 6: బాపులపాడు మండలం రంగన్నగూడెం, వేలేరు , కె.సీతారాంపురం, రామన్నగూడెం గ్రామంలో శనివారం పశు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో దాదాపు 250 పశువులకు గర్భకోశ చికిత్సలు నిర్వహించినట్లు బాపులపాడు మండల సహాయసంచాలకులు చినవెంకటరెడ్డి తెలిపారు. రంగన్నగూడెంలో డాక్టరు సధారాణి, వేలేరులో డాక్టరు మల్లిబాబు, కె.సీతారాంపురంలో డాక్టరు స్వాతి అయ్యప్పల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు జరిపారు. రంగన్నగూడెంలోఎంపీపీ కోమలి, రాష్ట్ర ఎఫెక్సు కమిటీ చైర్మన్ ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, తహసీల్దార్ గోపాలకృష్ణ, స్పెషలాఫీసర్ సత్యనారాయణ శిబిరాన్ని ప్రారంభించి పర్యవేక్షించారు.

ప్రకృతి సేద్య గ్రామంగా కాకులపాడు

» విజయ మిల్క్ యూనియన్ డైరెక్టర్ చలసాని ఆంజనేయులు

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 6 : గ్రామంలోని ప్రతి వ్యవసాయ కుటుంబానికి నెలకు రూ. 10 వేలు ఆదాయం సాధించాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపును లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలని విజయ మిల్క్ యూనియన్ డైరెక్టరు, బాపులపాడు మండలం కాకులపాడు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ చలసాని ఆంజనేయులు గ్రామ రైతులకు విజ్ఞప్తి చేశారు. చలసాని ఆంజనేయులు నాయకత్వంలో గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని ఆచరించే విధంగా రైతులు కార్యచరణ చేపట్టారు. అందులో భాగంగా ఇటీవల హర్యానా నుంచి 30 మంది రైతులకు అధిక పాలదిగుబడి ఇచ్చే గేదెలను సబ్సిడీపై పంపిణీ చేశారు. వాటిని పెంచడం కోసం 50 ఎకరాల్లో ఊరూర పశుగ్రాస క్షేత్రాల పథకం కింద పచ్చగడ్డి పెంపకాన్ని చేపట్టారు. మేలు జాతి ఆవులు పెంపకాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో శనివారం కాకులపాడు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం ఆంజనేయులు అధ్యక్ష్యతన జరిగింది. ఈ సందర్భంగా చలసాని మాట్లాడుతు గ్రామంలో ఉన్న వనరులను వినియోగించుకొని తక్కువ ఖర్చుతో అధికాదాయాన్ని సాధించే విధంగా రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

ఐటీసీ కంపెనీ, భారతీయ ఆగ్రో ఇండస్ట్రీస్ ఫౌండేషన్ (బిఏఐఎఫ్), ఏపీ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజన్సీ ప్రతినిధులు రైతులకు మేలు జాతి ఆవులు పెంపకం, వాటి వలన వచ్చే లాభాలపై అవగాహన కల్పించారు. ఆవుల్ని పెంచడంతో పాటు గ్రామాన్ని గో ఆధారిత వ్యవసాయ గ్రామంగా కాకులపాడును తీర్చిదిద్దడానికి అవసరమైన సహాయ సహకారాలను అందించడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు ఏపీ లైవ్ స్టాక్ ఏజెన్సీ ప్రతినిధి డాక్టరు సాయి బుచ్చారావు చెప్పారు. 200 మంది రైతులు 400 ఆవుల్ని పెంచడానికి ముందుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బైప్ రాష్ట్ర ప్రతినిధి గోపాల్ రెడ్డి, కో-ఆర్డినేటర్ కె.మల్లికార్జునయ్య, బైప్ ఫౌండేషన్ సలహాదారుడు డాక్టరు చక్రవర్తి, బాపలపాడు మండల వ్యవసాయాధికారి డి.శ్రీనివారావు గ్రామాభివృద్ధి కమిటీ డైరక్టర్లు యలమంచిలి శేషగిరిరావు, దొప్పలపూడి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు కత్తుల ఎలీసారావు పాల్గొన్నారు.



రైతుల అవగాహన సభలో మాట్లాడుతున్న బైప్ ప్రతినిదులు, పక్కనే చలసాని



పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీపీ కోమలి, ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, స్పెషలాఫీసర్ సత్యనారాయణ

సమస్యల పరిష్కారమే లక్ష్యం

» జన్మభూమి గ్రామసభలో మండల స్పషలాఫీసర్ సత్యనారాయణ

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 6 : ప్రజల సమస్యలను పరిష్కరించే లక్ష్యంతోనే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రజలు దీనిని వేదికగా మలుచుకోవాలని మెప్మా పీడీ బాపులపాడు మండల ప్రత్యేక అధికారి పి.సత్యనారాయణ చెప్పారు. శనివారం బాపులపాడు మండలం రంగన్నగూడెంలో జరిగిన జన్మభూమి గ్రామ సభలో పాల్గొని ప్రసంగించారు. ఎంపీపీ తుమ్మల కోమలి మాట్లాడుతూ గ్రామంలో 54 ఎన్టీఆర్ పక్కా గృహాలు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్ర ఎఫెక్సు కమిటీ సభ్యులు ఆళ్ల వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతు గ్రామంలో 230 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసిపట్లు చెప్పారు. 9 మందికి చంద్రన్న బీమా పథకం కింద పరిహారం అందించినట్లు తెలిపారు. సర్పంచ్ నత్తా ప్రసన్నరావు అధ్యక్షత వహించిన ఈ సభకు తహసీల్దార్ కె .గోపాలకృష్ణ నాయకత్వం వహించారు. వేలేరు గ్రామ సభకు కూడా తహసీల్దార్ గోపాలకృష్ణ నాయకత్వం నిర్వహించారు. ఈ సభలో వేలేరు గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ వేముపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ బాణావతులు కుమారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్. కేశవరెడ్డి నాయకత్వంలో రామన్నగూడెం, కె .సీతారాంపురం గ్రామాల్లో సభలు జరిగాయి. కె.సీతారాంపురం గ్రామ సభలో అపరాల బీమా పరిహారం రాలేదని, గ్రామంలోని బీసీ కాలనీలో రోడ్లు సరిగ్గాలేవని పలువురు సభ దృష్టికి తెచ్చారు.ఉపాధి హామీ కింద పని చేసిన వారికి కొంత మందికి కూలీ డబ్బులు పడలేదని వాపోయారు. దీంతో ఏఈ రామ్మోహనరావు మాట్లాడుతు గ్రామానికి 10 శాతం కంట్రిబ్యూషన్ కింద రూ.1.50 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే పనులు మొదలు పెడతారని చెప్పారు. ఈ సభల్లో సర్పంచ్‌లు రమేష్, సొదిమెల్ల భాగ్యం, టీడీపీ మండల కార్యదర్శి చెన్నుబోయిన శివయ్య, దానియేలు పాల్గొన్నారు. చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఏఐటీయూసీ కార్యాలయ ప్రారంభం నేడు

గొల్లపూడి, జనవరి 6: స్థానిక హైస్కూల్ వద్ద నూతనంగా నిర్మించిన ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు చలసాని వెంకటరామారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు వన్ సెంటర్ నుంచి కార్యాలయం వరకు పాద యాత్రగా వచ్చి అనంతరం కార్యాలయా న్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

బాకీ వసూలు సరికాదు: ప్రసాద్

గన్నవరం జనవరి 6: అక్రమంగా డెల్టా షుగర్ కర్మాగారాన్ని మూసివేయటమే కాకుండా బలవంతంగా రైతుల నుంచి బాకీ వసూళ్లకు పూనుకోవటం సరికాదని రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డిఎస్ ప్రసాద్ అన్నారు. శనివారం స్థానిక సంఘ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. చెరకు సాగు సమయంలో ప్రోత్సాహకాలుగా అందించిన ఎరువులు, పురుగు మందులు, ఇతర వనరుల ఖరీదును రైతుల అంగీకారం లేకుండా వసూలు చేయాలని కేన్ కమిషనర్ ఆదేశాలు జారీ చేయటం దుర్మార్గమన్నారు. కర్మాగారాన్ని కాపాడలేని కమిషనర్ బకాయిలు ఏ విధంగా వసూలు చేయిస్తారని ప్రశ్నించారు. ఫ్యాక్టరీ యాజమాన్యం రైతులతో చర్చించినప్పుడు బకాయిల వసూళ్ల ప్రసక్తే రాలేదని చెప్పారు. యాజమాన్యం తీరు మార్చుకోకుంటే రైతులతో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఆవుటపల్లి సుబ్బారావు, సాంబశివరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డిఎస్ ప్రసాద్

మద్యం నియంత్రించండి

జన్మభూమి సభలో అధికారులపై మహిళ ధ్వజం

ఉంగుటూరు, జనవరి 6: మద్యం నియంత్రించాలని ఓ మహిళ జన్మభూమి సభలో అధికారులపై ధ్వజమెత్తింది. ఒకటి రెండు రోజులు జరిగే కోడిపందాలపై చర్యలు తీసుకొనే పోలీసులు మద్యనిషేధాన్ని ఎందుకు నియంత్రించలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. మండలంలో వేంపాడు, పొట్టిపాడు, మదిరపాడు, పొనుకుమాడు గ్రామాల్లో శనివారం జన్మభూమి-మా ఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో ప్రసాద్, తహసీల్దార్ శ్రీనివాస రావుల సారధ్యంలో రెండు బృందాలుగా గ్రామ సభలు నిర్వహించారు. వేంపాడులో జరిగిన గ్రామ సభలో పోలీసులు మాట్లాడుతూ గ్రామాల్లో కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. దీంతో ఆ గ్రామానికి చెందిన పుసపాటి దుర్గపై విధంగా ఆవేదన వ్యక్తం చేసింది. ఎంపీపీ గుదె ఇందిర మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసేందుకే జన్మభూమి గ్రామ సభలు నిర్వహిస్తున్నారన్నారు. అధికారులు వారి శాఖల సంక్షేమ పథకాలను వివరించారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా అర్జీలను స్వీకరించారు. నాలుగు గ్రామాల్లో 146 అర్జీలు రాగా వాటిలో ఎక్కువ నివేశ స్థలాలు, పింఛన్లు ఉన్నాయన్నారు. చంద్రన్న స్కాలర్ షిప్పులు 92 మందికి రూ. 1.10లక్షలు అందజేశారు. అనంతరం గర్భిణీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఆర్.యుగంధర్, వైస్ ఎంపీపీ ఆర్నేపల్లి సింహాచలం, ఈవోపీఆర్‌డి నరసింహారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



చంద్రన్న బీమా అందజేస్తున్న ఎంపీపీ ఇందిర

సంక్షిప్త వార్తలు



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీ

విద్యార్థిని చదువుకు వితరణ

కేసరపల్లి(గన్నవరం) జనవరి 6: చదువుకోవాలన్న తపన ఉండి పేదరికంలో ఉన్న విద్యార్థులకు వల్లభనేని అరుణ-రమేష్‌చంద్ మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడూ తెరిచే ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ అన్నారు. మండల పరిధిలోని కేసరపల్లి అంజలి డిగ్రీ ఫీజు నిమిత్తం రూ.5వేలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రస్ట్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఏఎంసీ చైర్మన్ పొట్లూరి బసవరావు, జడ్పీటీసీ సభ్యురాలు మరీదు లక్ష్మీదుర్గ , నీటి సంఘం అధ్యక్షుడు జెవిబి కుమార్, మాజీ సర్పంచ్ చింత జ్వానేష్, మెండెం రాంబాబు, రాంబాబు పాల్గొన్నారు.



మొక్కలకు గార్డులు ఏర్పాటు చేస్తున్న డ్వాక్రా మహిళలు

మొక్కలను కాపాడుకుందాం

హనుమాన్‌జంక్షన్ రూరల్, జనవరి 6: వనం -మనం కార్యక్రమం కింద బాపులపాడు మండలంలో నాటిన మొక్కల్ని కాపాడేందుకు ప్రభుత్వం పూనుకుంది. మండలంలో 10,800 మొక్కలు నాటారు. ఆందులో కొన్ని చనిపోతే వాటి స్థానంలో నాటడానికి మరో మూడు వేల మొక్కలను పంపిణీ చేశారు. అందులో భాగంగా మండలానికి ఐదు వేల ట్రీగార్డులు ప్రభుత్వం అందించినట్లు బాపులపాడు వెలుగు ఏపీఎం గురవయ్య తెలిపారు. రహదారి వెంబడి నాటిన మొక్కల్ని సరంక్షించేందుకు గార్డులను ఏర్పాటు చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గార్డులు ఏర్పాటు చేసే కార్యక్రమం చురుగ్గా సాగుతోంది.

బిళ్లనపల్లి, శేరీనరసన్నపాలెం గ్రామాల్లో జన్మభూమి నేడు

హనుమాన్‌జంక్షన్ రూరల్ జనవరి 6: బాపులపాడు మండలం బిళ్లనపల్లి, శేరీనరసన్నపాలెం గ్రామాల్లో ఆదివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్ కేశవరెడ్డి తెలిపారు. ఉదయం బిళ్లనపల్లి, మధ్యాహ్నం శేరీనరసన్నపాలెం గ్రామాల్లో సభలు జరుగుతాయని చెప్పారు.

పెనమలూరు
నియోజకవర్గం

పెనమలూరు - కంకిపాడు - ఉయ్యూరు

స్నేహితుడి తండ్రికి వైద్య ఖర్చులకు సాయం



కానూరు (పెనమలూరు రూరల్), జనవరి 6: పీవీపీ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి గోవర్ధన్ తండ్రి అనారోగ్యానికి గురవడంతో వైద్య ఖర్చుల నిమిత్తం స్నేహితులు ఆనంద్, రోహిత్, శేఖర్, ఉమామహేష్, హేమంత్, సుమంత్‌లు ప్రిన్సిపాల్ కె.శివాజీబాబు ద్వారా శనివారం రూ.24 వేలు అందించారు. మెడికల్ విభాగాధిపతి విజయకుమార్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ శ్యామ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

మెడికల్ కంపెనీపై ఫిర్యాదు

గోసాల (పెనమలూరు), జనవరి 6: ఒక మెడికల్ కంపెనీ నుంచి తీవ్రమైన దట్టమైన పొగ, దుర్వాసన వచ్చి పర్యావరణానికి ముప్పు కలిగిందని అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం గోసాల పరిధిలోని మెడికల్ కంపెనీకి సంబంధించిన చెత్తాచెదారానికి నిప్పు పెట్టడంతో దట్టమైన పొగ, దుర్వాసన వెదజల్లినట్లు వీఆర్వో ఏసుపాదం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువతి కనపడటం లేదని ఫిర్యాదు

చోడవరం (పెనమలూరు), జనవరి 6: యువతి కనపడటం లేదని అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పామర్రు మండలం పెంజెంద్రకు చెందిన యువతి డిసెంబరు 22న చోడవరంలోని బంధువుల ఇంటికి వచ్చింది. తిరిగి ఈ నెల 2న తన ఊరు వెళ్లిపోతున్నానని చెప్పి కనిపించడం లేదు. దీంతో చోడవరానికి చెందిన బంధువు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

దాడికి పాల్పడ్డ అత్తింటి వారిపై కేసు

పెనమలూరు, జనవరి 6: కుటుంబ కలహాలతో వివాహితపై అత్తింటి వారు దాడి చేసి ఆమె మెడలోని బంగారు వస్తువులు మాయం చేసినట్లు అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం పెనమలూరుకు చెందిన కొడాలి రాణీబాయికి గోపీకృష్ణతో కులాంతర వివాహం జరిగింది. రాణిబాయితో అత్తింటి వారు తరచూ గొడవలు పడుతున్నారు. శనివారం అత్త కనక తార, ఆడపడుచు హేమలత, ఆమె భర్త శేఖర్ కలిసి గొడవపడి దాడి చేసి గాయపర్చారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కూల్ డ్రింక్ షాపులో చోరీపై కేసు

గంగూరు (పెనమలూరు): గంగూరు చాపల కుండీల సెంటర్ వద్ద కూల్ డ్రింక్ షాపులో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం పోరంకికి చెందిన లింగమనేని సతీష్‌కుమార్ కూల్‌డ్రింక్ షాపు నిర్వహిస్తున్నాడు. 4వ తేదీన షాపు మూసి ఇంటికి వెళ్లి తిరిగి మరుసటి రోజు షాపునకు వచ్చాడు. లోనికి వెళ్లి చూడగా రూ.7 వేలు, రూ.3 వేలు విలువైన సిగరెట్లు, మరికొన్ని వస్తువులు చోరీ అయినట్లు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

సమస్యల పరిష్కారానికే జన్మభూమి





కాటూరులో డ్వాక్రా మహిళలకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్, టీడీపీ, వైసీపీ నాయకుల వాగ్వాదం

కాటూరు (ఉయ్యూరు), జనవరి 6: గ్రామంలో సమస్యలపై చర్చించి పరిష్కరించడమే జన్మభూమి ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. కాటూరు పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి- మా ఊరు గ్రామసభ శనివారం జరిగింది. ప్రజల వద్దకే అన్ని శాఖల అధికారులను తీసుకువచ్చి జవాబుదారీ తనం చేయడం కోసమే జన్మభూమి నిర్వహిస్తున్నామని రాజకీయం కోసం కాదన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సమస్యలు పరిష్కరించే వారికి అండగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా డ్వాక్రా గ్రూపుల సభ్యులకు రూ.98.70 లక్షల చెక్కు, చంద్రన్న బీమాలో రూ.15 లక్షలు, అన్నఅభయ హస్తం కింద రూ.2,85 లక్షలు లబ్ధిదారులకు, కొత్తగా మంజూరైన 17 రేషన్‌కార్డులు అందజేశారు. సర్పంచ్ మెర్సీబాయమ్మ, ఎంపీపీ గంగారత్నం, జడ్పీటీసీ సభ్యుడు మోహనరాజు, ఎంపీటీసీ సభ్యులు విజయలక్ష్మి, విమలాబాయమ్మ, నోడల్ ఆఫీసర్ అచ్యుతకుమారి పాల్గొన్నారు.

వైసీపీ నాయకుల ఆందోళన

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను ఉత్సవ విగ్రహాలను చేసి అన్నింటిలోనూ జన్మభూమి కమిటీలు పెత్తనం చెలాయిస్తున్నాయని వైసీపీ నాయకులు జన్మభూమి సభలో ధ్వజమెత్తారు. సభ ప్రారంభమైన తరువాత వైసీపీ నాయకులు కొలుసు పోతురాజు తదితరులు అధికారుల ప్రసంగాలను అడ్డుకునేందుకు ప్రయత్నించగా టీడీపీ మండల అధ్యక్షుడు వి.శ్రీనివాసరావు, వెంకటనారాయణ ప్రతిఘటించారు. అన్ని సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఎంపికచేయడంలో జన్మభూమి కమిటీలదే పెత్తనమైతే స్థానిక ప్రజాప్రతినిధులు ఎందుకని వైసీపీ నాయకులు ప్రశ్నించారు. ఆదర్శ రైతుల పేరుతో కాంగ్రెస్ చేసిన నిర్వాకం గుర్తు చేసుకోవాలని టీడీపీ నాయకులు ధ్వజమెత్తారు. వార్డులో డ్రెయిన్ సమస్య ఎప్పుడు పరిష్కరిస్తారని 7వ వార్డు సభ్యుడు ఎం.నాగరాజు ఎమ్మెల్యేను ప్రశ్నించారు.

పారిశుధ్య నిర్వహణలో పంచాయతీ విఫలం

యనమలకుదురు (పెనమలూరు రూరల్), జనవరి 6: యనమలకుదురులో సంపూర్ణ పారిశుధ్యానికి ఎన్ని విధాలుగా ప్రయత్నించినా పంచాయతీ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. యనమలకుదురు కొత్త పంచాయతీ కార్యాలయం వద్ద జన్మభూమి - మా ఊరు గ్రామ సభ శనివారం జరిగింది. తొలుత గ్రామస్థులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లాకుల వంతెన నిర్మాణానికి అధికారులు ఎన్నో ఇబ్బందులు సృష్టించారన్నారు. అధికారులపై ఒత్తిడి తెచ్చి వంతెన నమూనాను మార్పు చేసి రూ.30 కోట్లతో అంచనా వేసినట్లు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించే విధంగా కృషి చేస్తానన్నారు. సంక్రాంతి తరువాత కొండ వెనుక శివపార్వతి నగర్ నుంచి డొంక రోడ్డు వరకు ఉన్న రహదారులన్నీ నిర్మించనున్నట్లు తెలిపారు. పార్టీలకతీతంగా పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా జన్మభూమి కమిటీలు కృషి చేయాలన్నారు. అనంతరం కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను అందజేశారు.

గ్రంథాలయాన్ని వినియోగంలోకి తేవాలి

పాత పంచాయతీ కార్యాలయం వెనుక నిరుపయోగంగా ఉన్న గ్రంథాలయ భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని సీపీఎం నాయకులు జన్మభూమిలో ప్ల కార్డులు ప్రదర్శించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రసాద్ గ్రంథాలయంలో సిబ్బందిని ఏర్పాటు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు. పాత పంచాయితీ కార్యాలయం పక్కన మైదానంలో బండరాళ్లు, మట్టిదిబ్బలు, ఇసుక గుట్ట లను తొలగించి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర మహిళా ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పంచుమర్తి అనురాధ, ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయ ఆనంద ప్రసాద్, సర్పంచ్ మూడె సుభద్ర, ప్రత్యేకాధికారి కృష్ణకుమారి, తహసీల్దార్ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పెదపులిపాక జన్మభూమి రసాభాస

పెదపులిపాకలో గత కొంత కాలంగా ఉన్న సమస్యలను గ్రామస్థులు అధికారుల వద్ద ఏకరవు పెట్టారు. పంచాయతీ కార్యదర్శి భారతికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని జిల్లా ప్రత్యేకాధికారి కృష్ణకుమారి వద్ద గోడు వెళ్లబోసుకున్నారు. పెదపులిపాక పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన జన్మభూమి సభ రసాభాసగా మారింది. టీడీపీ గ్రామ అధ్యక్షుడు ముసునూరు జగన్మోహనరావు, నాయకుడు నిర్మల కుమార్‌లు మాట్లాడుతూ పెడన, మచిలీపట్నం ప్రాంతాల్లో తయారు చేస్తున్న కలంకారి వస్త్రాలను పెదపులిపాక కృష్ణా నదిలో ఉతుకుతున్నారని దీనివల్ల కెమికల్ నదీ జలాల్లో కలిసి పశువులు మృతి చెందుతున్నాయని పలుమార్లు ఫిర్యాదు చేశామని అయినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ క్రమంలో కార్యదర్శి భారతి, నిర్మల కుమార్‌ల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సర్పంచ్ ఇర్మియా, ఎంపీపీ బొర్రా కనకదుర్గ, వైస్ ఎంపీపీ కోయా ఆనంద్ ప్రసాద్, తహసీల్దార్ మురళీకృష్ణ, ఇన్‌చార్జి ఎంపీడీవో రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిని సద్వినియోగం చేసుకోవాలి

నెప్పల్లి/చలివేంద్రపాలెం (కంకిపాడు), జనవరి 6: జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. చలివేంద్రపాలెంలో శనివారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఎన్నడూలేని విధంగా నియెజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. సర్పచ్ జి.శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నెప్పల్లి ప్రాథమిక పాఠశాలలో దివీస్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో ఉచితంగా బల్లలు అందజేశారు. ఆర్వో ప్లాంట్‌ను ఎంపీపీ దేవినేని రాజా, జడ్పీటీసీ సభ్యుడు గొంది శివరామకృష్ణ ప్రారంభించారు. దివీస్ ప్రతినిధి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.





యనమలకుదురు జన్మభూమి సభలో ఎమ్మెల్యేకి సమస్యలు వివరిస్తున్న గ్రామస్థులు, గ్రంథాలయాన్ని వినియోగం తేవాలని సీపీఎం ప్లకార్డుల ప్రదర్శన

ఓటరు నమోదుపై అవగాహన ర్యాలీ



పెనమలూరు, జనవరి 6: 18 ఏళ్ల వయస్సు నిండిన వారంతా ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని తహసీల్దార్ వి.మురళీకృష్ణ ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి నుంచి కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టామని, 18 ఏళ్ల వయస్సు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేయిం చుకోవాలన్నారు. చేర్పులు, మార్పులు ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును దుర్వినియోగం చేయకూడదని వివరించారు. ఓటు నమోదుకు బూత్ లెవల్ ఆఫీసర్ అందుబాటులో ఉంటాడని దరఖాస్తు అందజేసి ఆధార్ లింక్ చేయాలని సూచించారు.

మౌజన్ హత్య కేసులో పలు అనుమానాలు



మాట్లాడుతున్న ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఫిజా

గంగూరు (పెనమలూరు), జనవరి 6: రాజమండ్రి మసీదులో మౌజన్ హత్య కేసులో పలు అనుమానాలు ఉన్నాయని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.డి.ఫిజా అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేసు విచారణ చేపట్టిన పోలీసులు ఒక చిల్లర దొంగ ఫణికుమార్ దొంగతనం కోసం వచ్చి హత్య చేశాడని, హుండీలో డబ్బులు దోచుకెళ్లాడని చెబుతున్నారన్నారు. అసలు మసీదు లో హత్య జరిగిన తీరు, పవిత్ర గ్రంథం ఖురాన్ తగలబెట్టిన తీరు చూస్తే ఒక్కరే కాదని, మరికొందరు ఉండవచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ కేసును పలు కోణాల్లో దర్యాప్తు చేసి నిందితులను పట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పున రావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.